'ఉపాధిహామీ' సవరణలపై

22న రాష్ట్రవ్యాప్త నిరసనలు

• వామపక్షాల పిలుపు

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి


ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 135 | విజయవాడ, శుక్రవారం 19 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 19 December 2025 | Rs

ఇషాన్ మెరుపు సెంచరీ



• సయ్యద్ ముస్తాక్ అలీ టైటిల్ విజేత జార్ఖండ్
• ఫైనల్లో హర్యానాపై 69 పరుగుల తేడాతో గెలుపు

8



పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేస్తున్న ప్రతిపక్షాలు

'విబి-జిఆర్ఎఎం జి' బిల్లుపై

ప్రతిపక్షాల ఆగ్రహం

గాంధీ విగ్రహం వద్ద భారీ ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో 'విబి-జిఆర్ఎఎం జి' పేరుతో తీసుకువచ్చిన బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ బిల్లును విస్తృత పరిశీలన కోసం జెపిసి, లేదా స్టాండింగ్ కమిటికి పంపాలనే ప్రతిపక్షాల అభ్యర్థనలను, సూచనలను పట్టించుకోకపోవడం పట్ల పార్లమెంట్ ఆవరణలో గురువారం ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించాయి. మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజిఎ అనే భారీ బ్యానర్‌తో ప్లకార్డులు చేబూని పార్లమెంట్‌లోని ప్రేరేపణ స్థల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి మకర్ ద్వార్ వరకు ప్రతిపక్షాల ప్రదర్శన సాగింది. కేంద్ర ప్రభుత్వ చర్యను పార్లమెంట్‌లోనూ, దేశంలోని గ్రామ గ్రామాన తిప్పికొట్టాలని ప్రతిపక్ష నేతలు పిలుపు ఇచ్చారు. మోడీ ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమే కాకుండా, దేశంలోని గ్రామాల్లో సామాజిక, ఆర్థిక పరివర్తన తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించిన పని హక్కును కూడా అణచివేస్తోందని విమర్శించారు ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోందని, ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంతో ప్రజాస్వామ్య విలువలను, జాతిపిత భావాజాలాన్ని హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత సోనియా గాంధీ, ఎంపిల కెసి వేణుగోపాల్, డిఎంకె ఎంపిలు కనిమొళి, టిఆర్ బాలు, ఎ.రాజా, సిపిఎం ఎంపిలు అమ్రారామ్, కె.రాధా కృష్ణన్, జాన్ బ్రిట్టాస్, వి.శివదాసన్, ఎఎ రహీమ్, శివసేన ఎంపి అరవింత్ సావంత్, ఎస్‌పి ఎంపి ధర్మేంద్ర యాదవ్, ఐయుఎంఎల్ ఎంపి ఈటి మహమ్మద్ బషీర్, ఆర్ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమచంద్రన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

బిల్లు ఆమోదం

లోక్‌సభలో బుధవారం అర్ధరాత్రి వరకు 'విబి-జిఆర్ఎఎం జి' బిల్లుపై చర్చ జరిగింది. అయితే సమయం మించిపోవడంతో సభను వాయిదా వేశారు. బిల్లుపై జరిగిన చర్చకు గురువారం కేంద్ర మంత్రి మిగతా 7లో

నేరాలు

పెరుగుతున్నాయి

• ఎందుకో విశ్లేషించండి
• శాంతిభద్రతల సమీక్షలో సిఎం చంద్రబాబు
• భూ వివాదాల్లో రాజకీయ ప్రమేయం: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



సదస్సుకు హాజరైన ఐపిఎస్ అధికారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నేరాల సంఖ్య పెరుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా చివరి రోజైన గురువారం శాంతిభద్రతల అంశంపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో నేరాల రేటు ఎక్కువగా ఉందని, మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ నేరాలు ఎందుకు పెరిగాయో విశ్లేషించాలని ఆదేశించారు. కడప, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో ఆస్తుల సంబంధిత కేసులు ఎక్కువగా ఉన్నాయని, దీనికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 5.5శాతం మేర నేరాల రేటు తగ్గినా, జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందన్నారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో కొన్ని భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై ఫిర్యాదులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో ప్రస్తావించారు. విశాఖ జోన్‌లో ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయని, రాజకీయ నాయకుల ప్రమేయం వల్ల అధికారులు కూడా ఏమీ మాట్లాడలేకపోతున్నారని చెప్పారు. భూ వివాదాల్లో రాజకీయ జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించొద్దని జిల్లా కలెక్టర్లు, ఎస్పిలను చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి తదితర జిల్లాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై ఫిర్యాదులు రాకూడదని చెప్పారు. ఎవరి మీద ఫిర్యాదు వచ్చినా వదిలిపెట్టొద్దని ఆదేశించారు. 22ఎ భూములను అడ్డం పెట్టుకుని వివాదాలు సృష్టించే వారిపై పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. అసంబద్ధంగా చలానాలు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రౌడీయిజంపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేరుమోసిన(నోటోరియస్) రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో జరిగే ఫేక్ ప్రచారాలు, వ్యక్తిత్వ హననాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘంతో పాటు పోలీసులు, నిపుణులతో కూడిన బృందం ఏర్పాటు చేయాలని సూచించారు. తీరభద్రతకు తక్షణం బోట్లు కొనుగోలు చేయాలని ఆదేశించారు.


ఈ సారి జరగనున్న కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలోని టాప్-3 నేరాలను ఏ విధంగా కట్టడి చేశారనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని చెప్పారు. నేరాల శాతం తగ్గి శిక్షల శాతం పెరగాలని చెప్పారు.

నిర్లిప్తంగా ఉండటం సరికాదు: పవన్ కళ్యాణ్

నేరాల పట్ల నిర్లిప్తంగా ఉండటం సరికాదని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో కొందరు ఆకస్మికంగా చేసిన దాడిని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. అధికారంలోకి ఉండి కూడా ఏమీ చేయటం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నామని అన్నారు. రాష్ట్రం 15శాతం వృద్ధి రేటు సాధించాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యమని చెప్పారు.. మతం పేరుతో విపరీతమైన సౌండ్ పెట్టి కార్యక్రమాలు, వేడుకలు, ప్రార్థనలు చేయడం తప్పని తెలిపారు. ఎక్కడైనా చట్టం, సుప్రీకోర్టు ఆదేశం మాత్రమే ఉంటాయని తెలిపారు. నిర్దేశించిన డెసిబుల్స్‌లోనే సౌండ్ ఉండాలని, ఇందుకు సంబంధించి ఉన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని చెప్పారు.

5.5శాతం తగ్గిన క్రైమ్ రేటు:డిజిపి

రాష్ట్రంలో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని డిజిపి హరీష్ కుమార్ గుప్తా చెప్పారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాల్లో 5.5శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ వరకు 1,10,111 నేరాలు నమోదైతే డిసెంబర్ 2024 నుంచి 2025 నవంబర్ మధ్య కాలంలో 1,04,095 నేరాలు మిగతా 7లో



కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు

చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎకనామిక్ టైమ్స్ నుంచి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు సీకరించినప్పటి నుంచి అనేక సంస్కరణలు తీసుకువచ్చిన నేపథ్యంలో ఈ అవార్డు లభించినట్లు ఈ అవార్డు అందిస్తున్నట్లు ఎకనామిక్ టైమ్స్ ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడం, అందుకోసం 25 పాలసీలు ప్రకటించడం, వాటిని సక్రమంగా అమలు చేసేందుకు తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో అనేక మంది ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును చంద్రబాబుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. గురువారం ఈ అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్ల సదస్సులో ప్రస్తావించారు. దీంతో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు ఇతర మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు కూడా కరతాళధ్వనులతో ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ ఈ అవార్డుకు కారణం తన సహచరులు, అధికారుల సహకారమేనని వ్యాఖ్యానించారు. గతంలో అనేక విదేశీ విశ్వవిద్యాలయాల నుంచి డాక్టరేట్ ఇస్తామన్నా తిరస్కరించానని, కేవలం విధుల నిర్వహణపైనే దృష్టి పెడుతున్నానని అన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అసమంజసం

• పిపిపిపై గవర్నర్‌కు వివరించాం
• వైసిపి అధినేత జగన్



గవర్నర్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అసమంజసమని, ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో వ్యక్తమైన నిరసనగళాన్ని గవర్నర్‌కు వినిపించామని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల పత్రాలను గురువారం సాయంత్రం లోక్‌భవన్లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అంతకుముందు జిల్లాల నుండి వచ్చిన సంతకాల పత్రాలతో కూడిన లారీలను గవర్నర్ కార్యాలయ కార్యాలయ అధికారులు పరిశీలించారు. లోక్‌భవన్‌కు వెళ్లే ముందు జగన్ పక్కనే ఉన్న అంబేద్కర్ స్మృతివనం వద్ద నివాళులర్పించారు. గవర్నర్‌కు సంతకాల వివరాలను సమర్పించిన అనంతరం లోక్‌భవన్ బయట జగన్ మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో ఇది అరుదైన ప్రజా ఉద్యమం అని అన్నారు. పిపిపి అనేది పెద్ద కుంభకోణమని, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి మరలా ప్రభుత్వమే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా కోర్టునూ ఆశ్రయిస్తామని, పిపిపికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే ఉరుకోబోమని తెలిపారు. ప్రజలకు అందాల్సిన ఉచిత వైద్యం హక్కును కాపాడుకునేందుకు పోరాడుతామని చెప్పారు. ఏటా రూ.1000 కోట్లు వెచ్చిస్తే ఐదేళ్లలో మొత్తం కళాశాలలు పూర్తి చేయొచ్చని, ఆ పనిచేయడం లేదని తెలిపారు. భవిష్యత్‌తరాలపై ప్రభావం చూపేలా ప్రభుత్వ నిర్ణయం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ పాఠశాలలు నడుపుతున్నారని, బస్సులూ అంతేనని, మరి వైద్యం ఎందుకు దూరం చేస్తున్నారని ప్రశ్నించారు. పేదలకు వాటిని అందించాలనే ఉద్దేశంతోనే బాధ్యతగా భావించి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇలా అన్ని ప్రైవేటీకరిస్తూ పోతే దోపిడీకి చెక్‌పడదని, ప్రజలు సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుందని అన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు వసూలు చేస్తారని, కనీస వసతులతో రూమ్ కావాలంటే రూ.10వేలు, ఐసియులో రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అందువల్లే ప్రభుత్వ రంగంలో వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తుంటే వాటిని కూటమి ప్రభుత్వం మరలా ప్రైవేటు వ్యక్తులకే అప్పజెబుతోందని అన్నారు. ఒక్కో మెడికల్ కళాశాలలో సిబ్బందికి రెండేళ్లకు రూ.120 కోట్లు జీతాలకు ఖర్చవుతుందని, పదిమందికి రూ.1200 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఇదో కుంభకోణమని అన్నారు. రెండు లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఐదువేల కోట్లు ఖర్చు చేయలేదా అని ప్రశ్నించారు. వాటిని పూర్తి చేస్తే వైసిపికి క్రెడిట్ వస్తుందన్న అక్కసుతో ముఖ్యమంత్రి వాటిని పిపిపికి అప్పగించారని అన్నారు. దీనిపై శుక్రవారం కోర్టులో పిటీషన్ దాఖలు చేస్తామని చెప్పారు. గవర్నర్‌ది మంచిమనసని, ఆయన అర్థం చేసుకుంటారని తెలిపారు. జగన్ వెంట ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

కొత్తగా ఏర్పాటు చేసే పోలవరం జిల్లాలో

నాన్‌షెడ్యూలులో ఉన్న ఆదివాసీ గ్రామాలనూ కలపాలి

• ముఖ్యమంత్రికి వి.శ్రీనివాసరావు లేఖ

2

టెట్ నుంచి మినహాయింపునివ్వండి

• సమస్యలపై నినదించిన ఉపాధ్యాయులు
• యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు
• విద్యాహక్కు చట్టంలో నిబంధనలు సడలించాలి : ఎమ్మెల్సీ గోపిమూర్తి

కెఐఐఎఫ్‌బిఐ మసాలా బాండ్ల లావాదేవీలపై

ఇడి నోటీసులకు కేరళ హైకోర్టు స్టే

కోచి : కెఐఐఎఫ్‌బిఐ మసాలా బాండ్ల విషయంలో విదేశీ మారక ద్రవ్య నిర్వహణా చట్టం (ఫెమా)ను ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఇడి జారీ చేసిన నోటీసులపై కేరళ హైకోర్టు స్టే విధించింది. ఇడి నోటీసులు రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్, డాక్టర్ థామస్ ఇజాక్, కెఐఐఎఫ్‌బి సిఇఓ కె.ఎం.అబ్రహం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు పై ఆదేశాలు జారీ చేసింది. నోటీసులపై తదుపరి కార్యచరణ తీసుకోకుండా స్టే విధించాలని పిటిషన్ కోరినప్పటికీ వ్యక్తిగత నోటీసులు మాత్రం అమల్లోనే వున్నాయి. దీని ఫలితంగానే ముఖ్యమంత్రితో సహా ముగ్గురు వ్యక్తులూ పిటిషన్ సమర్పించారు. పిటిషన్‌ను విచారించిన కోర్టు ఇడి తీసుకోబోయే తదుపరి కార్యాచరణపై స్టే విధించింది. ఇడి నోటీసుల వెనుక ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ దురుద్దేశ పూరితమైన కుట్ర ఉందన్న సంగతి తెలిసిందే. మసాలా బాండ్లు ద్వారా సేకరించిన నిధులను 2019లో అభివృద్ధి ప్రాజెక్టుల మౌలిక వసతుల కోసం భూములను సేకరించడానికి ఉపయోగించారని, ఇది చట్టపరమైన ఉల్లంఘన అని ఇడి జారీ చేసిన నోటీసులు పేర్కొంటున్నాయి. ఈ మేరకు కెఐఐఎఫ్‌బిఐ ఛైర్‌పర్సన్, మాజీ వైస్ ఛైర్‌పర్సన్, సిఇఓలకు నోటీసులు పంపారు. ఇదే కారణాలపై, కెఐఐఎఫ్‌బికి ఇడి పంపిన నోటీసులపై హైకోర్టు మంగళవారం స్టే ఇచ్చింది.



ఎన్నికలను ప్రభావితం చేసేందుకే

ఈ నోటీసులు పంపడం చట్టవిరుద్ధమని, ఎన్నికలను ప్రభావితం చేసే ఉద్దేశ్యంతో తీసుకున్న రాజకీయ ప్రేరేపిత చర్య అని ప్రభుత్వం కోర్టులో వాదించింది. పైగా ఎన్నికల సమయంలో ఇటువంటి నోటీసులు జారీ చేయడమంటే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడడం కిందకే వస్తుందని పేర్కొంది. ఈ వాదనలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, మూడు మాసాల పాటు తదుపరి చర్యలు తీసుకోకుండా స్టే విధించింది. మసాలా బాండ్ల ద్వారా వచ్చిన నిధులను ఆర్‌బిఐ ఆమోదంతోనే ఉపయోగించామని కూడా ప్రభుత్వం, న్యాయస్థానానికి తెలియచేసింది. పైగా కెఐఐఎఫ్‌బి లావాదేవీలకు సంబంధించి ఎలాంటి విధానపరమైన ఉల్లంఘనలు జరగలేదని కూడా తెలిపింది.

విద్వేష ప్రసంగాలు, నేరాల నివారణకు చట్టం

దేశంలోనే తొలిసారిగా తీసుకువచ్చిన కర్ణాటక

బిజెపి అభ్యంతరం, ఆసెంబ్లీలో ఆందోళన

బెంగళూరు : ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలు (నివారణ) బిల్లు, 2025ను కర్ణాటక అసెంబ్లీ గురువారం ఆమోదించింది. విద్వేష ప్రసంగాలు, సంబంధిత నేరాలను ఎదుర్కొనడానికి దేశంలోనే తొలిసారిగా ఈ చట్టాన్ని రూపొందించారు. కమ్యూనిటీల మధ్య శతృత్వం, విద్వేషం లేదా సామరస్యతకు భంగం కలిగించే రీతిలో తలెత్తే భావ వ్యక్తీకరణలను అణచివేయడానికి ఉద్దేశించిన బిల్లుగా దీనిని పేర్కొన్నారు. విద్వేష ప్రసంగాలు చేసిన వారికి కఠినమైన శిక్షలు విధించడంతో పాటూ ఏడేళ్ళవరకు జైలు శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా విధించాలని ఈ బిల్లులో ప్రతిపాదించాచు. డిసెంబరు 4న ఈ బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. 10వ తేదీన హోం మంత్రి జి.పరమేశ్వర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గురువారం బిల్లుపై సభ ముందుకు వచ్చింది. సభలో ఈ బిల్లుపై చర్చను బిజెపి గందరగోళంగా మార్చింది. బిజెపి ఎంఎల్‌ఎలు సభను అడ్డుకున్నారు. సభా వేదిక వద్దకు దూసుకువచ్చారు. అయితే ఈ చట్టం ద్వారా అభ్యంతరకరమైన విషయమేదైనా వుంటే వెంటనే దాన్ని తొలగించాలని సోషల్ మీడియా వేదికలను, మధ్యవర్తులను ప్రభుత్వం ఆదేశిస్తుంది. అలాగే బాధితులకు నష్టపరిహారం కల్పించేందుకు, విద్వేష నేరాలకు పాల్పడిన సంఘాలపై కఠిన చర్యలు తీసుకోవడానికి చట్టం వీలు కల్పిస్తుంది. సంఘ్ పరివార్ సంస్థలు మత ఉద్రిక్తతలు రెచ్చగొడుతున్న వేళ సామాజిక సామరస్యతను పరిరక్షించడానికి ఇది అవసరమైన చర్యగా కర్నాటకలో పలువురు భావిస్తున్నారు.

విద్వేష ప్రసంగమంటే...

'వ్యక్తులు (జీవించిన లేదా మరణించిన), గ్రూపులు, కమ్యూనిటీలు లేదా సంఘాలకు వ్యతిరేకంగా మతం, కులం, లింగ, లైంగిక, భాషా లేదా వైకల్యం ప్రాతిపదికన విద్వేషాలను, శతృత్వాన్ని రెచ్చగొట్టేలా, సామరస్యతకు భంగం వాటిల్లేలా, మాట్లాడినా, రాసినా, దృశ్యరూపంలో లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా ప్రచారం చేసినా ద్వేష పూరిత ప్రసంగంగానే చూడాలి' అని బిల్లు పేర్కొంది.

రక్తమోడిన సుకుమా అటవి ప్రాంతం

• ఎన్‌కౌంటర్‌లో మహిళ సహా ముగ్గురు మావోయిస్టులు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా కిష్టారం అటవీ ప్రాంతం గురువారం రక్తమోడింది. పోలీసుల కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టుతో సహా ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సుకుమా ఎస్‌పి కిరణ్ చౌహన్ తెలిపిన వివరాల ప్రకారం.. గోలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ కొండల్లో మావోయిస్టుల ఉనికి ఉన్నట్టు సమాచారం అందింది. దాని అధారంగా.. సుక్మా జిల్లా డిఆర్‌జి బృందం శోధన ఆపరేషన్ ప్రారంభించింది. గురువారం తెల్లవారుజామున ఐదు నుంచి ఆరు గంటల సమయంలో కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగనమరుగు ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులు తారసపడగా ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో కిష్టారం ఏరియా కమిటీ సభ్యులు మాడవి జోగ అలియాస్ మున్న అలియాస్ జగత్, సోంది బండి, నుప్పో బజ్జి మృతి చెందారు. మృతదేహాలను ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌పి ధ్రువీకరించారు.

మున్సిపల్ కార్మికులపై లాఠీఛార్జి

• మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసులు
• పలువురికి గాయాలు
• 63 మంది అరెస్టు
• ముత్తుకూరు పోలీసు స్టేషన్‌కు తరలింపు



మున్సిపల్ కార్మికుడిని లాక్కెళ్తున్న పోలీసులు, పారిశుధ్య కార్మికురాలి చేతికి అయిన గాయం

ప్రజాశక్తి- నెల్లూరు, అమరావతి బ్యూరో

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం శాంతియుతంగా ఆందోళనకు దిగిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. పోలీసుల జులుంతో మహిళా కార్మికులతోపాటు పలువురికి గాయాలయ్యాయి. 14 రోజుల సమ్మె కాలానికి జీతాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలు చేయాలని కోరుతూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గత 45 రోజులుగా శాంతియుతంగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నారు. అయినా, అధికారుల్లో స్పందన లేకపోవడంతో గత మూడు రోజుల నుంచి విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా అధికారులను నేరుగా కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా బారా షాహిద్ దర్గా ప్రాంతం నుంచి మున్సిపల్ కార్మికులు ప్రదర్శనగా కార్పొరేషన్ కార్యాలయానికి బయల్దేరారు. వారిని నెల్లూరు నగర ఇన్‌ఛార్జి డిఎస్‌పి, రూరల్ డిఎస్‌పి, స్పెషల్ పోలీసు బలగాలు, రోప్ పార్టీ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ నిర్బంధాన్ని అధిగమించి కార్పొరేషన్ కార్యాలయం వద్దకు కార్మికులు చేరుకున్నారు. అక్కడ కూడా వారిని పోలీసులు అడ్డగించారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు గతంలో హామీ ఇచ్చారని, వీటిని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చామని, తమను లోపలికి అనుమతించాలని కార్మికులు కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందున లోపలికి వెళ్లేందుకు వీల్లేదంటూ పోలీసులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్మికులకు మధ్య వాగ్వివాదం చోసుకుంది. దీంతో, పోలీసులు రెచ్చిపోయారు. లాఠీలకు పనిచెప్పారు. కార్మికులను తోసిపడేశారు. మహిళలని మిగతా 7లో

వికలాంగులకు, ట్రాన్స్‌జెండర్లకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వికలాంగులకు, ట్రాన్స్ జెండర్లకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ సహకారంతో వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఆన్‌లైన్ ఎంపవర్మెంట్, స్కిల్ డవలప్మెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వికలాంగులకు, ట్రాన్స్‌జెండర్లకు నైపుణ్యం పెంపొందించేందకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ఇటీవల ముఖ్యమంత్రి ఇంద్ర ధనస్సు పథకం ప్రారంభించారని, త్వరలో ఉచితంగా త్రీవీలర్ వాహనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, డైరెక్టర్ రవి ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టిజి.వెంకటేష్

ఎపికి అరబిక్ విభాగానికి కృషి

- రాజ్యసభ మాజీ సభ్యులు టి.జి.వెంకటేష్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్‌కు అరబిక్ విభాగం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి.ంవెంకటేష్ అన్నారు. గురువారం కర్నూలు ఉస్మానియా కళాశాల హై హాల్లో అరబిక్ బాషా దినోత్సవం, జాతీయ మైనారిటీల హక్కుల దినోత్సవం ముస్లిం మైనారిటీస్ కౌన్సిల్ చైర్మన్ సయ్యద్ మహమూద్ పీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి టిజి.వెంకటేష్ మాట్లాడుతూ మతాలకతీతంగా అన్నదమ్ముల వలే కలిసి మెలిసి ఉండే నగరం కర్నూలు అని వివరించారు. ఎపి ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ, కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఎపి ఉర్దూ అకాడమీ కార్యదర్శి షేక్ గౌస్ పీర్, ఎపి వక్ఫ్ బోర్డు సభ్యులు జాకిర్ అహ్మద్, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి సయ్యద్ సబీహా పర్వీన్, ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ సమీవుద్దీన్ ముజమ్మిల్ అరబిక్ భాష గొప్పదనం గురించి వివరించారు. సయ్యద్ ఐజాజ్ అహ్మద్ విద్యార్థులకు ఐఎఎస్, ఐపిఎస్ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో సూచించారు. అనంతరం అరబిక్ అధ్యాపకులు, విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేశారు. ఎపి ఉర్దూ అకాడమీ 50 సంవత్సరాల పోస్టర్‌ను ఫారూక్ షుబ్లీ ఇతర అతిథులతో కలిసి ఆవిష్కరించారు.

ఆదాయం పెంచండి

- కలెక్టర్లకు సిఎం దిశా నిర్దేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కలెక్టర్లు కూడా శ్రద్ధ చూపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దేశించారు. కలెక్టర్ల సదస్సు చివరి రోజైన గురువారం ఆర్థిక, ఆదాయవనరుల శాఖలు, ప్రణాళిక శాఖలపై జరిగిన చర్చలో అనేక సూచనలు చేశారు. ఆదాయం రాష్ట్ర బాధ్యత అని ఆలోచించకుండా జిల్లాల్లో కూడా కలెక్టర్లు బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. వివిధ ఆదాయ వనరులశాఖలకు సంబంధించి రావాల్సిన పన్నుల వసూళ్లపై జిల్లా స్థాయిలో కూడా కలెక్టర్లు పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. పన్నులకు సంబంధించిన శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ప్రణాళిక శాఖకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్షించారు. స్వర్ణాంధ్ర 2047లో పది సూత్రాలపై కూడా చర్చ జరిగింది. ఆ శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్ ముందుగా ఈ కార్యక్రమంపై వివరించారు. పేదరిక నిర్మూలన కోసం అమలు చేస్తున్న పి-4ను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత వంటి అనేక అంశాలను ప్రస్తావిస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ, 55 లక్షల రూపాయల తలసరి ఆదాయం సాధించేలా కలెక్టర్లు పనిచేయాలన్నారు. 100 శాతం అక్షరాస్యత, 85 సంవత్సరాల జీవనం లక్ష్యం సాధించేలా కూడా పనిచేయాలని నిర్దేశించారు. పి-4 అమలులో భాగంగా 21 లక్షల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం, లక్ష మంది మార్గదర్శులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు ముఖ్యమంత్రి వివరించారు. ఫ్యామిలీ బెన్‌ఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా 1.02 కోట్ల కుటుంబాల వివరాలు నమోదుకాగా, 1.40 లక్షల కుటుంబాలకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించినట్లు అధికారులు చెప్పారు. జిల్లాల్లో కూడా బంగారు కుటుంబాలకు సాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నిర్దేశించారు.


కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

'ఉపాధిహామీ' సవరణలపై 22న రాష్ట్రవ్యాప్త నిరసనలు

- వామపక్షాల పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22న నిరసన తెలియజేయాలని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. చట్టబద్ద హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను వామపక్షాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సిపిఐఎంఎల్ న్యూడెమెక్రసీ పార్టీల నాయకులు పి.ప్రసాదు, ఎం.రామకృష్ణ, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు బి.బంగారావు, ఎస్‌యుసిఐసి నాయకులు అమర్‌నాథ్, ఫార్వార్డ్‌బ్లా క్ నాయకులు పి.వి.సుందరరామరాజు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరాములు గురువారం సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. యుపిఎ ప్రభుత్వంపై వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం యొక్క మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తోందని, వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనుందని పేర్కొన్నారు. పని హక్కుగా ఉన్న పాతచట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికుల డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని తెలిపారు. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనన్నారు. ఉపాధికార్డులను హేతుబద్ధీకరిస్తున్నా మన్న పేరుతో పెద్దసంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారని, ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారని వివరించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాల్లో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వల్ల అత్యంత అవసరమైన సమయాల్లో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతోందని వివరించారు. తద్వారా వారిని భూస్వాము లపై ఆధారపడేలా చేయడం గర్హనీయమని, యంజిఎన్‌ఆర్ ఈజిఏగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమేనని తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని, మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారని పేర్కొన్నారు. ఎపిపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుందని, మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. డిసెంబర్ 22న జిల్లా కేంద్రాల్లో వామపక్షాలు పిలుపిచ్చిన ఈ నిరసనల్లో కార్యకర్తలు, ప్రజలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వామపక్ష పార్టీల నాయకులు కోరారు.

భవిష్యత్‌కు దిక్సూచిగా కలెక్టర్ల సదస్సు

- మంత్రి పార్ధసారధి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్ర భవిష్యత్‌కు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సదస్సు జరిగిందని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. వ్యవస్థలన్నీ నిర్వీర్యమైన స్థితిలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం 18 నెలల్లోనే రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ పట్టాలెక్కించారని తెలిపారు. చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎస్సి, ఎస్టి, మైనార్టీల వర్గాల పిల్లల విద్య, ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ - పిజిఆర్‌ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తున్నయని, విలైనంత త్వరలో పరిష్కరించాలని సిఎం సూచించినట్లు తెలిపారు. రెవెన్యూ డేటాను డేటా వేర్ హౌసింగ్‌లో ఉంచి భద్రపరచాలని ఆదేశించారని పేర్కొన్నారు.

కొత్తగా ఏర్పాటు చేసే పోలవరం జిల్లాలో నాన్‌షెడ్యూలులో ఉన్న ఆదివాసీ గ్రామాలనూ కలపాలి

- ముఖ్యమంత్రికి వి.శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని ఉన్న షెడ్యూలు ప్రాంతం, నాన్ షెడ్యూల్‌లో ఉన్న ఆదివాసీ గ్రామాలను కలపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయడిని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకటించిన పోలవరం జిల్లా ఏర్పాటు ప్రకటన ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రజలను నిరాశపరిచిందని, పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవడం నేతిబీరకాయలో నెయ్యిలేనట్లు ఉందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. పోలవరం నిర్వాసిత ప్రాంతాన్ని ఒక జిల్లాగా ప్రకటిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు పూర్తి కావాలంటే నిర్వాసితులకు పునరావాసం పూర్తిస్థాయిలో కల్పించాలని, అదొక దీర్ఘకాలిక అంశమన్నది సిఎంకు తెలిసిన అంశమేనని పేర్కొన్నారు. దీనికి నిర్వాసిత ప్రాంతం, పునరావాసం కల్పించే ప్రాంతం ఒకే కార్యనిర్వాహక ప్రాంతంగా ఉంటే సమన్వయానికి, కార్యాచరణ అమలుకు పూర్తిస్థాయిలో వీలుంటుందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల రంపచోడవరం నియోజకవర్గంలో చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్‌పురం, దేవీపట్నం, పోలవరం నియోజకవర్గంలో పోలవరం, కుకునూరు, వేలేరుపాడు ప్రజలు నిర్వాసితులవుతారని తెలిపారు. వీరికి ఏలూరు జిల్లాలో పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, కొయ్యలగూడెం మండలాలతోపాటు జంగారెడ్డిగూడెం మండలాల్లో పునరావాసం కల్పిస్తున్నారని తెలిపారు.

రంపచోడవరం నియోజకవర్గం మండలంలోని వారికి చాలామందికి సైతం పునరావాసం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కల్పించిన వారికి పలు సమస్యలున్నాయని, భవిష్యత్‌లో అనేక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. వీటిని పరిష్కరించడానికి ఈ ప్రాంతమంతా ఒకే కార్యనిర్వహక యూనిట్‌గా ఉండటం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా మునక ప్రాంతాలను తెలంగాణా నుండి ఆంధ్రాలో కలపడానికి వర్తించిన విధానమే దీనికి వర్తిస్తుందని సిఎం రాసిన లేఖలో పేర్కొన్నారు. పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని 5వ షెడ్యూలు(పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కుకునూరు, వేలేరుపాడు) మండలాలు టి.నర్సాపురం-18, కొయ్యలగూడెం-7, గోపాలపురం-3, జంగారెడ్డిగూడెం-1 గిరిజన గ్రామాలు చేర్చాలని కోరారు. గత ప్రభుత్వకాలంలో నాన్ షెడ్యూలు ప్రాంతంలోని 29 గ్రామాలు షెడ్యూలు ప్రాంతంలో చేర్చేందుకు గ్రామసభల ప్రక్రియను కూడా నిర్వహించారని తెలిపారు. దీనివల్ల నిర్వాసితులకు పునరావాసంతోపాటు ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత(షెడ్యూలు) చట్టాల అమలుకు, ఆదివాసీలపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రంపచోడవరంతోపాటు పోలవరం కూడా ఎస్‌టి నియోజకవర్గం కావడం వల్ల గిరిజనుల ఉనికి, గుర్తింపు, వారి ప్రయోజనాలను కాపాడటానికి ఒకే షెడ్యూలు ప్రాంత యూనిట్‌గా పరిగణించడానికి దోహదపడుతుందని వివరించారు. పోలవరం ప్రాంతానికి, ఈ ప్రాంత ఆదివాసీలకు న్యాయం చేసేందుకు పోలవరం జిల్లాలో పోలవరంలోని ఆదివాసీ ప్రాంతాలను చేర్చాలని కోరారు. ఈ ప్రభుత్వం ఈ అంశాన్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

28న పాఠశాలల్లో 'ముస్తాబు'

- విజయనగరం ప్రాజెక్టుకు సిఎం ప్రశంసలు
- ఆరు జిల్లాల్లో వినూత్న కార్యాక్రమాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు చేస్తున్న 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఈ నెల 28న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్, సక్సెస్ స్టోరీలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుల్లో గురువారం వివరించారు. ఈ సందర్భంగా 'ముస్తాబు' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం కింద అన్ని పాఠశాలల్లో విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకొని, సక్రమంగా తల దువ్వకుంటునే పాఠశాల లోపలికి అనుమతించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయని, విద్యార్థులే కాకుండా వారి కుటుంబాల్లో వ్యక్తిగత పరిశుభ్రత స్థాయి మెరుగుపడిందని వివరించారు. కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిని అభినందించిన సిఎం వినూత్నమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని ఆదేశించారు. 'మార్గదర్శి' పేరుతో కెరీర్ అభివృద్ధికి యాప్ ఆధారిత పరీక్షలను విద్యార్థులకు నిర్వహిస్తున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. యూస్పిరేషనల్ ఇంజన్ నిర్మాణ్ కింద 2023 నుంచి అన్ని పాఠశాలల్లో సూపర్-50 కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. 'మార్పు' పేరుతో ఏలూరు జిల్లాలో మద్యం అలవాటును దూరం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ వెట్రిసెల్వి వివరించారు. జిల్లాలోని 16 మండలాల్లో ఐడి లిక్కర్ ప్రభావిత గ్రామాల్లోని 226 కుటుంబాలను గుర్తించామని తెలిపారు. వారికి లైవ్లీ హుడ్ కార్యక్రమం కింద బ్యాంకు రుణాలు అందించామని చెప్పారు. ఏలూరు జిల్లాను ఐడి లిక్కర్ రహిత జిల్లాగా ప్రకటించామన్నారు. నెల్లూరు జిల్లాలో 'ఛాంపియన్ ఫార్మర్' పేరుతో వినూత్య కార్యక్రమం చేపట్టామని ఆ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు. ముఖ్యంగా రైతుల్లో వ్యవసాయ యాంత్రీకరణ పట్ల పూర్తి అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకున్నామని, దీనికోసం 45 రకాల వివిధ యాంత్రీకరణ పనిముట్లను గుర్తించి వాటిపై రైతుల్లో అవగాహన కల్పించామన్నారు. కడప జిల్లాలో 'స్మార్ట్ కిచెన్' అనే వినూత్న కార్యక్రమాన్ని హబ్ అండ్ స్పోక్ విధానంలో అమలు చేస్తున్నామని ఆ జిల్లా కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సిఎం చంద్రబాబు అభినందించారు. అనంతపురం జిల్లాలో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని ఆ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ వివరించారు. వివిధ రెవెన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. ఈ ఆరు విధానాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లను ఆదేశించారు.

నీళ్లుంటేనే రైతుకు ప్రశాంతత

- జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నీళ్లుంటేనే రైతులు ప్రశాంతంగా ఉంటారని, ఒక మీటరు నీటిమట్టం పెరిగిన ఎంతో మేలు జరుగుతుందని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాదు అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా గురువారం ఆయన నీటిభద్రతపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో నీటిభద్రత కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, దీనికి అనుగుణంగా జిల్లాల్లో సంరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం చివరిరోజుకల్లా ఆయా జిల్లాల్లో చిన్నా, పెద్దా రిజర్వాయర్లు, చెరువులు అన్ని నింపుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 38,400 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని, ఇవన్నీ కూడా నీటితో నిండి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ట్యాంకుల్లో 137 టిఎంసిల నీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. సాధారణంగా చెరువులు, కుంటలు, వర్షాకాలంలో నిండకపోవడానికి నీరొచ్చే కాలువలు పూడుకుపోవడమేనని పేర్కొన్నారు. జిల్లాల్లో ఇలాంటి వాటిని గుర్తించి ఆక్రమణలను తొలగించాలని సూచించారు. భూగర్భజలాలు పెంచుకోవడం ద్వారా నీటి భద్రత సాధించవచ్చని మీటరు ఎత్తు పెరిగితే 745 టిఎంసిల నీరు లభిస్తుందని తెలిపారు. ఈ జలాలు మూడుమీటర్ల కంటే ఎత్తులో ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భజలాల వినియోగం ఎప్పుడూ మూడు నుండి ఎనిమిది మీటర్ల ఎత్తులోనే ఉండాలన్నారు. నీళ్లకోసం లోతుగా బావులు తవ్వితే వాటిల్లో మోటార్లు తరుచుగా పాడైపోయి రైతులకు నష్టం వస్తుందని పేర్కొన్నారు. మీటరు భూగర్భ జలాల వల్ల 400 మిలియన్ల విద్యుత్ మిగులుతుందని పేర్కొన్నారు.

నీటి కాలువలు కలుషితం కాకూడదు

సాగు, తాగు నీటికాలువలు, వనరులు కాలుష్యకాసారాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లపైనే ఉందని సాయిప్రసాదు తెలిపారు. కొన్ని జిల్లాల్లో కొన్ని కాలువలు, నదుల్లో కొంతమంది కాలుష్యకాసారమైన వ్యర్థాలను ఎక్కపడితే అక్కడ వదిలేస్తున్నారని, దీనివల్ల పలు కాలువలు పాడైపోతున్నాయని తెలిపారు.

నీటి తీరువాపై అవగాహన

నీటి తీరువాను రైతులు స్వచ్ఛందంగా చెల్లిస్తున్నారని ఇప్పటికే గ్రామ సచివాలయాల ద్వారా రూ.90 కోట్లు చెల్లించారని తెలిపారు. ఈ నిధులు ఆయా జిల్లాల్లో సాగునీటి వనరుల నిర్వహణకు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా నీటి తీరువా చెల్లించేలా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, దీనివల్ల వారికి కలిగే ప్రయోజనాలు వివరించాలని సూచించారు.

2026 అక్టోబర్ నాటికి 100 శాతం చెత్తసేకరణ

- పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పట్టణ ప్రాంతాల్లో 100 శాతం చెత్త సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. దీనిద్వారా సర్క్యులర్ ఎకానమీ ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండోరోజు పట్టణాభివృద్ధి శాఖపై జరిగిన సమీక్షలో 100 శాతం చెత్త సేకరణ, సర్క్యులర్ ఎకానమీపై ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. దేశంలోనే తొలిసారి సర్క్యులర్ ఎకానమీ ప్రాజెక్టులను రాష్ట్రంలో చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం ఐదు ప్రాంతాలను గుర్తించామని, బయోకంపోస్టింగ్, మెటీరియల్ రికవరీ, వేస్ట్ టు ఎనర్జీ వంటి పద్ధతుల్లో ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నామని తెలిపారు. 10 లక్షల కుటుంబాల్లో బయో కంపోస్టింగ్ ద్వారా కిచెన్ గార్డెనింగ్ వంటి పనులు చేపడుతున్నారని అన్నారు. వేస్ట్ నిర్వహణ కోసం 43 యుఎల్‌బిల్లో 87 ఎకరాలు కావాల్సి ఉందని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో గ్రీనరీని పెంచాలని నిర్ణయించామని వివరించారు. అలాగే పునర్వినియోగ నీటిని ఉపయోగించుకునే విధంగా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. వచ్చే అక్టోబర్ నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తామని తెలిపారు. ఇప్పటికే 129 యుఎల్‌బిల్లో 17 మున్సిపాలిటీల్లో నిషేధించామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే 2025లో ఐదు మున్సిపాలిటీలు జాతీయ అవార్డులు పొందాయని తెలిపారు. చిన్న మున్సిపాలిటీల్లో వనరుల లేమివల్ల సదుపాయాల కల్పన సమస్యగా ఉందని తెలిపారు.

పప్పు దినుసుల కోనుగోలుకు కేంద్రం ఆనుమతి

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు పప్పు దినుసుల కోనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తనకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ప్రైస్ సపోర్ట్ స్కీం (పిఎస్-ఎస్)లో భాగంగా రాష్ట్రంలో కనీస మద్దతు ధరకు 1,16,690 టన్నుల కందులు, 903 టన్నుల పెసలు, 28,440 టన్నుల మినుములు కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. దీనివల్ల రాష్ట్రంలో కందులు, పెసలు, మినుములు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు.


అనకాపల్లి డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

టెట్ నుంచి మినహాయింపునివ్వండి

- సమస్యలపై నినదించిన ఉపాధ్యాయులు
- యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు
- విద్యాహక్కు చట్టంలో నిబంధనలు సడలించాలి : ఎమ్మెల్సీ గోపిమూర్తి

ప్రజాశక్తి - యంత్రాంగం

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ఉపాధ్యాయులు ఆందోళనలు చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నానుద్దేశించి ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ.. అవసరమైతే విద్యాహక్కు చట్టంలో అర్హతల నిబంధనలను సడలించాలని, బేషరతుగా ఇన్‌సర్వీస్ టీచర్లందరినీ టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఇఒ ఇ.నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఏలూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా, అనంతరం డిఆర్‌ఒ, డిఇఒకు వినతిపత్రం అందజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మోకాళ్లపై నిల్చొని ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళిమోహన్ రావు మాట్లాడుతూ... సీనియర్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ రాయాలని నిర్దేశించడం సరికాదన్నారు. టెట్ వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళననుద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ.. టెన్త్ విద్యార్థులకు వంద రోజుల ప్రోగ్రాంలో విద్యార్థుల శారీరక మానసిక పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకుని ఆదివారాలు, సెలవు రోజుల లో క్లాసులు రద్దు చేయాలని కోరారు. ధర్నాలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జెఆర్‌సి పట్నాయక్, రాష్ట్ర నాయకులు కె.విజయ గౌరీ పాల్గొన్నారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నానుద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలను చేపడతామని హెచ్చరించారు. నంద్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. గుంటూరు కలెక్టర్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీవాస్తవకు, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్.సలీం బాషాకు వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ ప్రచురణల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎం.హనుమంతరావు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనకాపల్లి డిఇఒ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి కార్యాలయ సూపరింటెండెంట్ రామలింగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.



సదస్సులో మాట్లాడుతున్న బి.బలరాం

ఆక్వా రంగాన్ని ఆదుకోవాలి

- ఎపి ఆక్వా రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బలరాం

ప్రజాశక్తి - కలిదిండి (ఏలూరు)

సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, చేపలు, రొయ్యల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎపి ఆక్వా రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బి.బలరాం, చేపల రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు) డిమాండ్ చేశారు. 'ట్రంప్ సుంకాలు-సంక్షోభంలో ఆక్వా రంగం-పరిష్కార మార్గాలు' అనే అంశంపై ఏలూరు జిల్లా కలిదిండిలోని కళ్యాణి ఫంక్షన్ హాలులో గురువారం ఆక్వా రైతుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఆక్వా రైతాంగ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా బి.బలరాం, తాడినాడ బాబు మాట్లాడారు. ప్రస్తుతం ఆక్వా ఉత్పత్తులకు స్థిరమైన ధరలు లేకపోవడం వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. ఫీడ్ ధరలు తగ్గించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయాలని, పెంచిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు తగ్గించాలని, ఆక్వారంగాన్ని వ్యవసాయ రంగంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. కొల్లేరు కాంటూరు కుదింపునకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సదస్సులో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆక్వా టెక్ పత్రిక ఎడిటర్ జోసెఫ్, ఆదర్శ చేపల రైతు కోకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చిరుజల్లు



బుడుగుల్లారా.. బుడతల్లారా..
భావితరానికి భవితల్లారా..
ఆటలు ఆడుతూ పాటలు
పాడుతూ
కొత్త పుంతలు తొక్కేద్దాం!

వాన చినుకులు ప్రేమ మొలకలు
మనవే మనవే మనవేనోయ్
పూలతోటలకు మాటలు కూర్చి
పచ్చని మొక్కలు నాటేద్దాం!

కాగితప్పడవలు చాక్లెట్ గొడవలు
మనవే మనవే మనవేనోయ్
గమ్మత్తైనా బొమ్మలు చేసి
గగన విహారం చేసేద్దాం!

ఇసుకల గూళ్ళూ మమతల
మైళ్ళూ
మనవే మనవే మనవేనోయ్
ఆటల అంతులు చూసేసి
కోటల పేటలు నిర్మిద్దాం!

గుర్రంబొమ్మా సవారీ సైకిల్ పైనా
పరారీ
మనవే మనవే మనవేనోయ్
కలల సంబరం నెమరేస్తూ
కళల అంబరం ఎక్కేద్దాం!


బూరు మిఠాయి పూల తురాయి
మనవే మనవే మనవేనోయ్
తియ్యని కబుర్లు చెప్పుకుని
స్వేచ్ఛా పులుగై ఎగిరేద్దాం!

తల్లి లాలన తాత దీవెన
మనవే మనవే మనవేనోయ్
కథల తలపుల తలుపులు తెరిచి
కమ్మని కావ్యమే రాసేద్దాం

అ ఆ ఇ ఈ అక్షరాలూ బాదీజణ
ఎక్కాలు
మనవే మనవే మనవేనోయ్
పాఠాలన్నీ శ్రద్ధగ చదివి
ప్రగతికి బాటలు వేసేద్దాం!

- డా.కటుకోఝ్వల రమేష్,
99490 83327.

మంచు కొండలు



మంచుకొండలు
నిండు కుండలు
మా భారతమ్మ శిఖలోన
మల్లె చెండులు

వెండికొండలు
వెన్నముద్దలు
ఇండియాకు ఉత్తరాన
ఉండు కొండలు

జీవనదులకు
పుట్టినిల్లురా
ఔషధాలకు
మెట్టినిల్లురా!

అరిమూకలకు
అడ్డుగోడలు
విరివనాలకు
దొడ్డ నేలలు
పవనాలను ఆపు
సువనాలను సేపు
భారతమ్మకు
ధైర్యరాశులు

- కిలపర్తి దాలినాయుడు,
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రామభద్రపురం.

నేను గీసిన బొమ్మ






నర్సింగు నూతన సంధ్య,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
మునుకుళ్ళ, తిరువూరు మండలం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చిన్నపిల్లలపై 'స్క్రబ్ టైఫస్' ప్రభావం

ఈ ఏడాది చలి తీవ్రత అన్ని ప్రాంతాల్లోనూ ఎక్కువగానే ఉంది. ఈ వాతావరణంలో వైరస్, బ్యాక్టీరియా మరింత ఉధృతి చెందుతాయి. ఇటీవల స్క్రబ్ టైఫస్ కాటు సమస్య పెరిగింది. ఇది పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అందుకే శరీరంపై ఏదో కుడితే అది దోమో చీమో అని తేలిగ్గా తీసుకోవద్దు. చర్మంపై కాలినట్లు చిన్న మచ్చ లేదా దద్దుర్లు ఏర్పడినా.. రెండ్రోజులపాటు తలనొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయొద్దు. అది 'స్క్రబ్ టైఫస్' కావచ్చు. ఇలాంటి సందర్భాల్లో సొంతవైద్యాన్ని మానుకోవాలి. వైద్యులను సంప్రదించకుండా ఏవో మాత్రలు వాడి కాలయాపన చేయొద్దు. సబ్‌ట్రైఫస్‌ను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరంగా మారుతుంది.



ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటుగా దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి. తెలంగాణా, ఆంధ్రాలోని కొన్ని ప్రాంతాల్లో మరణాలు కూడా సంభవించాయి. నల్లి వంటి ఈ చిన్న కీటకం కరవడం వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం పొంచి ఉంది. జాగ్రత్త వహించాలని ప్రముఖ వైద్య నిపుణులతోపాటుగా ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఇప్పటికే హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని మర్చిపోవద్దు.

రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ అనుమానిత కేసులను ప్రధాన ఆసుపత్రులతోపాటు.. బోధనాసుపత్రులు, జీజీహెచ్‌లలో పరీక్షలు చేస్తున్నారు. ప్రజారోగ్య ప్రయోగశాలల్లోనూ సేవలు అందుబాటులో ఉన్నాయి. నీరసం, తీవ్ర జ్వరం, వణుకు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కీటకం కాటు వేసిన చోట నల్లని మచ్చలా ఏర్పడి, దద్దుర్లు, జీర్ణ, శ్వాసకోశ సమస్యలు వంటివి వ్యాధి లక్షణాలు. సకాలంలో వైద్యం అందకపోతే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, మెదడు, కిడ్నీ, శరీరంలోని ఇతర భాగాల పనితీరుపై ప్రభావం చూపిస్తుంది. ప్రాథమిక దశలో వైద్యులు సూచించిన మందులు వాడితే నయమవుతుంది.

జాగ్రత్తలు ముఖ్యం

చలే కీటకాలకు అనుకూలం



స్క్రబ్ టైఫస్ కీటకాల తాకిడికి ఆగస్టు నుంచి ఫిబ్రవరి వరకు అనుకూల వాతావరణం. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ పరిగణనలోకి తీసుకుని ఈ వ్యాధి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి.

- ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- తినే ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా చూసుకోవాలి
- పశువుల పాకలు శుభ్రంగా ఉంచాలి.
- తోటలు, గడ్డి, పొదలు ఉన్న ప్రాంతాలను తరచూ చక్కదిద్దుతుండాలి.
- రాత్రి వేళల్లో ఈ కీటకాల సంచారం ఎక్కువ. ఇంట్లో ఎలుకలు, కీటకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- పిల్లలు, పెద్దలు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వేసుకోవాలి.
- ఆరుబయట, నేలపై నిద్రించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఇంట్లో పాత మంచాలు, ఫర్నిచర్ సందులను శుభ్రం చేసుకుంటూ ఉండాలి.
- వాటి సందుల్లో కీటకాలు చొరబడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.
- పరుపులు, దుప్పట్లు పూర్తిగా దులిపి, శుభ్రం చేశాకే వినియోగించాలి.

ఇది అంటువ్యాధి కాదు

వ్యాధి కారక బ్యాక్టీరియా ఓరింయెంటియా సుట్సుగముషి నల్లిని పోలిన చిగ్గర్‌మైట్ కీటకం. దీని కాటు వల్ల స్క్రబ్ టైఫస్ వ్యాధి మనుషులకు సోకుతుంది. ఇది ఒకరి నుంచి మరొకరికి సోకే అంటువ్యాధి కాదు.

ఎలా వ్యాప్తి చెందుతుందంటే : నిర్వహణ సవ్యంగా లేని కూరగాయల తోటలు, పొలాలు, గడి మైదానాలు, నదీ తీరాలు, ఇసుక మేటలు, పశువుల పాకలు, ఎలుకలు, పశువులు, ఇతర జంతువుల శరీరం... ఈ కీటకాలకు ఆవాసాలు. ఆయా ప్రాంతాల్లో మనుషులు సంచరిస్తే ఆ కీటకం కాటుకు గురవ్వొచ్చు.

గణాంకాలు ఇలా..

స్క్రబ్ టైఫస్ వ్యాధి మొదటిసారి 1810లో జపాన్‌లో గుర్తించారు. కాలక్రమేణా చైనా, భారతదేశం, ఇండోనేషియా, ఉత్తర ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వ్యాపించింది. ఈ వ్యాధి పురుగు కుట్టిన ఆరు నుండి 21 రోజుల్లోపు మొదలవుతుంది. తీవ్రమైన జ్వరం, ఒంటినొప్పులు, కండరాల నొప్పులు, చలి, నీరసం, కళ్ళు ఎరుపెక్కడం, పురుగు కుట్టిన చోట, నల్లటి పొక్కు లాంటిది ఏర్పడటం గమనిస్తూ ఉంటాం. ఇది ఎక్కువగా చంకల్లో, తల, చెవి, వెనుక భాగం, వీపు, మెడ మీద, తొడల లోపలి భాగాల్లో, మణికట్టు వద్ద మొదలై, క్రమంగా శరీరం మొత్తం పొక్కుల్లాగా వ్యాపిస్తుంది. లింఫ్ గ్రంధులు వాచడం, మతిమరుపు, దగ్గు, శ్వాస అందక పోవడం, వ్యాధి ముదిరే కొద్దీ లివర్, కిడ్నీతో సహా అనేక అవయవాలు పాడవటం కూడా సంభవించొచ్చు. వైరల్, డెంగీ, టైఫాయిడ్ జ్వరాన్ని పోలి ఉండటం వల్ల, పురుగు కుట్టిన చోట పొక్కు ఏర్పడుతుంది. చిన్న పిల్లలు అది గమనించలేరు. వ్యాధి నిర్ధారణలో జాప్యం జరిగితే ఒక్కోసారి ప్రాణాంతకం అవుతూ ఉంటుంది. సకాలంలో దీన్ని గుర్తిస్తే అతి సులభంగా నియంత్రించే అవకాశం ఉంటుంది.

వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే?

ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే నివారణా చర్యలు అనివార్యం. చిన్న పిల్లలను, గడ్డిలో ఆడించే సమయాల్లో జాగ్రత్త వహించాలి. అలాంటి ప్రదేశాల్లో కూర్చోవటం, పడుకోవడం కాని చేయకుండా ఉండాలి. కాళ్ళు చేతులు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం, పురుగులు కుట్టకుండా క్రీముల వంటి ఔషధాలు వాడటం, ఇంటికి తిరిగి వచ్చిన తరువాత శుభ్రంగా స్నానం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అవసరం. ఎలుకలు ఇంట్లో చేరకుండా చూసుకోవడం, అందరికీ వ్యాధి పట్ల అవగాహన కలిగించడం ద్వారా ఈ వ్యాధిని నివారించొచ్చు.

వైద్యుల పాత్ర



దంత వైద్యులు ఈ వ్యాధి నిర్ధారణలో తమ వంతు పాత్ర పోషిస్తారు. వారి వద్దకు వచ్చే పిల్లలను పరీక్ష చేసే సమయంలో వాళ్ళ లింఫ్ గ్రంధులు వాచి ఉన్నా, పురుగులు ముఖం మీద, మెడ మీద, తల వెనుక, మణికట్టు భాగాల్లో కుట్టిన చోట్లను గుర్తించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రోగి నోరు పొడిబారడం, నోట్లో పొక్కులు రావడం, నోరు మండటం, తలనొప్పి, దవడలు నొప్పిగా ఉండటం వంటి లక్షణాల వల్ల దంత వైద్యులు ఈ వ్యాధిని ముందుగానే పసిగట్టే అవకాశం ఉంటుంది.

- డాక్టర్ దుర్గా క్షితీష్ కొత్తూరు, ఎండిఎస్
దంత వైద్య నిపుణులు, లలిత స్మైల్ క్లినిక్, విజయవాడ

రంగవల్లులకు స్వాగతం!

సంక్రాంతి పండుగ హడావిడిలో ముగ్గులది ప్రత్యేక స్థానం. మరి ఇంకెందుకు ఆలస్యం? చకచకా ముగ్గులు వేసేయండి. 'జీవన' పాఠకులతో పంచుకోండి. తెల్ల కాగితంపై పెన్సిల్ లేదా బాల్‌పాయింట్ పెన్నుతో వేసిన ముగ్గులకు రంగులు నింపి పంపండి. అందరికీ అర్థమయ్యేలా నిలువు, అడ్డం చుక్కల వివరాలు కూడా పేర్కొనండి. మీ పేరు, చిరునామా, ఫొటో, ఫోన్ నెంబరు కచ్చితంగా పంపాలి. మెయిల్ ద్వారా పంపేవారు పూర్తి చిరునామా పంపాలి.

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక, ప్రజాశక్తి భవనం, అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com, **వాట్సాప్ : 83329 25496**

సిఐటియు మహాసభ జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం

- విశాఖలో బైక్ ర్యాలీ



సిఐటియు మహాసభ జయప్రదం కోసం తగరపువలసలో బైకు ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖలో జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలంటూ సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తగరపువలస, భీమిలి, ఆనందపురం ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్రంలో పలుచోట్ల వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహించారు. విశాఖ జిల్లా భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో తగరపువలస, భీమిలి, ఆనందపురం ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. జనవరి 4న విశాఖలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలోని పవర్‌పేట మేదర్ల కాలనీలో, చాటపర్రు రోడ్డు రైస్ మిల్లుల వద్ద, శనివారపుపేటలో సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. చింతలపూడి మండలం సీతానగరం గోద్రెజ్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు సిఐటియు జెండాను ఎగురవేశారు. పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకులో సిఐటియు మహాసభ కరపత్రాలను నేతలు పంపిణీ చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు, కావలి, చేజర్ల మండలాల్లో నాయకులు కరపత్రాలు పంచి, మహాసభకు తోడ్పాటునందించాలని విరాళాలు సేకరించారు. చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు జెండాను ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా ఆవిష్కరించారు.

సిఐటియు 18వ అఖిల భారత మహాసభ ప్రచార నిమిత్తం రూపొందించిన ఆడియో సిడిని విశాఖలోని సిఐటియు కార్యాలయంలో స్టార్ మేకర్ ఎల్.సత్యానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, ప్రముఖ గాయకుడు, రచయిత వంగపండు ప్రసాదరావు కుమారుడు దుష్యంత్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్వి.నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్,కోశాధికారి కెఆర్‌కె.మూర్తి, ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రమణ, ఎం.చంటి పాల్గొన్నారు.

బియ్యం ఎగుమతులకు గడ్డుకాలం

- యుఎస్ టారిఫ్‌లతో ప్రభావం
- పాకిస్తాన్, థాయిలాండ్ నుంచి తీవ్ర పోటీ



న్యూఢిల్లీ : భారత బియ్యం ఎగుమతులు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. అమెరికా టారిఫ్‌లకు తోడు ఇరాన్ సంక్షోభం ప్రభావంతో ప్రస్తుత ఏడాది నవంబర్‌లో బియ్యం ఎగుమతులు 30 శాతం క్షీణించి 0.79 బిలియన్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే నెలలో 1.12 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో ఎగుమతులు 7.3 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది కూడా ఇదే సమయంలో 7.29 బిలియన్లుగా నమోదయ్యాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో మొత్తంగా 12.47 బిలియన్ డాలర్లు విలువ చేసే 19.86 మిలియన్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా నిల్వలు పెరగడం, ప్రధాన ఉత్పత్తి దేశాలలో పంట దిగుబడి బలంగా ఉండటం వల్ల గతేడాది కంటే ఎగుమతుల్లో తగ్గుదల చోటు చేసుకుందని ఎగుమతిదారుల వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా విధించిన అధిక సుంకాలు, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత బియ్యం ఎగుమతులను దెబ్బతీశాయి.

'గత ఏడాది భౌగోళిక గర్షణల భయంతో పలు దేశాలు అధికంగా నిల్వ చేసుకున్నాయి. ఈ ఏడాది పరిస్థితి స్థిరపడినప్పటికీ ఎగుమతుల్లో మందగమనం ఏర్పడింది. భారత్ నుంచి వచ్చే బియ్యం దిగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బాస్మతీ బియ్యం ఎగుమతులపై ప్రభావం చూపింది." అని రైస్ విల్లా గ్రూప్ సిఇఒ సూరజ్ అగర్వాల్ తెలిపారు. అమెరికా డాలర్‌తో పోలిస్తే ఇరాన్ రియాల్ విలువ 90,000 నుండి 1,31,000 కు భారీగా పడిపోవడం భారత బియ్యం ఎగుమతుల అవకాశాలపై ప్రభావం చూపిందని ఎగుమతిదారులు పేర్కొన్నారు. ఇరాన్ ప్రభుత్వం 0.18 మిలియన్ టన్నుల దిగుమతికి అనుమతులు ఇస్తామని ప్రకటించినప్పటికీ, అందులో పెద్దగా పురోగతి లేదని ఎగుమతిదారులు తెలిపారు.

భారత బాస్మతీ బియ్యం ఎగుమతులకు అతిపెద్ద గమ్యస్థానాలలో ఇరాన్ ఒక్కటి. ఇజ్రాయెల్-ఇరాన్ వివాదం ముదిరిన నేపథ్యంలో రవాణాలో మందగమనం చోటు చేసుకుందని పంజాబ్ బాస్మతీ రైస్ మిల్లర్స్ అండ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ సింగ్ జోసన్ పేర్కొన్నారు. చెల్లింపుల జాప్యం గురించి భయపడుతున్నారన్నారు. బియ్యం సరఫరాలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఎగుమతిదారుగా ఉంది. బియ్యం వాణిజ్యంలో భారత్ 35 శాతం నుండి 40 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఆసియా, మధ్యప్రాచ్యం, ఐరోపా, అమెరికా వ్యాప్తంగా 140 కంటే ఎక్కువ దేశాలకు భారత్ బియ్యాన్ని ఎగుమతి చేస్తోంది. పలు దేశాలలో పాకిస్తాన్, థాయిలాండ్ వంటి బియ్యం ఎగుమతి చేసే దేశాల నుండి భారత్ గట్టి పోటీని ఎదుర్కొంటోంది.

పోలవరం ప్రాజెక్టులో మట్టి నమూనాల సేకరణ

- సిఎస్ఎంఆర్ఎస్ శాస్త్రవేత్తల పర్యటన



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు పరిధిలో కీలకమైన ఇసిఆర్ఎఫ్ డ్యామ్‌కు ఉపయోగించే మట్టి, రాళ్లు తదితర పదార్థాలను సెంట్రల సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సిఎస్ఎంఆర్ఎస్-కేంద్ర మట్టి పదార్థాల పరిశోధనా కేంద్రం) శాస్త్రవేత్తలు సేకరించారు. అలాగే గ్యాప్ 1, 2 పరిధిలో నాణ్యతా పరీక్షలు నిర్వహించారు. గురువారం ఉదయం ప్రాజెక్టులో శాస్త్రవేత్తలు హరేంద్రప్రకాష్, ఉదయ్‌భాను చక్రవర్తి, సిద్ధార్థ పర్యటించారు. నిర్మాణాలకు ఉపయోగించేందుకు అక్కడ నిల్వచేసిన మట్టిని సేకరించారు. వాటిని పరిశీలించి నివేదిక ఇవ్వనున్నారు. దీంతోపాటు మరో బృందంలోని శాస్త్రవేత్తలు రవి అగర్వాల్, లలిత్‌కుమార్ సోలంకి ప్రాజెక్టు పరిధిలో పర్యటించి కాంక్రీటు నమూనాలూ తీసుకున్నారు. కాంక్రీటుకు సంబంధించి కొన్ని పరీక్షలు నిర్వహించారు. దాని నాణ్యతను తెలుసుకునేందుకు పోలవరంలో ఏర్పాటు చేసిన పరిశోధనా కేంద్రంలో పరిశీలిస్తామని, కొంత కేంద్ర పరిశోధన కోసం తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు. డయాఫ్రం వాల్ నిర్మాణంలో వినియోగిస్తున్న కంకర నమూనానూ తీసుకున్నారు. 20 మిల్లీమీటర్లు, 40 మిల్లీమీటర్ల కంకరను శాస్త్రవేత్తలు సవివరంగా పరీక్షించారు. శుక్రవారం కూడా వీరి పర్యటన జరుగుతుంది. ఈ పర్యటనలో శాస్త్రవేత్తలతో పాటు ఇఇలు శ్రీనివాస్, బాలకృష్ణ, కాంట్రాక్టు కంపెనీ మెఘా జనరల్ మేనేజర్లు ఎ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళీ పమ్మి తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - ఫిరంగిపురం (గుంటూరు జిల్లా)



మస్తాన్‌వలి (ఫైల్)

అప్పుల బాధ తాళలేక యువకౌలురైతు ఆత్మహత్య చేసుకున్న రోజే మరోకౌలురైతు కూడా ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం మేరికపూడికి చెందిన షేక్ మస్తాన్‌వలి (69) రెండేళ్ల నుండి ఐదెకరాలను కౌలుకు తీసుకొని మూడెకరాల్లో మిర్చి, రెండెకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల దిగుబడులు సరిగా లేక, మద్దతు ధరలు సైతం దక్కక రూ.15 లక్షల వరకూ అప్పులపాలయ్యారు. వీటిని తీర్చాలనే రుణదాతల ఒత్తిళ్ల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మస్తాన్‌వలి బయటకు వెళ్లారు. ఎంత రాత్రయినా తండ్రి ఇంటికి రాకపోవడంతో ఆయన కుమారుడు మస్తాన్ షరీఫ్, బంధువులు వెతకగా గురువారం ఉదయం మస్తాన్ వలి.. కౌలు చేస్తున్న పొలంలోనే చెట్టుకు ఉరేసుకుని ఉండడం గమనించారు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెవెన్యూ అధికారులు వివరాలు సేకరించారు. కుమారుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే మండలంలోని గొల్లపాలెం గ్రామంలో బుధవారం ఉదయం మర్రిబొల్లయ్య అనే కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

వడ్డీ రేట్లు తక్కువగానే ఉండొచ్చు..!

- ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా అంచనా



న్యూఢిల్లీ : రాబోయే కాలంలో వడ్డీ రేట్లు తక్కువ స్థాయిలోనే కొనసాగొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. ఈ అంచనాలో అమెరికాతో పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందాలు, యూరోపియన్ యూనియన్‌తో దాదాపు పూర్తయిన ఒప్పందాల ప్రభావాలను ఇంకా పరిగణనలోకి తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో జరిగే వాణిజ్య ఒప్పందం వల్ల ఆర్థిక వ్యవస్థపై సుమారు అర శాతం మేర సానుకూల ప్రభావం ఉండవచ్చని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ త్రైమాసికంలో భారత జిడిపి అనుహ్యంగా 8.2 శాతం వృద్ధిని సాధించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్‌బిఐ గతంలో 7 శాతం వద్ధిని అంచనా వేయగా, కేంద్ర గణాంకాలు అంతకంటే ఎక్కువగా రావడం గమనార్హం. డేటా రివిజన్ (సవరణలు) జరిగే క్రమంలో స్వల్ప తప్పిదాలు ఉండటం సహజమేనని, అయితే మొత్తం మీద గణాంకాలు పటిష్టంగానే ఉన్నాయని తెలిపారు.

ఎయిర్‌టెల్ ఇండియా సిఇఒగా శాశ్వత్ శర్మ నియామకం



న్యూఢిల్లీ : దిగ్గజ టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ తన ఇండియా ఎండి, సిఇఒగా శాశ్వత్ శర్మను నియమించింది. భారతీ ఎయిర్‌టెల్ గురువారం తన సీనియర్ నాయకత్వంలో వరుస మార్పులను ప్రకటించింది. శాశ్వత్ నియామకం 2026 జనవరి 1 నుండి అమల్లోకి రానుంది. వాటాదారుల ఆమోదానికి లోబడి ఐదేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఆ సంస్థ ప్రస్తుత వైస్ ఛైర్మన్, ఎండిగా ఉన్న గోపాల్ విట్టల్‌ను ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమిస్తూ ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

ఉదయమ్స్‌లో రిలయన్స్ మెజారిటీ వాటా

న్యూఢిల్లీ : తమిళనాడుకు చెందిన ఉదయమ్స్ ఆగ్రో ఫుడ్స్ ప్రయివేటు లిమిటెడ్‌లో మెజారిటీ వాటా దక్కించుకున్నట్లు ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తెలిపింది. ఉదయమ్స్ గత మూడు దశాబ్దాలుగా స్నాక్స్‌తో పాటు ఇడ్లీ పిండి వంటి రెడీ టు కుక్ బ్రేక్ ఫాస్ట్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. తదుపరి సంస్థలో ఉదయమ్స్ ప్రమోటర్లు మైనారిటీ వాటా కలిగి ఉంటారని తెలిపింది. అయితే ఈ ఒప్పందం విలువ, వాటా వివరాలను ఇరు సంస్థలు గోప్యంగా ఉంచాయి.

ఇండిగో 2,200 విమాన సర్వీసుల పునరుద్ధరణ

న్యూఢిల్లీ: ఇండిగో రోజుకు 2,200 విమానాలను పునరుద్ధరించిందని ఆ సంస్థ సిఇఒ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. గురువారం నాటికి కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయన్నారు. దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇప్పుడు మూడు ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు. సమస్యకు అసలు కారణాలను వెతకడంతో పాటుగా స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, వ్యవస్థల పునర్నిర్మాణంపై దృష్టి పెట్టామన్నారు. అత్యంత గడ్డు కాలం గడిచిపోయిందని సిబ్బందికి ఆయన భరోసా ఇచ్చారు.

24 గంటల్లో 70 వేల టాటా సియెర్రా బుకింగ్స్

ముంబయి : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ ఆవిష్కరించిన సియెర్రాకు తొలి రోజు 24 గంటల్లోనే 70,000 బుకింగ్స్ వచ్చాయని ఆ సంస్థ గురువారం వెల్లడించింది. అదనంగా, 1.35 లక్షల మంది కస్టమర్లు తమకు నచ్చిన కాన్ఫిగరేషన్లను సమర్పించగా, బుకింగ్ ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి ఆసక్తి చూపారని టాటా మోటార్స్ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ హెడ్ వివేక్ శ్రీవత్స తెలిపారు.

సంపాదకీయం


ప్రదర్శనలపై అక్కసు

కేరళ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రదర్శనకు వచ్చిన 19 సినిమాలపై నిషేధం విధించి, కేంద్ర బిజెపి సర్కారు తన అక్కసును, నిరంకుశత్వాన్ని మరోసారి చాటుకొంది. సరైన కారణాలు కూడా చూపకుండానే ప్రదర్శనలను అడ్డుకొని, అభాసు పాలైంది. వివిధ దేశాల నుంచి వచ్చిన చలనచిత్ర నిపుణులు, ప్రముఖులు, సృజనకారుల ముందు చేజేతులా దేశం పరువుకు భంగం కలిగించటానికి మోడీ ప్రభుత్వం ఏమాత్రం ముందువెనుకలు ఆలోచించకపోవటం గర్హనీయం. ప్రకటించిన షెడ్యూలు ప్రకారమే చలనచిత్రాల ప్రదర్శన కొనసాగించాలని, దీనిని వివాదాస్పదం చేయటం కేంద్ర మంత్రిత్వశాఖకు తగదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొనటం ఐఎఫ్‌ఎఫ్‌కెకు ఊరట.

కేరళ రాజధాని తిరువనంతపురంలో ఈనెల 12వ తేదీన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభమైంది. ఇది ఈనెల 19వ తేదీ వరకూ కొనసాగుతుంది. ఎక్కడ ఇలాంటి చిత్రోత్సవాలు జరిగినా వివిధ దేశాల నుంచి ఎంట్రీలు రావటం, నిర్ణీత బృందాలు వాటిని పరిశీలించి ఎంపిక చేయటం ఒక పద్ధతి ప్రకారం నడిచే ప్రక్రియ. 1996 నుంచి కేరళ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి మండలి అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలను నిర్వహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. మంచి అభిరుచి, నిపుణత, సామాజిక ప్రాయోజనికత ఉన్న వేలాదిమంది ప్రేక్షకులు, నిపుణులు ఈ చిత్రోత్సవాలకు హాజరవుతారు. కేరళ సమాజంలో సృజనాత్మక కళలపై చర్చోపచర్చలు, కొత్త ఇతివృత్తాలకు, ప్రయోగాలకు ఆదరణ ఉండడం వల్ల మంచి సినిమాలు నిర్మాణమవుతాయనే పేరు ఉంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు వచ్చే ఎంట్రీల నుంచి మేలిమి సినిమాలను ఐఎఫ్‌ఎఫ్‌కె కమిటీ ఎంపిక చేస్తుంది. అలా ఎంపికైన చలనచిత్రాల జాబితాను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు అందజేస్తుంది. కనీసం మూడు నాలుగు నెలల ముందే ఈ ప్రక్రియ ముగుస్తుంది. సర్వ సాధారణంగా దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేయకుండానే మంత్రిత్వశాఖ ఆమోదం తెలుపుతుంది. కానీ, ఈసారి అలా చేయలేదు. ఆ సినిమాల్లో ఏముందో కూడా చూడకుండానే పేర్లను బట్టి 19 సినిమాల ప్రదర్శనను నిరాకరించింది. అది కూడా ఎప్పుడంటే- చలనచిత్రోత్సవం ప్రారంభమైన తరువాత! నిరాకరణకు గురైన సినిమాల్లో పాలస్తీనాకు సంబంధించినవి, ఇతర దేశాలవి ఉన్నాయి. ఎ పోయెట్ : అన్‌కన్‌సీల్డ్ పోయెట్రీ, బమాకో, బాటిల్‌షిప్ పోటెంకిన్, క్లాష్, ఈగల్స్ ఆఫ్ ద రిపబ్లిక్, హార్ట్ ఆఫ్ ద ఊల్ఫ్, రెడ్ రెయిన్, రివర్ స్టోన్, సన్ ఇన్ ద డార్క్, ఫ్లేమ్స్, టిమ్‌బుక్తు, వాజిబ్, ద అవర్ ఆఫ్ ద ఫర్నేస్, పాలస్తీనా 36, బీఫ్ వంటి విదేశీ సినిమాలతో పాటు భారతీయ సినిమా సంతోష్ కూడా ఉంది. ఇవన్నీ వివిధ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శితమై, ప్రేక్షకుల ప్రశంసలూ, పలు పురస్కారాలూ అందుకున్నవే! అయితే, ఈ సినిమాలను ఎందుకు ప్రదర్శించకూడదో ఎలాంటి వివరణా కేంద్ర సమాచార, ప్రసార మంత్రి శాఖ ఇవ్వలేదు. 'పాలస్తీనా 36' అనే సినిమా చిత్రోత్సవం ప్రారంభ వేడుకలో ప్రదర్శనకు ఎంపికైంది. ప్రారంభ వేడుకకు భారతదేశంలోని పాలస్తీనా రాయబారి అబ్దుల్లా షావెస్ హాజరయ్యారు కూడా. అదే వేదికపై కేరళ చలనచిత్ర, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి షాజి కురియన్ పాలస్తీనాకు సంఘీభావంగా మాట్లాడారు.

ఇదంతా ముగిశాక, కేంద్రం పంపిన నిరాకరణ జాబితాలో 'పాలస్తీనా 36' సినిమా కూడా ఉండడం గమనార్హం. 'బీఫ్' అనేది సినిమా పేరే తప్ప అది మాంసాహారానికి సంబంధించింది కాదని నిర్వాహకులు పేర్కొన్నారు. తమకు ఇష్టం లేని అంశాలపై భయం, అక్కసు తప్ప ఈ నిషేధ చర్యలో మరొక కోణం కనపడడం లేదు. షెడ్యూలు ప్రకటించాక, వేడుకలు మొదలయ్యాక - కొన్ని సినిమాల ప్రదర్శనను నిరాకరించటం గందరగోళానికి దారి తీసింది. కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఉత్సవాల ప్రాంగణం వద్ద డివైఎఫ్ఐ తదితర యువజన సంఘాలూ, పలు పౌర సంస్థలూ ఆందోళన వ్యక్తం చేశాయి. దారుణమైన అసత్యాలూ, చారిత్రిక వక్రీకరణలతో కూడిన సినిమాలకు నేరుగా వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వం సామాజిక దృక్కోణ సినిమాలపై నిషేధం ప్రకటించటం దాని సంకుచితత్వానికి, స్వార్థ రాజకీయ అక్కసుకు సంకేతం! కళాకారులు, సృజనశీలురు, కవులు, రచయితలు వంటి ఆలోచనాపరులు మోడీ సర్కారు ధోరణిని ఖండించాలి. కళలకు, కలాలకు కళ్లేలు బిగించే కర్కశ బుద్ధి తగదని హెచ్చరించాలి.

మంచి మాట



పెట్టుబడిదారీ వ్యవస్థలో ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నది కేవలం ప్రపంచ ఆర్థిక సంక్షోభం, దాని పర్యవసానంగా వచ్చే సామాజిక పరిణామాలు మాత్రమే కాదు. భయంకరమైన ఆకలి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాం.

- డా॥ హన్నా మిడిల్టన్,
ఆస్ట్రేలియా కమ్యూనిస్టు పార్టీ నేత.

ప్రజా సంక్షేమ చట్టాలకు పాతర

విశ్లేషణ

వి. రాంభూపాల్



> బీహార్ ఫలితాల ఊపుతో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేసింది. ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా ఎంతోకొంత సంక్షేమానికి తోడ్పడేవి. వందేళ్ల పైబడి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం స్థాయికి దిగజార్చారు. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం ఇంత బరితెగింపుగా నిర్ణయాలు తీసుకోవడానికి రెండు అంశాలు దానికి తోడ్పడుతున్నాయి. మొదటిది, ప్రజలను పక్కదారి పట్టించగలిగే మతతత్వం. రెండు, తాను ఏ నిర్ణయాలు చేసినా ప్రశ్నించకుండా బలపరచే మిత్ర పార్టీల మద్దతు.

నేటితో ముగియనున్న పార్లమెంట్ సమావేశాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా కార్మిక, కర్షక వ్యతిరేక బిల్లులను ఆమోదించారు. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలి నాటి నుండి అత్యంత దూకుడుగా కార్పొరేట్ అనుకూల, మతతత్వ ఎజెండా అమలు చేయడమే లక్ష్యంగా సాగాయి. బీహార్ ఫలితాల ఊపుతో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేసింది. ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా ఎంతోకొంత సంక్షేమానికి తోడ్పడేవి. వందేళ్ల పైబడి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం స్థాయికి దిగజార్చారు. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం ఇంత బరితెగింపుగా నిర్ణయాలు తీసుకోవడానికి రెండు అంశాలు దానికి తోడ్పడుతున్నాయి. మొదటిది, ప్రజలను పక్కదారి పట్టించగలిగే మతతత్వం. రెండు, తాను ఏ నిర్ణయాలు చేసినా ప్రశ్నించకుండా బలపరచే మిత్ర పార్టీల మద్దతు.

ప్రజా సమస్యలు గాలికి

దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్)పై ప్రభుత్వం దాగుడుమూతలు ఆడింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనను పట్టించుకోలేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుంది. ఈ అంశాలపై చర్చ జరగకుండా తనకున్న సంఖ్యా బలంతో బిజెపి సభను అడ్డుకుంది.

పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను కేంద్రం విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటి? దాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా, ఆసియా ఖండంలో ఏ దేశ కరెన్సీ లేని విధంగా డాలర్ విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకు కూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. తమ మతతత్వ ఎజెండాకు అనుగుణంగా 150 ఏళ్లనాటి వందేమాతరం గీతంపై చర్చ లేవదీసి ఈ ముసుగులో ప్రజా వ్యతిరేక బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించుకున్నారు.

కార్మిక చట్టాల కుదింపు

స్వాతంత్ర్యోద్యమంలో ఆ తర్వాత కార్మికవర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్దాక్షిణ్యంగా నాలుగు కోడ్‌లుగా మార్చివేశారు. కార్మికులను సులభంగా దోపిడీ చేసే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఈ కోడ్‌లు తెచ్చారు. కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టిన కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయి.

కూలీల పని హక్కుకు మంగళం

2005లో ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి-జి ఆర్ఎఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. 2020-21లో రూ.1,11,170.86 కోట్లు, 2021-22లో రూ.98,467.84, 2022-23లో రూ.90,810.99, 2023-24లో రూ.70,000, 2024-25లో రూ.86,000 కోట్లు కేటాయించారు. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలి? ఇదికాక బ్యాంకుల్లో తీసుకున్న మరో 10 లక్షల కోట్లు చెల్లించకుండా మొండి బకాయిలుగా మార్చి బ్యాంకులను దివాళా తీయించడాన్ని ఏమనాలి?

బీమా ధీమాకు నీళ్ళు

మన దేశంలో 1818లో మొట్టమొదటి జీవితా బీమా ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ కలకత్తాలో ఏర్పడింది. ఆ తర్వాతి కాలంలో అనేక ప్రైవేట్ బీమా కంపెనీలు వచ్చాయి. ప్రభుత్వ రంగంలో బీమా కంపెనీలు ఉండడం వల్ల ప్రజల సొమ్ముకు, దేశ ఆర్థికవ్యవస్థకు భద్రత వుంటుందని 1956లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేశారు. అదే సంవత్సరం సెప్టెంబర్ 1న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ప్రభుత్వ రంగంలో ఏర్పడింది. 98 శాతం క్లెయిమ్‌లను సకాలంలో అమలు చేసి ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన బీమా కంపెనీగా ఎల్ఐసి అభివృద్ధి చెందింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.54.52 లక్షల కోట్ల విలువైన ఆస్తులు కలిగిఉంది. ఈ రంగాన్ని కబ్జా చేయాలని చాలా కాలంగా దేశ, విదేశీ బీమా కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ రంగంలో 50 శాతం లోపు మాత్రమే ప్రైవేట్ పెట్టుబడులు వుండాలనే నిబంధనను క్రమంగా సవరిస్తూ 74 శాతానికి పెంచారు. ఇప్పుడు ఏకంగా 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తూ మోడీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పాస్ చేసుకుంది. ఈ నిర్ణయం పాలసీదారుల వ్యక్తిగత గోప్యతకు, దేశ ఆర్థిక భద్రతకు అత్యంత ప్రమాదం.

అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదలేసింది. వున్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

రాష్ట్రంపై భారాలు వేసే కేంద్రానికి మద్దతు ఎందుకు?

ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి మన రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం పరిపాలించే స్థితిని కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా? పవన్ కల్యాణ్ ఇప్పటికైనా బిజెపి సనాతనం నుండి బయటపడితే ఆయనకు, ఆయన పార్టీకి, రాష్ట్రానికి కొంతైనా మేలు జరుగుతుంది.

★

కార్మికవర్గంపై దాడి... ప్రతిఘటన ఉద్యమాలు...

అంతర్జాతీయం

> వీటన్నింటిలో పూసల్లో దారంలా ఉన్న ఒక ముఖ్యమైన అంశం... కార్మిక చట్టాలలో మార్పులు చేయడం, పని గంటలు పెంచడం, శాశ్వత ప్రాతిపదికన కాకుండా తాత్కాలికమైన ఎలాంటి సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాల నియామకం, ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాల పెరుగుదల లేకపోవడం, ప్రజలపై పన్నుల భారం పెంచి కార్పొరేట్లకు పన్నుల రాయితీలు కల్పించడం. ఇవే అన్ని దేశాలలో జరిగిన, జరుగుతున్న ఆందోళనలలో కీలకమైన సమస్యలు. ఈ నేపథ్యంలోనే భారతదేశంలో లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని మనం గుర్తించాలి. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు సహజ వనరులతో సహా దేశ సంపద లూటీకి అవకాశం కల్పిస్తున్నాయి. వీటితోపాటు కార్మిక వర్గ హక్కులు, వేతనాలపై దాడి చేసి ఇబ్బడి ముబ్బడిగా సంపదను పెంచుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయనే కీలకమైన అంశాన్ని మనం అర్థం చేసుకోవాలి.


గ్రీస్‌లో సమ్మె

బిజెపి కూటమి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ ఇచ్చింది. దానిపై భారత కార్మిక వర్గం వెను వెంటనే స్పందించింది. కార్మిక సంఘాలన్నీ ఫిబ్రవరిలో జాతీయ సమ్మె చేయాలని నిర్ణయించాయి. డిసెంబర్ 22న జరగనున్న ట్రేడ్ యూనియన్ల సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు సమ్మె తేదీ ప్రకటించనున్నాయి. ఫిబ్రవరిలో జరగనున్న సమ్మె విస్తృత స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత దేశంలో కార్మిక వర్గం మీద జరుగుతున్న దాడి కేవలం భారత దేశానికే పరిమితమా? దీని అసలు మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకోవటం అవసరం.

పోర్చుగీస్, ఇటలీ, ఫ్రాన్స్, గ్రీస్ దేశాలలో కార్మిక వర్గం ఇటీవల దేశవ్యాప్త సమ్మెలు చేసింది. ఇంకా అనేక ఇతర దేశాలలో ఈ కాలంలో పెద్ద ఎత్తున సమ్మెలు, ఆందోళనలు జరుగుతున్నాయి. వీటన్నింటిలో పూసల్లో దారంలా ఉన్న ఒక ముఖ్యమైన అంశం...కార్మిక చట్టాలలో మార్పులు చేయడం, పని గంటలు పెంచడం, శాశ్వత ప్రాతిపదికన కాకుండా తాత్కాలికమైన ఎలాంటి సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాల నియామకం, ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాల పెరుగుదల లేకపోవడం, ప్రజలపై పన్నుల భారం పెంచి కార్పొరేట్లకు పన్నుల రాయితీలు కల్పించడం. ఇవే అన్ని దేశాలలో జరిగిన, జరుగుతున్న ఆందోళనలలో కీలకమైన సమస్యలు. ఈ నేపథ్యంలోనే భారతదేశంలో లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని మనం గుర్తించాలి. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు సహజ వనరులతో సహా దేశ సంపద లూటీకి అవకాశం కల్పిస్తున్నాయి. వీటితోపాటు కార్మిక వర్గ హక్కులు, వేతనాలపై దాడి చేసి ఇబ్బడి ముబ్బడిగా సంపదను పెంచుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయనే కీలకమైన అంశాన్ని మనం అర్థం చేసుకోవాలి.



ఆర్.లక్ష్మయ్య

చట్టాల్లో కార్మిక వ్యతిరేక మార్పులు-పోర్చుగీసు సమ్మె

పోర్చుగీసు ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులను ప్రతిపాదించింది. అందులో 1. శాశ్వత ప్రాతిపదికన కాకుండా తాత్కాలిక ప్రాతిపదికన, ఎలాంటి భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు లేకుండా కార్మికులను పనిలో నియమించుకునే స్వేచ్ఛ యజమానులకు ఇవ్వడం. 2. సంఘాలను ఏర్పాటు చేసుకోవడం మీద నిషేధాలు విధించడం. 3. సంయుక్త బేరసారాల మీద ఆంక్షలు. 4. ప్రసూతి సెలవుల కుదింపు 5. తల్లిదండ్రుల భద్రత సదుపాయాలపై కోత. ప్రధానమైన సవరణలు. వీటికి వ్యతిరేకంగా పోర్చుగీసులో అతి పెద్ద ట్రేడ్ యూనియన్ అయిన సిజిటిపి, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ ప్రభుత్వం తలపెట్టిన కార్మిక చట్టాల సవరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది. గంట, రెండు గంటలు వారంలో ఒకరోజు సమ్మెలతో ప్రారంభించి నవంబర్ 8వ తేదీన దేశ రాజధాని లెస్బిన్‌లో లక్షకు పైగా కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించింది (పోర్చుగీసు దేశ జనాభా ఒక కోటి 70 లక్షలు మాత్రమే). ఆ ప్రదర్శన ద్వారా ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. కార్మిక చట్టాలలో ప్రతిపాదించిన సవరణలు రద్దు చేయకపోతే డిసెంబర్ 11వ తేదీన సమ్మెకు పోతామని ప్రకటించింది. ఆ రోజు నుంచి డిసెంబర్ 10 వరకూ ప్రతి ప్రాంతం, ప్రతి పరిశ్రమలో, ప్రతి షిఫ్ట్ లోని కార్మికులందరికీ ఈ వివరాలు తెలియజేసి సమ్మెకు వాళ్ళ ఆమోదం తీసుకోవడం ప్రధాన క్యాంపెయిన్‌గా నడిచింది. ఈ క్యాంపెయిన్ సిజిటిపి నిర్వహించిన ఈ క్యాంపెయిన్ ఫలితంగా మరొక ట్రేడ్ యూనియన్ యు.జి.టి కూడా అనివార్యంగా డిసెంబర్ 11 న తాము కూడా దేశవ్యాప్త సమ్మెకు వెళుతున్నట్లుగా ప్రకటించాల్సి వచ్చింది. ఆ విధంగా సమైక్య దేశవ్యాప్త సమ్మె డిసెంబర్ 11న అత్యంత జయప్రదంగా జరిగింది. తాత్కాలిక ప్రాతిపదికన పని చేస్తున్న కొద్దిమంది కార్మికులు మాత్రమే అనివార్యమైన పరిస్థితులలో విధులకు హాజరయ్యారు. మిగతా కార్మికులంతా పోర్టు, రైల్వే, తపాలా, వైద్యరంగం, రోడ్డు రవాణా దాదాపుగా స్తంభించిపోయాయి. డిసెంబర్ 11 సమ్మె ఒక నిరసన చర్య మాత్రమేనని కార్మిక చట్టాల సవరణ ప్రతిపాదనలు రద్దు ఆయ్యేంతవరకు కార్మిక వర్గం నిద్రపోదని మరోసారి ప్రభుత్వానికి హెచ్చరించారు.

కార్మిక వ్యతిరేక బడ్జెట్ - ఇటలీ సమ్మె

ఇటలీలో ప్రస్తుతం నియంతృత్వ ప్రభుత్వం ఉంది. ఇది ఆమోదించిన బడ్జెట్‌లో 1.వేతన పెరుగుదలపై నిషేధం. 2.అశాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు. 3.వేతనాలు, పెన్షన్లు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెంచకపోవడం. 4. విద్య, వైద్యం, గృహ నిర్మాణ, రవాణా రంగాలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించకపోవడం. 5. రక్షణ రంగానికి భారీగా నిధులు పెంచడం కీలకమైన అంశాలు. వీటికి వ్యతిరేకంగా యు.ఎస్.బి, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. కార్మిక వర్గం పెద్ద ఎత్తున స్పందించి నవంబర్ 28, 29 తేదీలలో రెండు రోజులు దేశవ్యాప్త సమ్మె సమ్మెను విజయవంతం చేసింది. 28వ తేదీన సమ్మె చేస్తున్న కార్మికులు 60 నగరాలలో భారీ ప్రదర్శనలు నిర్వహించారు. 29వ తేదీన దేశ రాజధాని రోమ్ నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. లక్షకు పైగా కార్మికులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు (ఇటలీ దేశ జనాభా 5 కోట్ల 90 లక్షలు).

పెన్షన్ చెల్లింపులో భారీ మార్పులు - ఫ్రెంచ్ సమ్మె

ఫ్రాన్స్ దేశంలో వామపక్ష పార్టీల కూటమి పార్లమెంటు ఎన్నికల్లో అతి పెద్ద శక్తిగా అవతరించింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ పొందలేకపోయింది. దీన్ని అదునుగా తీసుకొని వామపక్ష వ్యతిరేకి అయిన అధ్యక్షుడు మక్రాన్ ఒక తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. ఆ ప్రభుత్వం కార్మిక వర్గం మీద దాడి, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడం, రక్షణ వ్యయాన్ని పెంచడం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నది. తాజాగా పెన్షన్ చెల్లింపులో భారీ మార్పులు చేస్తూ ప్రజాహిత రంగాలకు కేటాయింపులు కుదిస్తూ, ప్రజలపై పన్నుల భారం పెంచింది. దానికి వ్యతిరేకంగా వెంటనే సి.జి.టి అనే అతి పెద్ద కార్మిక సంస్థ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. కేవలం వారం రోజుల సమయం మాత్రమే ఉన్నప్పటికీ అనూహ్యమైన రీతిలో అక్టోబర్ 2 సమ్మె విజయవంతమైంది. ఈ సమ్మెలో విమానయాన సంస్థకు చెందిన ఉద్యోగులు కూడా పాల్గొనడంతో అంతర్జాతీయ విమానాలు కూడా వివిధ దేశాల ఎయిర్‌పోర్టులలో నిలిచిపోయాయి. అంతేగాక, పారిస్‌లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ప్రదర్శన జరిగింది.

కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ - గ్రీస్ సమ్మె

గ్రీస్ దేశ ప్రభుత్వం బడ్జెట్ కార్మిక, ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలు చేసింది. 1. కార్మికుల పని గంటలను 13కు పెంచడం. 2. విద్య, వైద్యం, సామాజిక భద్రత సదుపాయాలకు బడ్జెట్లో నిధుల కోత. 3. రక్షణ రంగానికి భారీగా నిధుల పెంపు. 4. సాధారణ ప్రజలపై పన్నుల భారాన్ని పెంచి కార్పొరేట్లకు పన్ను రాయితీలు కల్పించింది. ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా గ్రీస్‌లో అతి పెద్ద కార్మిక సంఘం పి.ఎ.ఎమ్.ఇ అక్టోబర్ 1, అక్టోబర్ 14 తేదీలలో రెండు రోజులు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. వారానికి ఐదు రోజుల పని, రోజుకు 7 గంటల పని నిర్ణయించాలని, సంయుక్త బేరసారాల ఒప్పందాలకు అవకాశం కల్పించాలని, ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీరేందుకు సరిపడా కనీస వేతనాలు నిర్ణయించాలని, పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న కిరాతకమైన దాడికి మద్దతు ఉపసంహరించుకోవాలనేవి సమ్మెలోని ప్రధానమైన డిమాండ్లు.

రెండు రోజుల సమ్మె అత్యంత విజయవంతంగా జరిగింది. గ్రీస్ లోని కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు అన్నీ సమ్మెలో పాల్గొన్నాయి. దాదాపుగా దేశం స్తంభించిపోయింది. అంతటితో ఆగక, పార్లమెంటు బడ్జెట్ కు ఆమోదం తెలిపే రోజున దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని పి.ఎ.ఎమ్.ఇ పిలుపునిచ్చింది.

ఇటలీ, ఫ్రాన్స్, పోర్చుగీస్, గ్రీస్ దేశాలలో జరిగిన భారీ సమ్మెలలో కీలకమైన డిమాండ్లు...కార్మిక వర్గం మీద జరుగుతున్న దాడికి సంబంధించినవే. ఆ పరంపరలో భాగమే భారత ప్రభుత్వం లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం. అందుచేత కార్మిక వర్గం మన మీద జరుగుతున్న దాడికి, ప్రజలపై మోపబడుతున్న భారాలకు, కార్పొరేట్ సంస్థలకు విచ్చలవిడిగా సహజ వనరులు కట్టబెట్టడంతోపాటు అపరిమిత లాభాలు, సంపద కూడబెట్టడానికి ప్రపంచంలోని పలు దేశాల ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇదే ప్రపంచీకరణ. ఇదే విధానాలు అనుసరిస్తున్న మాజీ సోషలిస్టు దేశమైన బల్గేరియాలో ప్రతిపక్ష పార్టీలు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో పాలకపక్షం రాజీనామా చేయాల్సి వచ్చింది.

కావున ఫిబ్రవరిలో మన దేశంలో జరగనున్న జాతీయ సమ్మెను ఒక సాధారణ సమ్మెగా చూడడానికి వీలు లేనిది. యూనియన్ అనుబంధాలతో నిమిత్తం లేకుండా అందరికి లేబర్ కోడ్స్ ప్రమాదం, కార్మిక వర్గంపై జరుగుతున్న దాడి, ప్రపంచీకరణ విధానాలు తెలియజేసి, ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెలో పాల్గొనే విధంగా భారీ ఎత్తున సన్నాహాలు చేయాలి. గతంలో సమ్మెల సందర్భంగా కరపత్రాలు, పోస్టర్లు, గేటు మీటింగ్ లాంటి వాటికి మాత్రమే పరిమితం కాకుండా పారిశ్రామిక వాడలు, పారిశ్రామిక గేట్లు, పని స్థలాలు, నివాస స్థలాలు, ప్రతి దగ్గర మారుమోగేలా ప్రచారం నిర్వహించాలి. ఏ ఒక్క కార్మికుడికి ఈ సమ్మె ఎందుకు జరుగుతున్నది, రాబోయే కాలంలో జరగబోయే ప్రమాదాలు ఏమిటి తెలియకుండా ఉండటానికి వీలు లేని విధంగా ప్రచారం జరగాలి. ఇందులో రవాణా రంగం, ఆర్టీసీ కానీ, ప్రైవేట్ రవాణా కానీ కీలకమైన పాత్ర పోషించాలి. రవాణా స్తంభిస్తే మొత్తం ప్రజాజీవనం స్థంభిస్తుంది. ప్రభుత్వాల మీద ఒత్తిడి పెరుగుతుంది.

/వ్యాసకర్త అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఎ.ఐ.ఆర్.టి.డబ్ల్యు.ఎఫ్) ఉపాధ్యక్షులు /

టేకులోడులో దాహం కేకలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల పరిధిలోని టేకులోడు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. తమ కాలనీకి నీటి సరఫరా కావడం లేదని కాలనీవాసులు గురువారం గ్రామ సచివాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కొన్ని నెలలుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో గుక్కెడు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి స్పందన లేదని మహిళలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత్యంతరం లేక టేకులోడు గ్రామ సచివాలయానికి తాళం వేసి నిరసన చేపట్టామన్నారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

పారిశ్రామిక సవాళ్లతో పరిశోధనలను అనుసంధానించాలి

- విఐటిలో ముగిసిన విద్యార్థుల పరిశోధన ఆవిష్కరణ పోటీ (సౌత్ జోన్) అన్వేషణ్-2025

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో భారత విశ్వవిద్యాలయాల సంఘం (ఎఐయు) నిర్వహించిన విద్యార్థుల పరిశోధన అండ్ ఆవిష్కరణ పోటీ (సౌత్ జోన్) అన్వేషణ్ - 2025 గురువారంతో ముగిసింది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద పరిశోధన, ఆవిష్కరణ పోటీ అని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఐఐఎంఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ హాజరై మాట్లాడారు. పరిశోధనలు, కృత్రిమ మేధా ప్రపంచంలో నైతిక, ఆధారాల ఆధారిత, ప్రభావవంతమైన శాస్త్రీయ విచారణ తదితరాలను వివరించారు. జీనియస్ ఫిల్టర్స్ అండ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంచుమర్తి లక్ష్మీ భీమేష్ మాట్లాడుతూ వాస్తవ ప్రపంచ పారిశ్రామిక, సామాజిక సవాళ్లతో పరిశోధనలను అనుసంధానించాలని సూచించారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర పాణి మాట్లాడారు.

పరిశోధన పోటీకి 34 విశ్వవిద్యాలయాల నుండి 964 మంది నమోదు చేసుకోగా, దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలోని 24 విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 273 మంది యువ పరిశోధకులు పరిశోధన, ఆవిష్కరణల ప్రదర్శన పోటీకి ఎంపికయ్యారు. ప్రాజెక్టులను విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల నుండి 18 మంది ప్రముఖ నిపుణుల బృందం నిర్ణయించింది. పోస్టర్ ప్రజెంటేషన్, పోడియం ప్రజెంటేషన్ నుండి అత్యుత్తమ పరిశోధన ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారిని సత్కరించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి అరుల్మోళివర్మన్, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, సమన్వయకర్త డాక్టర్ సంతను మండల్, సహ సమన్వయకర్త డాక్టర్ సోమ్య రంజన్ సాహూ పాల్గొన్నారు.



ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు, అతిథులు

ముగిసిన రామచంద్రరాజు అంత్యక్రియలు

- అంతిమయాత్రలో పాల్గొన్న రామకృష్ణ, మోహనకృష్ణ

ప్రజాశక్తి - తిరుమల

ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు మాజీ సభ్యులు బి.రామచంద్రరాజు అలియాస్ ఎన్‌టిఆర్ రాజు (83) అంత్యక్రియలు గురువారం ముగిశాయి. వయోభారంతో బుధవారం తిరుమలలోని ఆయన స్వగృహంలో మరణించిన విషయం తెలిసిందే. రామచంద్రరాజుకు నలుగురు కుమారులు ఉన్నారు. టిడిపి తెలుగు యువత రాష్ట్రనాయకులు శ్రీధర్ వర్మ మూడవ కుమారుడు. రాజు భౌతికకాయాన్ని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావుకు వీరాభిమానిగా... అఖిల భారత ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పని చేశారని గుర్తు చేశారు. టిడిపికి రాజు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంతిమయాత్రలో నందమూరి తారక రామారావు తనయులు రామకృష్ణ, మోహనకృష్ణ, పూతలపట్టు శాసన సభ్యులు మురళీ మోహన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులుతో పాటు టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, మాజీ జెఇఒ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



అంతిమయాత్రలో పాల్గొన్న రామకృష్ణ, మోహనకృష్ణ

ఢాకాలో భారత వీసా కేంద్రం తిరిగి ప్రారంభం

- భద్రతా కారణాల రిత్యా మరో రెండు కేంద్రాలు మూసివేత
- బంగ్లాలో కొనసాగుతున్న ఉద్రికత్తలు

ఢాకా : భారత వ్యతిరేక ఆందోళనల నేపథ్యంలో మూసేసిన ఢాకాలోని వీసా దరఖాస్తు కేంద్రాన్ని భారత్ గురువారం తిరిగి ప్రారంభించింది. అయితే, బంగ్లాదేశ్‌లోని మరో రెండు ప్రాంతాలలోని కేంద్రాలను భద్రతా కారణాలతో మూసివేసినట్లు అధికారులు తెలిపారు . భారత్ వీసాల మంజూరు విషయంలో వివక్ష చూపుతుందంటూ బంగ్లాలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖుల్నా , రాజ్‌షాహీలోని ఇండియన్ వీసా సెంటర్లు మూసేశారు. బంగ్లాదేశ్‌లో మొత్తం ఐదు ఐవిఎసి కేంద్రాలున్నాయి. ఢాకా, ఖుల్నా, రాజ్‌షాహీలతో పాటు మరో రెండు కేంద్రాలు ఈశాన్య ఓడరేవు నగరం చట్టోగ్రామ్, ఈశాన్య సిల్హెట్‌లో ఉన్నాయి. అయితే ఢాకాలోని ఇండియన్ వీసా అప్లికేషన్ సెంటర్ ఇప్పుడు పనిచేస్తుందని , సాధారణంగా కార్యకలాపాలు నిర్వహిస్తుందని ఐవిఎసి అధికారి గురువారం తెలిపారు. భారత హైకమిషన్ కార్యాలయం వద్ద బుధవారం పెద్ద సంఖ్యలో భారత వ్యతిరేక నిరసనలు జరిగిన సంగతి తెలిసిందే.

4.84 లక్షల ఉద్యోగాలు కల్పించాం

విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 4,84,450 మందికి ఉద్యోగాలు కల్పించామని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. కలెక్టర్ల సదస్సులో గురువారం ఆయన మాట్లాడుతూ 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మూడు నెలలకొక్కసారి ప్రతి నియోజకవర్గంలో జాబ్‌మేళా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికీ 1232 మేళాలు నిర్వహించాలని లక్ష్యం పెట్టుకోగా 1483 నిర్వహించామని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా పనిచేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల డిమాండ్‌కు తగ్గ నైపుణ్య వనరుల తయారు చేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా సంక్రాంతి నాటికి లక్ష మందికి ఏఐ విద్యా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. నర్సింగ్ కరిక్యులమ్‌లో జర్మనీ భాష లనైపుణ్యాలను కూడా అనుసంధానం చేశామన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని చెప్పారు. దీనికోసం విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాల్లో ఎలా అమలవుతుందో కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించారు.

బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని పూర్తి చేయాలి

- సిఎంకు కెవిపిఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డాక్టర్ బి.ఆర్ ఆంబేద్కర్ న్యాయ మహా శిల్పం స్మృతివనం పనులు పూర్తి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి లేఖ రాశారు. గత ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ నుంచి రూ.404 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టులో మొదటి దశ నిర్మాణం పనులు పూర్తయ్యాయని, రెండవ దశ పనులు పెండింగ్‌లో ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్మృతివనం బాధ్యతలను సాంఘిక సంక్షేమ శాఖ నుంచి సాంస్కృతిక శాఖకు బదిలీ చేసిందని తెలిపారు. పనులకు సంబంధించి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్మృతివనం లో పని చేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రెండవ దశ పనుల్లో 3 వేల మందికి సిట్టింగ్ సామర్థ్యం కలిగిన ఓపెన్ థియేటర్, 2 వేల మంది సామర్థ్యం కలిగిన కన్వెన్షన్ సెంటర్, బి.ఆర్ అంబేద్కర్ మ్యూజియం, ఆడిటోరియం, ప్రాజెక్టు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

WIZZMONI FINANCIAL SERVICES LIMITED
(Formerly Unimoni Financial Services Ltd)
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం WIZZMONI FINANCIAL SERVICES LIMITED (formerly Unimoni Financial Services Ltd) ద్వారా 22.12.2025 ఉదయం 10:00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధితకేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం . వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైనమావివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి,. ఈ రుణగ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి, మా వివిధ కస్టమర్లు గడువు ముగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది,ఈక్రింద వేలం వేయబడే బంగారు ఆభరణాలు బ్రాంచ్ పేరుతో పేర్కొన్నాం.

మయామిలో ఉక్రెయిన్‌తో అమెరికా, రష్యా చర్చలు

వాషింగ్టన్ : ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అధ్యక్షుడు ట్రంప్ ప్రణాళికపై కొత్త చర్చల కోసం అమెరికా, రష్యా అధికారులు ఈ వారాంతంలో మయామిలో సమావేశం అవుతారని వైట్‌హౌస్ అధికారులు బుధవారం తెలిపారు. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆయన అల్లుడు జారెడ్ కుష్నర్‌లు అమెరికా ప్రతినిధులుగా చర్చల్లో పాల్గొంటారని, పుతిన్ ఆర్థిక రాయబారి కిరిల్ దిమిత్రివ్ రష్యన్ ప్రతినిధి బృందంలో ఉంటారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే వైట్‌హౌస్ ఈ వివరాలను నిర్ధారించాల్సి ఉంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి ఇటీవలి వారాల్లో అంతర్జాతీయంగా దౌత్య చర్యలు జరుగుతున్నాయి. విట్కాఫ్ మరియు కుష్నర్ నవంబర్‌లో క్రెమ్లిన్‌లో పుతిన్‌ను కలిసిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ మరియు యూరోపియన్ నేతలతో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. అయితే చర్చలు ఫలించలేదు. భవిష్యత్తు భద్రతా హామీల విషయంలో పురోగతి ఉందని ఉక్రెయిన్ మరియు అమెరికా ప్రకటించాయి. ఉక్రెయిన్ ఏ భూభాగాన్ని వదులుకోవాల్సి వుంటుందనే అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తన లక్ష్యాలను 'కచ్చితంగా' సాధిస్తుందని, వాటిలో భాగంగా తమ సొంతమని భావించే బూభాగాలను కూడా స్వాధీనం చేసుకోవడం కూడా ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ బుధవారం ఒక సమావేశంలో స్పష్టం చేశారు.

తెలుగు ప్రతిభావంతులను ప్రపంచంతో అనుసంధానిస్తాం

- యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్.భరణి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రతిభావంతులను రాష్ట్ర యువతతో అనుసంధానం చేయడానికి 'గ్లోబల్ డయాస్పోరా కనెక్ట్' కార్యక్రమాన్ని రూపొందించామని, తద్వారా యువతకు అంతర్జాతీయ స్థాయి మెంటార్‌షిప్ అందుతుందని యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్ భరణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 'యువ-2025' రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. నైపుణ్యానికి అవకాశం, కళలకు మార్గదర్శకత్వం, యువతకు మార్గదర్శకులు అవసరమని, ఇవన్నీ నేటి యువత సవాళ్లను అధిగమించి భవిష్యత్తును నిర్మించుకోగలదని వివరించారు. యువతలోని ప్రతిభను ప్రదర్శించడానికి సరైన వేదికను కల్పించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఇక్కడ ఎంపికైన వారిని జాతీయ యువజనోత్సవాలకు పంపుతామని తెలిపారు. వివిధ రకాల పోటీలతో పాటు యూత్-కాన్, యూత్ ఛేంజ్‌మేకర్ టాక్స్, యువ సంకల్ప వంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టామని వివరించారు. యువత అధికారిక వ్యవస్థలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా సివిల్ సర్వీసెస్ కెరీర్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సిఎం చంద్రబాబు విజన్‌లో భాగంగా పి4 పద్ధతిలో సిఐఐ, ఐ వన్ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రష్యన్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ కల్చర్ (ఢిల్లీ) ప్రతినిధి అంటాస్య ఇలుషినా మాట్లాడుతూ మానవతా దృక్పథంతో కూడిన సహకారం, యువజన వ్యవహారాలు తమకు కీలకాంశాలని చెప్పారు. భారతీయ యువత నుండి రష్యన్ యువత చాలా నేర్చుకుంటారని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విద్యార్థులు పలు జానపద నృత్యాలను ప్రదర్శిస్తున్నారు. వ్యాపార మెలకువలు, వివిధ రంగాల్లో నిష్ణాతులతో విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి భవిష్యత్తు ప్రణాళికపై చర్చిస్తున్నారు. కొంతమంది తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. కార్యక్రమంలో కెఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె సుబ్బారావు, స్టూడెంట్ యాక్టివిటీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సాయి విజయ్, యువజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ప్రసాద్ పాల్గొన్నారు.


యువజనోత్సవాల్లో విద్యార్థినుల కళా ప్రదర్శన

తైవాన్‌కు 11 బిలియన్ డాలర్ల ఆయుధ విక్రయం

- అమెరికా ఆమోదం

తైపీ : తైవాన్‌కు 11 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని తైపీ ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ద్వీప దేశానికి ఇప్పటివరకు అందించిన అతిపెద్ద ఆయుధ ప్యాకేజీలో ఇదే పెద్దది. అయితే ఈ ప్రకటనపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలు పాటించాలని, తైవాన్‌కు ఆయుధాలు అందించే ప్రమాదకరమైన చర్యలను తక్షణమే ఆపాలని చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి గువో జియాకున్ విలేకరుల సమావేశంలో తెలిపారు. తన భద్రతను కాపాడుకోవడానికి బీజింగ్ "దృఢమైన, బలమైన చర్యలు" తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. అయితే ఈ ఒప్పందానికి అమెరికా కాంగ్రెస్ ఆమోదం అవసరం. ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తైవాన్‌కి ఆయుధాలు విక్రయించడం రెండవసారి. నవంబర్‌లో 330 మిలియన్ డాలర్ల విలువైన విడిభాగాల విక్రయం జరిగింది. తైపీ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ ప్యాకేజీలో ఆధునిక రాకెట్ వ్యవస్థలు, ట్యాంక్ నిరోధక క్షిపణులు, డ్రోన్లు ఇతర పరికరాలు ఉన్నాయి.

డిమాండ్ నోటీసు

ఆర్సిల్/ఎస్ఎమ్ఇ/ఓపి/హెచ్‌వైడి/ఎఫ్‌వై2025-26/269

1. ఎమ్/ఎస్. కె.ఎస్.ఆర్.సీడ్స్ (దాని మేనేజింగ్ పార్టనర్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది), డో.నెం. 213/డి, కర్నూతల గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522017. **2. శ్రీ కొండవీటి శ్రీనివాసరావు (మేనేజింగ్ పార్టనర్/మార్టగేగర్),** ఫ్లాట్ నెం.401, ఎస్‌విఆర్ మైసోనెట్, 4వ అంతస్తు, 1/2, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **3. శ్రీమతి కొండవీటి శివ కుమారి (పార్టనర్/మార్టగాగర్),** డో.నెం.213/డి, కర్నూలు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522017. **4. శ్రీమతి కొండవీటి శివ కుమారి (పార్టనర్/మార్టగాగర్),** ఫ్లాట్ నం.401, ఎస్‌విఆర్ మైసోనెట్, 4వ అంతస్తు, 1/2, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **5. శ్రీమతి కొండవీటి మగువ మంచులి, వై/ఆఫ్ చిన్న రాజారావు (గ్యారంటర్/మార్టగాగర్),** డో.నెం.484ఎ మరియు 484బి, పెదపరిమి గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522236.

విషయం: ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం 2002 ("సర్ఫేసి చట్టం, 2002") లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు.

మెస్సస్ కె ఎస్ఆర్ సీడ్స్ రుణ ఖాతాలో ఉన్న వివరాలు:

ప్రియమైన సర్/మేడమ్,

మేము, అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (**ARCIL-TRUST-2025C**-018 ట్రస్టీ హోదాలో ట్రస్ట్ ("ఆర్సిల్") అనేది కంపెనీల చట్టం, 1956 కింద స్థాపించబడిన ఒక కంపెనీ మరియు సర్ఫేసి చట్టం, 2002 నిబంధనల ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా నమోదు చేయబడింది. **ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబై-400028 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయం ఉంది,** ఈ నోటీసు జారీ చేసి ఈ క్రింది విధంగా పేర్కొంటున్నాము:

బ్యాంకింగ్ వ్యాపారం జరుగుతున్న సమయంలో, మీ నంబర్ 1 అభ్యర్థన మేరకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఒరిజినల్ లెండర్ బ్యాంక్) మీ నంబర్ 1 కి వివిధ సౌకర్యాలను మంజూరు చేసి, అడ్వాన్స్ చేసింది. పేర్కొన్న పరిమితులు కాలానుగుణంగా పునరుద్ధరించబడ్డాయి, సమీక్షించబడ్డాయి మరియు సవరించబడ్డాయి మరియు అటువంటి మంజూరు చివరిది నవంబర్ 08, 2016 నాటి శాంక్షన్ లెటర్ ద్వారా చేయబడింది, ఆ శాంక్షన్ లెటర్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై వివరించబడింది. అసలు లెండర్ బ్యాంక్ మీ నంబర్ 1 కి మంజూరు చేసిన సౌకర్యాలు ఇక్కడ క్రింద పేర్కొనబడ్డాయి:

	సౌకర్యం	పరిమితి (రూ.కోట్లలో)
A.	నగదు క్రెడిట్	రూ.17.00 కోట్లు
B.	ఇన్వాయిస్ తగ్గింపు	రూ.6.00 కోట్లు
C.	బ్యాంక్ గ్యారెంటీ	రూ.1.50 కోట్లు

2. చెప్పబడిన ఆంక్షలకు అనుగుణంగా, మీరు 1 నుండి 5 వరకు వివిధ సౌకర్యాలు మరియు భద్రతా పత్రాలు/ఒప్పందాలను ("ఫైనాన్సింగ్ పత్రాలు") అమలు చేశారు, వీటిలో ఇక్కడ షెడ్యూల్ "ఎ" గా గుర్తించబడిన అనుబంధంలో వివరించిన వాటికే పరిమితం కాదు.

3. ఈ సౌకర్యాలకు భద్రతగా, మీరు నం.1, నవంబర్ 08, 2016 నాటి హైపోథెకేషన్ డీడ్‌ను అమలు చేశారు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా మరియు తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న మీ నం.1 యొక్క పారిశ్రామిక, వాణిజ్య మరియు నివాస ఆస్తులపై, షెడ్యూల్ "బి" (ఇకపై "హైపోథెకేటెడ్ ఆస్తులు"గా సూచించబడింది) గా గుర్తించబడిన అనుబంధంలో మరింత ప్రత్యేకంగా వివరించిన విధంగా, అసలు రుణదాత బ్యాంకుకు అనుకూలంగా ఛార్జ్ సృష్టించారు. ఇంకా, ఈ సౌకర్యాలకు మీరు నం.2, 3, 4 మరియు 5 ద్వారా హామీ ఇవ్వబడింది. పైన పేర్కొన్న వాటితో పాటు, మీరు నంబర్ 1, ఈ క్రింది ఆస్తులను తనఖాగా సృష్టించారు, ముఖ్యంగా షెడ్యూల్ "సి" (ఇకపై "తనఖా పెట్టిన ఆస్తులు" అని సూచిస్తారు) గా గుర్తించబడిన అనుబంధంలో వివరించిన విధంగా అసలు రుణదాత బ్యాంకుకు అనుకూలంగా. ఈ తనఖా కాలానుగుణంగా అసలు రుణదాత బ్యాంకులో టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సృష్టించబడింది, ఇది క్రింద జాబితా చేయబడిన విధంగా నమోదు చేయబడింది:

22-09-2017 తేదీ నాటి టైటిల్ డీడ్‌లను డెలివరీ చేయడం ద్వారా తనఖా సృష్టి యొక్క గత లావాదేవీల రికార్డింగ్ మెమోరాండం. షెడ్యూల్ "సి"లో వివరించిన హైపోథెకేటెడ్ ఆస్తులు మరియు తనఖా పెట్టిన ఆస్తులను విడివిడిగా ప్రస్తావించకపోతే, వాటిని 'సెక్యూర్డ్ ప్రాపర్టీస్'గా సూచిస్తారు.

4. మీరు నంబర్ 1 అసలు రుణదాత బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాలను గడువు తేదీల్లో చెల్లించడంలో విఫలమయ్యారు మరియు నిర్లక్ష్యం చేశారు మరియు మీరు ఫైనాన్సింగ్ పత్రాల యొక్క ఇతర నిబంధనలను పాటించడంలో కూడా విఫలమయ్యారు. చెల్లింపులో చెప్పబడిన డిఫాల్ట్ ప్రకారం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం 17-10-2018 నాటికి మీ నంబర్ 1 ఖాతాను అసలు రుణదాత బ్యాంకు పుస్తకాలలో 'నిరర్థక ఆస్తి'గా వర్గీకరించారు మరియు అసలు రుణదాత బ్యాంకు ఈ సౌకర్యాలను వెనక్కి తీసుకుంది. రీకాల్ నోటీసులోని డిమాండ్‌ను మీ నంబర్ 1 మరియు హామీదారులు పాటించడంలో విఫలమైన దృష్ట్యా, ఒరిజినల్ రుణదాత బ్యాంకు 2019 యొక్క ఓఎ నంబర్ 721 ద్వారా గౌరవనీయులైన రుణాల రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ముందు మీ నంబర్ 1 మరియు హామీదారులపై ఒరిజినల్ దరఖాస్తును దాఖలు చేసింది. చెప్పబడిన అసలు దరఖాస్తు తేదీ నాటికి పెండింగ్‌లో ఉంది.

5. 28-03-2025 నాటి అసైన్‌మెంట్ ఒప్పందాన్ని చూడండి, అసలు రుణదాత బ్యాంక్ మీరు చెల్లించాల్సిన అప్పులను అంతర్లీన సెక్యూరిటీలతో పాటు ఆ సౌకర్యాల నుండి ఉత్పన్నమయ్యే అథారిటీ నంబర్ 1 ద్వారా ఆర్సిల్‌కు కేటాయించింది. ఈ అసైన్‌మెంట్ ప్రకారం, ఆ సౌకర్యాలలో మరియు వాటికి సంబంధించిన అన్ని హక్కులు, టైటిల్, వడ్డీ, ప్రయోజనం అంతర్లీన సెక్యూరిటీలతో పాటు ఆర్సిల్‌కు కేటాయించబడ్డాయి. అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం, ఆర్సిల్ పూర్తి మరియు సంపూర్ణ యజమానిగా మారింది మరియు సౌకర్యాలు లేదా దానిలోని ఏదైనా భాగాన్ని తిరిగి చెల్లించడానికి చట్టబద్ధంగా అర్హత కలిగిన ఏకైక వ్యక్తిగా మారింది, దావా వేయడానికి లేదా కొనసాగించడానికి మరియు దాని పేరు మీద అటువంటి ఇతర చర్యలను ప్రారంభించడానికి మరియు అసైన్‌సీగా సౌకర్యాల రికవరీ ప్రయోజనం కోసం అవసరమైన ఇతర చర్యలను తీసుకోవడానికి హక్కు ఉంది మరియు అసైన్‌సీగా మరియు ఒరిజినల్ రుణదాత బ్యాంక్ ప్రతినిధిగా లేదా ఏజెంట్‌గా మాత్రమే కాదు.

6. 10-12-2025 నాటికి, క్యాష్ క్రెడిట్ సౌకర్యానికి సంబంధించి మీరు నం. 1 నుండి 5 వరకు మాకు చెల్లించాల్సిన మొత్తం, బాకీ ఉన్న మొత్తం **రూ. 42,90,87,494/- (రూపాయలు నలభై రెండు కోట్ల తొంభై లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల తొంభై నాలుగు మాత్రమే)** దీనిపై 8.90% చొప్పున నెలవారీ/త్రైమాసిక విశ్రాంతితో పాటు 9.10% చొప్పున జరిమానా వడ్డీతో పాటు, 11-12-2025 నుండి ఇక్కడ షెడ్యూల్ "డి" గా గుర్తించబడిన అనుబంధాలలో వివరించిన విధంగా చెల్లింపు వరకు వడ్డీ చెల్లించబడుతుంది. చేసిన/చేయాల్సిన అన్ని ఖర్చులను కూడా మీ నుండి తిరిగి పొందవచ్చు.

7. **10-12-2025 నాటికి రూ.42,90,87,494/- (రూపాయలు నలభై రెండు కోట్ల తొంభై లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల తొంభై నాలుగు మాత్రమే)** మొత్తాన్ని సంయుక్తంగా మరియు విడివిడిగా చెల్లించమని మేము మిమ్మల్ని ఇందుమూలంగా కోరుతున్నాము, దానిపై తదుపరి వడ్డీతో పాటు నెలవారీ/త్రైమాసిక విశ్రాంతి కింద 8.90% వార్షిక జరిమానా వడ్డీతో పాటు 9.10% వార్షిక జరిమానా వడ్డీతో పాటు, 11-12-2025 నుండి చెల్లింపు వరకు, ఇక్కడ షెడ్యూల్ "డి" గా గుర్తించబడిన అనుబంధాలలో వివరించిన విధంగా క్యాష్ క్రెడిట్ సౌకర్యం విషయంలో, దానిలో వివరించిన విధంగా ఖర్చులు మరియు ఖర్చులతో సహా. నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాలను ఆర్సిల్‌కు చెల్లించకపోతే, సెక్యూర్డ్ ప్రాపర్టీలను అమలు చేయడానికి సర్ఫేసి చట్టం, 2002 నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న వాటితో సహా మాకు అందుబాటులో ఉన్న అన్ని పరిష్కారాలను తీసుకోవలసి వస్తుందని దయచేసి గమనించండి.

8. ఈ నోటీసు సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (2) కింద జారీ చేయబడింది. పైన పేర్కొన్న మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులతో కలిపి 60 (అరవై) రోజులలోపు చెల్లించడంలో విఫలమైతే, సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4) లేదా సర్ఫేసి చట్టం, 2002 లోని ఏదైనా ఇతర నిబంధన కింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకునే హక్కు మాకు లభిస్తుందని దయచేసి గమనించండి. 2002 లోని సెక్షన్ 13(8) లో వివరించిన విధంగా, బహిరంగ వేలం కోసం నోటీసు ప్రచురించే తేదీకి ముందు లేదా లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు లేదా టెండర్లను ఆహ్వానించే తేదీకి ముందు ఎప్పుడైనా, మేము చేసిన ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత, పేర్కొన్న తనఖా/హైపోథెకేషన్‌ను తిరిగి పొందవచ్చని మీకు తెలియజేయడం జరిగింది.

9. ఇంకా, సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 (13) ప్రకారం, మా ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలోనైనా సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయడం మరియు/లేదా వ్యవహరించడం నుండి మీరు ఇందుమూలంగా నిరోధించబడ్డారని 1 నుండి 5 వరకు ఉన్న మీకు నోటీసు ఇవ్వబడింది. ఈ చట్టం ప్రకారం అందించిన ఇంజక్షన్/నిగ్రహాన్ని ఉల్లంఘించడం సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 29 ప్రకారం నేరమని కూడా మీకు నోటీసు ఇవ్వబడింది.

10. అప్పులు మరియు దివాలా చట్టం, 1993 మరియు దివాలా మరియు దివాలా కోడ్ 2016తో సహా కానీ వీటికే పరిమితం కాకుండా, వర్తించే ఏవైనా ఇతర చట్ట నిబంధనల ప్రకారం మేము తగినవి, అవసరమైనవి మరియు సముచితమైనవిగా భావించే అటువంటి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే మా హక్కుకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.

షెడ్యూల్ ఎ
ఫైనాన్సింగ్ పత్రాల జాబితా

సి.నెం	ఫైనాన్సింగ్ పత్రాలు	తేదీ
1	కొండవీటి శ్రీనివాసరావు ద్వారా మంజూరీ లేఖ అమలు	24-10-2016
2	మంజూరు పత్రాన్ని కొండవీటి శ్రీనివాసరావు అమలు చేశారు	08-11-2016
3	కొండవీటి శ్రీనివాసరావు మరియు కొండవీటి శివ కుమారి ద్వారా మాస్టర్ ఫెసిలిటీ అగ్రిమెంట్ అమలు చేయబడింది	08-11-2016
4	హైపోథెకేషన్ యొక్క దస్తావేజు	08-11-2016
5	పవర్ ఆఫ్ అటార్నీ (హైపోథెకేటెడ్ బుక్ అప్పుల కోసం)	08-11-2016
6	లెటర్ ఆఫ్ కంటిన్యూయింగ్ గ్యారెంటీ జాయింట్ మరియు అనేకం	08-11-2016
7	సవరణ ఒప్పందం	08-11-2016
8	రూ.25.00 కోట్లకు ప్రామిసరీ నోట్ డిమాండ్ చేయండి	08-11-2016
9	ప్రతివాది నం.4 ద్వారా ప్రకటన	08-11-2016
10	కొండవీటి శివ కుమారి మరియు కొండవీటి మగువా మంచులి ద్వారా అమలు చేయబడిన టైటిల్ డీడ్‌లను బట్వాడా చేయడం ద్వారా తనఖా సృష్టికి సంబంధించిన గత లావాదేవీలను రికార్డ్ చేయడం మెమోరాండం	25-09-2017
11	హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లోని ఫ్లాట్‌కు సంబంధించిన నష్టపరిహార పత్రం	11-10-2017
12	డో.నెం.1-3-54/8, కొరిటిపాడు, గుంటూరు కు సంబంధించిన నష్టపరిహార పత్రం	11-10-2017
13	పునరుద్ధరణ మంజూరు లేఖ	03-01-2018
14	సవరణ ఒప్పందం	03-01-2018
15	ప్రామిసరీ నోట్‌ని డిమాండ్ చేయండి	03-01-2018
16	అనుబంధ ఒప్పందం	03-01-2018
17	కొండవీటి శ్రీనివాసరావు గారు ఇచ్చిన అండర్‌టేకింగ్	12-01-2018
18	రిజి. సేల్ డీడ్ నం.2388/2011 (ఒరిజినల్)	25-05-2011
19	లింక్ సేల్ డీడ్ నం.1269/1961 (కాపీ)	12-04-1961
20	నకల్ ఆఫ్ లింక్ సేల్ డీడ్ నం.2166/1957 (నిజమైన కాపీ)	05-06-1957
21	కుప్పగిరి అదయ్య కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ వీడియో నం.723/2011-ఎ (నిజమైన కాపీ)	09-05-2011
22	కుప్పగిరి సుబ్బారావు కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ వీడియో నం.719/2011-ఎ (నిజమైన కాపీ)	04-05-2011
23	పిచ్చయ్య కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ వీడియో నం.722/2011-ఎ (నిజమైన కాపీ)	07-05-2011
24	టౌన్ సర్వేయర్ ద్వారా సర్టిఫికెట్ జారీ ఫైల్ నెం.418/2011 చూడండి	28-05-2011
25	విడుదల డీడ్ డాక్యుమెంట్ నం.5428/2017 (కాపీ)	28-06-2017
26	రిజి. సేల్ డీడ్ నం.7220/2008 (ఒరిజినల్)	16-10-2008
27	సేల్-కమ్-జిపిఎ నెం.17060/2006 అమ్మకపు ఒప్పందం (కాపీ)	11-11-2006
28	లింక్ గిఫ్ట్ డీడ్ నం.12651/2004 (కాపీ)	23-09-2004
29	నకల్ ఆఫ్ లింక్ ఆర్ఇజిడి. అఫిడవిట్ 204/2006 (కాపీ)	03-08-2006
30	లింక్‌ను గుళ్లపల్లి రామరాయుడు అమలు చేస్తాడు (కాపీ)	08-01-1999
31	గుళ్లపల్లి రాయుడు మరణ ధృవీకరణ పత్రం (కాపీ)	20-01-1999
32	నకల్ ఆఫ్ లింక్ సేల్ డీడ్ నం.794/1973 (కాపీ)	02-03-1973
33	విడుదల డీడ్ నం.5428/2017 (కాపీ)	28-06-2017
34	ఆర్ఇజిడి సేల్ డీడ్ నం. 1904/2014 (ఒరిజినల్)	03-03-2014
35	ఆర్ఇజిడి సేల్ డీడ్ నం.7739/2011 (ఒరిజినల్)	29-06-2011
36	విభజన పత్రం నెం.7737/2011 (కాపీ)	29-06-2011
37	ఎక్స్ఛేంజ్ డీడ్ నం.8565/1995 (ధృవీకరించబడిన కాపీ)	17-06-1987
38	పార్ట్ పార్టిషన్ జాబితా మెమోరాండం (ధృవీకరించబడిన కాపీ)	29-06-1964
39	పెమ్మరాజు వెంకటేశ్వరరావు మరణ ధృవీకరణ పత్రం (ధృవీకరించబడిన కాపీ)	05-11-1978
40	పెమ్మరాజు నరేంద్ర మరణ ధృవీకరణ పత్రం (ధృవీకరించబడిన కాపీ)	28-11-2010
41	పెమ్మరాజు నరేంద్ర కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ (ధృవీకరించబడిన కాపీ)	20-04-2011
42	పెమ్మరాజు వెంకట సుబ్బారావు మరణ ధృవీకరణ పత్రం (ధృవీకరించబడిన కాపీ)	09-08-2008
43	కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ (కాపీ)	23-05-2011
44	ఓఎస్ నెం.55/1956 లోని ఐఎ నెం.1560/1960 లోని ప్రొసీడింగ్స్ (కాపీ)	
45	ఇపి నెం.409/1959 లో గుంటూరు జిల్లా మున్సిఫ్ కోర్టు జారీ చేసిన అమ్మకపు ధృవీకరణ పత్రం (కాపీ)	07-05-1958
46	కమిషనర్ ఆఫ్ రెగ్యులేషన్ ప్రొసీడింగ్స్ (కాపీ)	15-11-2010
47	టైటిల్ డీడ్ నం.5428/2017 (కాపీ)	28-06-2017
48	రిజిస్టర్డ్ టైటిల్ డీడ్ నం.4469/2017 (ఒరిజినల్)	21-06-2017
49	రిజిస్టర్డ్ టైటిల్ డీడ్ నం. 1956/2014 (ఒరిజినల్)	03-03-2014
50	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1343/2012 (ఒరిజినల్)	12-03-2012
51	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.3349/2006 (ఒరిజినల్)	29-09-2006
52	సేల్ డీడ్ నం.3043/2005 (కాపీ)	23-08-2005
53	అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జిపిఎ.నెం.1563/2003 ఒప్పందం (కాపీ)	16-06-2003
54	సేల్ డీడ్ నం.7378/1981 (కాపీ)	13-07-1981
55	సేల్ డీడ్ నం.849/1980 (కాపీ)	25-02-1980
56	సేల్ డీడ్ నం.3042/2005 (కాపీ)	23-08-2005
57	అమ్మకపు ఒప్పందం నెం.1816/2003 (కాపీ)	10-07-2003
58	సేల్ డీడ్ నం.850/1980 (కాపీ)	25-02-1980
59	సేల్ డీడ్ నం. 1025/2005 (కాపీ)	21-03-2005
60	సేల్ డీడ్ నం.18/2001 (కాపీ)	14-01-2001
61	సేల్ డీడ్ నం.6404/1991 (కాపీ)	12-12-1991
62	జిపిఎ నం.2287/1988 (కాపీ)	26-12-1979
63	సేల్ డీడ్ నం.7742/1979 (కాపీ)	06-12-1979
64	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1898/2011 (ఒరిజినల్)	19-05-2011
65	రిజిస్టర్డ్ లింక్ సేల్ డీడ్ నం.919/1995 (సర్టిఫైడ్ కాపీ)	28-03-1995
66	రిజిస్టర్డ్. రెక్టిఫికేషన్ డీడ్ నం. 1362/2011 (ఒరిజినల్)	19-04-2011
67	సేల్ డీడ్ నం.1347/1987 (కాపీ)	12-08-1987
68	విభజన జాబితా	10-04-1986
69	సేల్ డీడ్ నం.865/1959 (కాపీ)	12-06-2959
70	రిజిస్టర్డ్ తనఖా దస్తావేజు నం.3894/2010 (ఒరిజినల్)	06-08-2010
71	రిజిస్టర్డ్ విడుదల డీడ్ నం. 1545/2011 (ఒరిజినల్)	28-04-2011
72	టైల్ డీడ్ నం.5476/2017 (కాపీ)	28-06-2017
73	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.931/1997 (ఒరిజినల్)	28-06-1997
74	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.932/1997 (ఒరిజినల్)	28-06-1997
75	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.933/1997 (ఒరిజినల్)	28-06-1997
76	రిజిస్టర్డ్ భూమి సంభాషణ ప్రొసీడింగ్స్ వోడ్ ఆర్.సి.నం. 1951/2011/ఎ (కాపీ)	06-09-2011
77	టైటిల్ డీడ్ నం.5428/2017 (కాపీ)	28-06-2017
78	రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ నం.4086/2015 (ఒరిజినల్)	22-04-2015
79	రిజిస్టర్డ్ అమ్మకపు సర్టిఫికేట్ 14692/2014 (కాపీ)	29-10-2014
80	లింక్ సేల్ డీడ్ నం. 1292/1970 (కాపీ)	03-03-1970
81	ప్లాన్స్ కమిషనర్ జారీ చేసిన ఆమోదించబడిన ప్లాన్ (కాపీ)	01-12-2012
82	విడుదల డీడ్ నం.4469/2017 (కాపీ)	21-06-2017
83	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.6215/2014 (ఒరిజినల్)	03-06-2014
84	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.6431/1992 (ఒరిజినల్)	02-07-1992
85	లింక్ డీడ్ నం.1080/1981 నకల్ (సర్టిఫైడ్ కాపీ)	06-02-1981
86	నకల్ ఆఫ్ లింక్ పార్టిషన్ డీడ్ నం.1754/1972 (సర్టిఫైడ్ కాపీ)	24-04-1972
87	ఆమోదించబడిన ప్రణాళిక యొక్క ప్రొసీడింగ్స్ బిఎ నం.907/92/జి2 (ఒరిజినల్) చూడండి.	29-10-1982
88	రిజిస్టర్డ్ ఎమ్ఓడిటి నం.385/2011 (అసలు)	16-08-2011
89	సిండికేట్ బ్యాంక్ నం.6180/2014 ద్వారా అమలు చేయబడిన రిజిస్టర్డ్ రిలీజ్ డీడ్ (ఒరిజినల్)	03-06-2014
90	టైటిల్ డీడ్ నం.5428/2017 (సర్టిఫైడ్ కాపీ)	28-06-2017
91	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1873/2009 (ఒరిజినల్)	22-08-2009
92	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1278/2007 (ఒరిజినల్)	20-01-2007
93	రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జిపిఎ.నం.9807/2006 ఒప్పందం (ఒరిజినల్)	14-07-2006
94	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.7300/1985 (ఒరిజినల్)	19-03-1985
95	లింక్ రెక్టిఫికేషన్ డీడ్ నం.3868/1987 (కాపీ)	04-05-1987
96	రిజిస్టర్డ్. విడుదల డీడ్ నం.5428/2017 (ఒరిజినల్)	28-06-2017
97	ప్రొసీడింగ్స్ మరియు ఆమోదించబడిన ప్లాన్ (కాపీ)	26-12-2006
98	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.441/1996 (ఒరిజినల్)	10-04-1996
99	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1995/2003 (ఒరిజినల్)	25-08-2003
100	లింక్ పరిమి భగవానులు చే అమలు చేయబడుతుంది 2/1992 (సర్టిఫైడ్ కాపీ)	11-03-1992
101	పరిమి భగవానులు మరణ ధృవీకరణ పత్రం (ధృవీకరించబడిన కాపీ)	09-08-1992
102	నెక్కల్లు పిఎసిఎస్ జారీ చేసిన నో డ్యూస్ సర్టిఫికేట్ (ఒరిజినల్)	29-10-2007
103	భూమి సంభాషణ ప్రొసీడింగ్స్ ఆర్.సి.నెం.1953/2011/ఎ చూడండి (సర్టిఫైడ్ కాపీ)	06-09-2011
104	విడుదల డీడ్ నం.5428/2017 (కాపీ)	28-06-2017
105	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.2381/2013 (ఒరిజినల్)	13-03-2013
106	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.6956/1993 (ఒరిజినల్)	12-08-1993
107	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.6823/1993 (ఒరిజినల్)	30-07-1993
108	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.648/1946 (ఒరిజినల్)	29-10-1945
109	విడుదల డీడ్ నం.5428/2017 (కాపీ)	28-06-2017
110	రిజిస్టర్డ్‌సేల్ డీడ్ నం.3618/1980 (ఒరిజినల్)	31-03-1980
111	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5541/1980 (ఒరిజినల్)	31-03-1980
112	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.7738/2011 (ఒరిజినల్)	29-06-2011
113	రిజిస్టర్డ్. పార్టిషన్ డీడ్ నం.7737/2011 (ఒరిజినల్)	29-06-2011
114	ఎక్స్ఛేంజ్ డీడ్ నం.8565/1995 (కాపీ)	17-06-1987
115	ఇఎ నం.1560/1960 లోని ప్రొసీడింగ్స్ (ధృవీకరించబడిన కాపీ)	
116	ఇఎ నం.409/1959 లోని ప్రొసీడింగ్స్ (ధృవీకరించబడిన కాపీ)	

షెడ్యూల్ బి
మీకు చెందిన హైపోథెకేటెడ్ ఆస్తుల వివరణ నం.1 కె ఎస్ఆర్ విత్తనాలు
నగదు క్రెడిట్ సౌకర్యానికి సంబంధించి మొదటి పారి-పాసు ఛార్జ్ ద్వారా

1. మీ నంబర్ 1 యొక్క మొత్తం ప్రస్తుత ఆస్తులు అంటే మెస్సర్స్ కెఎస్ ఆర్ విత్తనాలు.
2. కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా మరియు హైదరాబాద్‌లో ఉన్న నివాస/వాణిజ్య మరియు పారిశ్రామిక ఆస్తులతో సహా మీ నంబర్ 1 నుండి 5 వరకు ఉన్న అన్ని చర/స్థిర ఆస్తులు.

షెడ్యూల్ సి
మీకు చెందిన తనఖా పెట్టిన ఆస్తుల వివరణ నం.1 కెఎస్ఆర్ విత్తనాలు

1 సేల్ డీడ్ నెం.: 7220/2008 (శ్రీ. కొండవీటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి)

షెడ్యూల్-ఎ: గుంటూరు నగరంలోని చంద్రమౌళి నగర్ వద్ద, గుంటూరు ఉప జిల్లా-522007 లోని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో, డో.నెం.5-91-29 ఉన్న గుంటూరు గ్రామం యొక్క డో.నెం.7/డిలో, 925 చదరపు గజాల (లేదా) 773.39 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, క్రింద ఇవ్వబడిన సరిహద్దులలో ఉంది: **తూర్పు:** ఆస్తి **దక్షిణం:** వనమ్మ అచ్చమాంబకు చెందినది: - ఆస్తి ఎస్‌కె.నూర్జహాన్, **పశ్చిమం:** చెందినది: ఆస్తి పి.భగవన్నారాయణకు చెందినది, **ఉత్తరం:** 40'వెడల్పు మున్సిపల్ రోడ్.

షెడ్యూల్-బి: విభజించబడని, పేర్కొనబడని మరియు కనిపించని వాటా కొలత (అంటే) 925 చదరపు గజాలలో 30.94 చదరపు మీటర్ల వాటా స్థలం. గజాలు అంటే, షెడ్యూల్-ఎ ఆస్తితో పాటు మూడవ అంతస్తులోని రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్, బేరింగ్ ఫ్లాట్ నెం.401, "ఎస్.వి.ఆర్. మైసోనెట్" లో **తూర్పు:** కారిడార్, మెట్ల స్థలం మరియు ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై (ఈ నాలుగు సరిహద్దులలో 1275 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫ్లాట్, "కామన్ ఏరియా"తో పాటు "కార్ పార్కింగ్" మరియు కుడివైపున సాధారణ సౌకర్యాలు మరియు సాధారణ మార్గంతో పాటు).

2.సేల్ డీడ్ నెం. : 2381/2013 (శ్రీ.కొండవీటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి)

గుంటూరు జిల్లా, చుట్టుగుంట నుండి నల్లపాడు ఉపజిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామంలో గుంటూరు మున్సిపల్ పరిమితులు, డి.నెం. 159/ఎ, కొత్త డో.నెం.25-27-101ఎసి.1.95 సెంట్ల విస్తీర్ణంలో విక్రేతకు కుడి వైపు విక్రయించబడింది: **ఉత్తరం:** గుంటూరు నుండి నల్లపాడు వరకు ట్రంక్ రోడ్డు 60 అడుగులు, **దక్షిణం:** మండలనేని జగదీష్ నుండి కొండవీటి శివ కుమారి కొనుగోలు చేసిన స్థలం 59-9, **తూర్పు:** 18అ వెడల్పు రోడ్డు, 179'-10", **పశ్చిమం:** తాడికొండ నాగ రత్నమ్మ మొదలైన వారి స్థలం, - 196'-03"

3.సేల్ డీడ్ నెం.441/1996 మరియు 1995/2003 (శ్రీ కొండవీటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి)

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, తాడికొండ ఉప జిల్లా, పెదపరిమి గ్రామ పంచాయతీ ప్రాంతం, పెదపరిమి గ్రామంలోని డి.నెం.485/1 మరియు విస్తీర్ణం 10.35 సెంట్లు. **పశ్చిమం:** కండక్టర్ బాల స్వామి కొనుగోలు చేసిన భూమి. (ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 2.75 సెంట్లు లేదా 1.11 హెక్టార్లు మాత్రమే).

షెడ్యూల్-బి: గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, పెదపరిమి గ్రామంలోని పెదపరిమి గ్రామ పంచాయతీ ప్రాంతం, డి.నెం.232/బి3 విస్తీర్ణంలో ఎసి.1.45 సెంట్లు అంతయ్య, మొదలైనవి, (ఈ సరిహద్దుల్లో ఎసి.1.50 సెంట్లు లేదా 0.60 భూమి మాత్రమే)

4.సేల్ డీడ్ నెం.1904/2014(శ్రీ కొండవీటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి)

గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, అరండేల్‌పేటలో, మున్సిపల్ ఓల్డ్ వార్డ్ నెం.3, న్యూ వార్డ్ నెం.4, బ్లాక్ నెం.6, టి.ఎస్.నెం.407లోని 8/2 లేన్ ప్రాంతంలో, విక్రేతకు 408.42 చదరపు గజాల స్థలం హక్కు ఉంది, దీనిలో **పశ్చిమ వైపు** 197.37 చదరపు గజాల స్థలాన్ని విక్రయించారు, దానిలో మిగిలిన 211 చదరపు గజాల విస్తీర్ణం ఉంది, కొలతల ప్రకారం 187.50 చదరపు గజాల స్థలం. పివిఎస్ఆర్ కాంప్లెక్స్ యొక్క అసెస్‌మెంట్ నంబర్ 12322 తో డోర్ నెం.6-21-9, 8/2 లేన్ అరుండెల్‌పేట్‌ను కలిగి ఉన్న గజాల స్థల ఆస్తి **సరిహద్దులు: ఉత్తరం:** అరండేల్‌పేట్, 8/2 లేన్ మున్సిపల్ రోడ్ - 37'-7 3/4", **దక్షిణం:** కర్పూరపు రామకృష్ణ ప్రభు ఆస్తి వైపు ఈ ఆస్తి యొక్క ఇంటి గోడ - 37'-7 3/4", **తూర్పు:** మున్సిపల్ రోడ్ - 45'-5", **పశ్చిమం:** చింత కృష్ణ రోడ్ ఆస్తి వైపు ఈ ఆస్తి యొక్క ఇంటి గోడ - 45 అడుగులు.

ఈ సరిహద్దులు మరియు విస్తీర్ణం 187.50 చదరపు గజాలు లేదా 156.77 చదరపు మీటర్లలో, పివిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని స్థలం, విభజించబడని మరియు పేర్కొనబడని వాటా 23.235 చదరపు గజాలు లేదా 19.42 చదరపు మీటర్లు, మొదటి అంతస్తులో ఉన్న స్థలం, ఇది ఉత్తరం వైపు ఫ్లాట్ **సరిహద్దులు: ఉత్తరం:** ఆకాశం వైపు ఓపెన్ - 35'-09", **దక్షిణం:** కొంతవరకు వెడల్పు కామన్ కారిడార్, ఈ ఆస్తి మధ్య ఉమ్మడి గోడ, పెమ్మరాజు వెంకట రామకృష్ణ స్వరూప్ కుమార్ ఆస్తి మరియు విక్రయించడానికి - 32'-3" లో మొత్తం - 35'-09", **తూర్పు:** ఆకాశం వైపు ఓపెన్ - 21'-04", **పడమర:** చింత కృష్ణారావు ఆస్తి పక్కన ఈ ఆస్తి యొక్క డాబా ఇంటి గోడ - 21'-04".

5.సేల్ డీడ్ నెం.1343/2012(శ్రీ కొండవీటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి)

షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ గ్రామీణ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, రామవరప్పాడు గ్రామంలో, విజయవాడ, కృష్ణా జిల్లా-521108, ఆర్.ఎస్.నం. 127/5 మరియు 127/6 పరిధిలో 1102.14 చదరపు గజాల స్థల ఆస్తి దీని పరిధిలో ఉంది: **ఉత్తరం:** కల్లెపాల్ బాపి రాజు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** 15 అడుగుల వెడల్పు రోడ్డు (ఈ సరిహద్దులలో 1102.14 చదరపు గజాలు లేదా 921.532 చదరపు మీటర్ల విస్తీర్ణం, స్థలం మరియు అందులో పేర్కొనబడని 27.50 చదరపు గజాలు లేదా 22.993 చదరపు మీటర్ల ఉమ్మడి వాటా)

షెడ్యూల్-బి: పైన పేర్కొన్న ఎ షెడ్యూల్ మొత్తం సైట్ అపార్ట్‌మెంట్‌లో జనిత నివాస్ అనే పేరుతో మరియు ఆ ఫ్లాట్ నంబర్ 1లో 4వ అంతస్తులో, బ్లాక్-ఎలో (అసెస్‌మెంట్ నంబర్ 3302, అనుబంధ డోర్ నంబర్ 4-109 సరిహద్దులు: **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్ మరియు మెట్లు, పశ్చిమం: ఓపెన్ టు స్కై (ఈ సరిహద్దులలో 802 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఫ్లాట్, ఒక కార్ పార్కింగ్ మరియు అన్ని ఇతర సౌకర్యాలతో పాటు).

6.సేల్ డీడ్ నెం.1873/2009(శ్రీమతి కొండవీటి శివకుమారికి చెందిన ఆస్తి)

గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, ప్రస్తుత కొరిటెపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, దీని కోసం పట్టణ సర్వే నిర్వహించబడలేదు (గుంటూరు నగరం, గుజ్జనగుండ్ల) కొరిటెపాడు గ్రామం, డో.నం.280 ఆస్తి అమ్మకానికి **సరిహద్దులు:- ఉత్తరం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ - 35 అడుగులు, **దక్షిణం:** మీసాల పురుషోత్తముడి ఆస్తి - 32 అడుగులు **తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ - 39 అడుగులు, **పశ్చిమం:** తురుమణి శేషయ్య ఆస్తి - 39 అడుగులు (ఈ సరిహద్దులలో 145.2/9 చదరపు గజాలు లేదా 121.43 చదరపు మీటర్ల ఖాళీ స్థలం ఆస్తి డోర్ నంబర్ 1-7-32/ఎ అసెస్‌మెంట్ నంబర్ 900/261తో పాటు అన్ని ఇతర సౌకర్యాలతో ఆర్‌సిసి డాబా హౌస్).

7.సేల్ డీడ్ నెం.1898/2011 (శ్రీ కొండవీటి శ్రీనివాసరావు యాజమాన్యంలోని ఆస్తి)

గుంటూరు జిల్లా-522017, ప్రతిపాడు ఉప జిల్లా, కుర్నూతల గ్రామం వట్టిచెరుకూరు మండలం, డో.నెం.213/డి వద్ద పారిశ్రామిక ఆస్తి, గుంటూరు జిల్లా-522017, ప్రతిపాడు ఉప జిల్లా, కుర్నూతల గ్రామ పంచాయతీ ప్రాంతం (ఈ సరిహద్దులలో ఎసి.2.07 2/3 సెంట్లు లేదా 0.8304 హెక్టార్ల పొడి భూమి మరియు అన్ని ఇతర సులభతర హక్కులతో సహా).

8.సేల్ డీడ్ నెం.931/1997, 932/1997 మరియు 933/1997 (ఆస్తి శ్రీ కొండవీటి మగువ మంచాలి)

షెడ్యూల్-ఎ (931/1997): గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా-522236, తాడికొండ ఉపజిల్లా, తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామపంచాయతీ పరిధిలోని పెదపంరిమి గ్రామంలో, డో.నెం.484-బి కొండవేటి బాలస్వామి, **పశ్చిమం:** సర్కార్ డొంక (ఈ 4 సెంట్ల పరిధిలో 4 సెం.1.4. హెక్టార్ల భూమి)

షెడ్యూల్-బి (932/1997): గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ ఉప జిల్లా, తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామ పంచాయతీ పరిధిలోని పెదపరిమి గ్రామంలో, డి.నెం.484-ఎ. షెడ్యూల్-సి (933/1997): గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ సబ్-జిల్లా, పి.డి.పి.జిల్లా, పి.తుళ్లూరు పంచాయతీలోని తుళ్లూరు మండలంలో గ్రామం, డి.నెం.484-ఎ, భూమిని విక్రయించిన భూమికి సరిహద్దు: **ఉత్తరం:** బత్తుల వెంకట శివయ్య భూమి, **దక్షిణం:** పరిమి సంజీవ మల్లిఖార్జున్ నుండి వెండి కొనుగోలు చేసిన భూమి, **తూర్పు:** కొండవీటి భూమి

బాల స్వామి, **పశ్చిమం:** సర్కార్ డొంకా (ఈ సరిహద్దుల్లో సుమారు 1.45 సెంట్లు లేదా 0.58 హెక్టార్ల భూమి).

9.సేల్ డీడ్ నెం.2388/2011(శ్రీమతి కొండవీటి శివకుమారికి చెందిన ఆస్తి)

గుంటూరు జిల్లా-522006, గుంటూరు ఉప జిల్లా, ప్రస్తుత కొరిటెపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ పరిమితులు కొరిటెపాడు గ్రామం డో.నెం.254లో పట్టణ సర్వే జరగలేదు, ఎసి.5.96 సెంట్ల విస్తీర్ణంలో, విక్రేతకు హక్కు ఉన్న ఆస్తి దీని సరిహద్దులో ఉంది: **ఉత్తరం:** తోట శేషాద్రి ఆస్తి - 23'-6", **దక్షిణం:** మున్సిపల్ రోడ్ - 22'-4", తూర్పు: షేక్ అబ్దుల్ అజీజ్ ఆస్తి - 58'-9", **పశ్చిమం:** విక్రేతల బ్యాలెన్స్ ఆస్తి - 58'-9" (ఈ సరిహద్దుల లోపల 149.58 చదరపు గజాలు లేదా 125.6 చదరపు మీటర్ల విస్తీర్ణం, డోర్ నెం.1-3-54/బి, ప్రస్తుత డోర్ నెం.1-3-83 అసెస్‌మెంట్ నెం.477, అన్ని ఇతర సౌకర్యాలతో ఆర్‌సిసి డాబా ఇల్లు).

10.సేల్ డీడ్ నం.4086/2015 (శ్రీమతి కొండవీటి శివ కుమారి యాజమాన్యంలోని ఆస్తి)

గుంటూరు జిల్లా-522002, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం (గుంటూరు నగరం), అరండేల్‌పేట, 5వ లేన్, గుంటూరు మున్సిపల్ పాత వార్డ్ నం.3, కొత్త వార్డ్ నం.5, బ్లాక్ నం.5, టి.ఎస్.నెం.446 లోపల దాత బహుమతిగా ఇచ్చిన హక్కు ఉన్న ప్రాంతం ఈ క్రింది విధంగా ఉంది: **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** టి. సరసిజా రాణి చట్టపరమైన వారసుల ఆస్తి, **తూర్పు:** అరవపల్లి సుబ్రహ్మణ్యం ఆస్తి, పశ్చిమం: పిల్లలమర్రి శేషమ్మ ఆస్తి (ఈ సరిహద్దులలో 203 1/2 చదరపు గజాలు లేదా 170.16 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో పాత డోర్. నం.6-4-37, కొత్త డోర్. నం.6-4-87, కొత్త డో.నం.6-4-87, టి.ఎస్.నెం.446, పాత అసెస్‌మెంట్ నం.7576, కొత్త అసెస్‌మెంట్ నం.44799 మాత్రమే ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనం)

11.సేల్ డీడ్ నం.6215/2014 (శ్రీ కొండవీటి శ్రీనివాసరావు యాజమాన్యంలోని ఆస్తి)

గుంటూరు జిల్లా-522006, గుంటూరు ఉప జిల్లా, ప్రస్తుత కొరిటెపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, కొరిటెపాడు గ్రామం, జెకెసి నగర్, 6వ క్రాస్ రోడ్, డి.నెం.7/1లో, ఎకరా విస్తీర్ణంలో, పట్టణ సర్వే నిర్వహించబడలేదు. **పశ్చిమ వైపున** ఉన్న ప్లాట్ నెం.3 లో ఎసి 1.13 1/4 సెంట్స్ విక్రేతకు హక్కు ఉంది. అమ్మిన ఆస్తిని ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంచారు: **ఉత్తరం:** వ్యవసాయ శాఖకు చెందిన భూమి - 27'-01", **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు - 27 అడుగులు, **తూర్పు:** పి. అశోక్ కుమార్ కు అమ్మిన స్థలం - 54'-11", **పశ్చిమం:** అర్ల రంగారావు ఇతరులకు పాత స్థలం - 55 అడుగులు (ఈ సరిహద్దులలో 165 చదరపు గజాలు లేదా 137.92 చదరపు మీటర్ల విస్తీర్ణం, కొత్త డోర్ నెం.4-20-61/2, జెకెసి నగర్, పాత అసెస్‌మెంట్ నెం.05881/938, కొత్త అసెస్‌మెంట్ నెం.34737 మరియు అన్ని ఇతర సౌకర్యాలతో కూడిన ఆర్‌సిసి డాబా ఇల్లు).

12.సేల్ డీడ్ నం.7738/2011 (శ్రీ కొండవీటి శ్రీనివాసరావు యాజమాన్యంలోని ఆస్తి)

గుంటూరు జిల్లా-522002, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం అరండేల్‌పేటలో, మున్సిపల్ పాత వార్డు నెం.3, కొత్త వార్డు నెం.4, బ్లాక్ నెం.6, టి.ఎస్.నెం.407, అరండేల్‌పేట, 8/2 లేన్‌లోని 8/2 లేన్ ప్రాంతంలో, విక్రేతకు 408.42 చదరపు గజాల స్థలం హక్కు ఉంది, దీనిలో పశ్చిమ వైపు 197.37 చదరపు గజాల స్థలాన్ని విక్రయించారు, దానిలో మిగిలిన 211 చదరపు గజాల స్థలం, కొలతల ప్రకారం 187.50 చదరపు గజాల స్థలం. పివిఎస్ఆర్ కాంప్లెక్స్ యొక్క అసెస్‌మెంట్ నంబర్ 12322 తో డోర్ నంబర్ 6-21-9 ఉన్న గజాల స్థల ఆస్తి **సరిహద్దులు: - ఉత్తరం:** అరండేల్‌పేట, 8/2 లేన్ మున్సిపల్ రోడ్ - 37'-7 3/4', **దక్షిణం:** కర్పూరపు రామకృష్ణ ప్రభు ఆస్తి వైపు ఈ ఆస్తి యొక్క ఇంటి గోడ - 37'-7 3/4', **తూర్పు:** మున్సిపల్ రోడ్ - 45'-5", **పశ్చిమం:** చింత కృష్ణ రోడ్ ఆస్తి వైపు ఈ ఆస్తి యొక్క ఇంటి గోడ - 45 అడుగులు ఈ సరిహద్దులు మరియు విస్తీర్ణం 187.50 చదరపు గజాలు లేదా 156.77 చదరపు మీటర్లు, పివిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని స్థలం, 23.235 చదరపు గజాలు లేదా 19.42 చదరపు మీటర్ల విభజించబడని మరియు పేర్కొనబడని వాటా, మొదటి అంతస్తులో ఉన్న స్థలం, ఇది దక్షిణం వైపు ఫ్లాట్, ఇది 670 చదరపు అడుగుల విస్తీర్ణం, ప్లింత్ ఏరియా మరియు 90.5 చదరపు మీటర్లు. మొత్తం 760.5 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న సాధారణ ప్రాంతం **సరిహద్దులు: ఉత్తరం:** ఈ ఆస్తికి మరియు పెమ్మరాజు సుధాకర్ నోటు లీలా లక్ష్మికి అమ్మిన ఆస్తికి మధ్య ఉమ్మడి గోడ 32'-3", **దక్షిణం:** సాధారణ మెట్లు 15 అడుగులు, మళ్ళీ **తూర్పు:** సాధారణ మెట్లు 6'-6", మళ్ళీ **దక్షిణం:** కర్పూరపు రామకృష్ణ ప్రభు కాంపౌండ్ వాల్ మరియు ఈ ఆస్తి గోడ - 17'-3", **తూర్పు:** సాధారణ కారిడార్ -17'-3", **పడమర:** చింత కృష్ణారావు ఆస్తి పక్కన ఈ ఆస్తి గోడ - 23'-10" (ఈ సరిహద్దుల లోపల 760 చదరపు అడుగుల విస్తీర్ణం, మొదటి అంతస్తులోని పివిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని ప్లింత్ ఏరియా, ఇది **దక్షిణం వైపు** ఫ్లాట్ మరియు అన్ని ఇతర సాధారణ, ఉమ్మడి మరియు ఈమెంటరీ హక్కులతో పాటు).

సౌకర్యం	మార్చి 28, 2025 నాటికి ప్రారంభ బ్యాలెన్స్	10.12.2025 నాటికి బకాయి ఉన్న వడ్డీ	10.12.2025 నాటికి చెల్లించాల్సిన జరిమానా వడ్డీ	10.12.2025 నాటికి బకాయి ఉన్న మొత్తం
నగదు క్రెడిట్	23,49,77,115.00	16,74,23,368.00	2,66,87,011.00	42,90,87,494.00
మొత్తం	23,49,77,115.00	16,74,23,368.00	2,66,87,011.00	42,90,87,494.00

11-12-2025 నుండి చెల్లింపు వరకు నెలవారీ/త్రైమాసిక విశ్రాంతితో పాటు సంవత్సరానికి 8.90% చొప్పున అదనపు వడ్డీతో పాటు 9.10% చొప్పున జరిమానా వడ్డీ.

స్థలం: గుంటూరు జిల్లా
తేదీ: 19-12-2025

ఎస్/డి- అధీకృత అధికారి
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
(ARCIL-TRUST-2025C-018 TRUST యొక్క ట్రస్టీ)

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
CIN NO.U65999MH2002PLC134884, website: www.arcil.co.in
రిజిస్టర్డ్ ఆఫీస్: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబై-400028.
ఫోన్: 91 2266581300. బ్రాంచ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-03. ఫోన్: 040-66028012/13/14.
Arcil Premier ARC

సాహిత్య పురస్కారాలకు కేంద్రం ఆమోదం కోరడం సరికాదు

- ఎంఎ బేబి



న్యూ ఢిల్లీ : సాహిత్య అకాడమీ తన పురస్కారాల సిఫార్సులను కేంద్ర ప్రభుత్వానికి పంపడాన్ని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం ఎ బేబీ తీవ్రంగా ఖండించారు. సాహిత్య అకాడమీ వంటి స్వయంప్రతిపత్తి సంస్థ తన చరిత్రలో మొదటిసారిగా అధికార పార్టీకి లొంగిపోయిందన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వారి ఆమోదాన్ని కోరడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం సెక్రటరీ లేకుండా పనిచేస్తున్న అకాడమీ ప్రభుత్వ అనుమతి కోసం మోకరిల్లడం దాన్ని స్థాపించిన వారి ఆశయాలకు చేసిన ద్రోహమన్నారు. భారతదేశ సాంస్కృతిక సంస్థలను తమ ఇష్టానుసారం నడిపించాలనే మోదీ, షా, భగవత్ త్రయం ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. సాహిత్యం, వాక్ స్వాతంత్య్రాన్ని ప్రేమించే వారందరూ దీన్ని ప్రతిఘటించాలని, ఐక్యంగా వ్యతిరేకించాలని బేబీ పిలుపునిచ్చారు. సాహిత్య అకాడమీ దశాబ్దాలుగా స్వతంత్రంగా పురస్కార గ్రహీతలను ఎంపిక చేసుకునే సంప్రదాయాన్ని కలిగి ఉందన్నారు. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు పంపి ఆమోదం కోరడం సంస్థ యొక్క స్వయంప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తుందన్నారు..

భారత్, ఒమన్ వాణిజ్య ఒప్పందంతో ఆర్థిక వృద్ధి : ప్రధాని

న్యూఢిల్లీ : భారత్, ఒమన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ప్రస్తుతం ఒమన్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోడీ, ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌ల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.. వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, ఒమన్ వాణిజ్య, పరిశ్రమలు,పెట్టుబడుల శాఖ మంత్రి క్వాస్ బిన్ మహ్మద్‌లు సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ)పై సంతకాలు చేశారు. ఇరు దేశాల అభివృద్ధికి, ఉపాధి కల్పనకు, యువత వినూత్న ఆవిష్కరణలకు ఈ ఒప్పందం కొత్త అవకాశాలను కల్పిస్తుందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. కార్మిక రంగ సంస్కరణలకు ఈ ఒప్పందం చాలా ప్రయోజనాలు కలిగిస్తుందని కార్యక్రమం అనంతరం మంత్రి గోయల్ చెప్పారు. చిన్న, మధ్యతరహా సంస్థలను, మహిళా నేతృత్వంలోని పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటూ ఉపాధి కల్పనకు సాయపడుతుందన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఇంధనం, వ్యవసాయం, సాంకేతిక రంగం, ప్రజల మధ్య సంబంధాలు వంటి పలు అంశాలపై ఇరువురు నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

అటకెక్కనున్న 'ఆరోగ్య సబ్సిడీ'

- అమెరికా కాంగ్రెస్‌లో వీగిన డెమొక్రాట్ల తీర్మానం

వాషింగ్టన్ : కోవిడ్ మహమ్మారి విరుచుకుపడిన తర్వాత అమెరికాలో ప్రభుత్వ ఆరోగ్య సబ్సిడీ పథకం బాగా విస్తరించింది. అయితే ఇది ఈ నెల 31వ తేదీతో ముగిసే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. రిపబ్లికన్ నాయకత్వానికి సొంత పార్టీ శ్రేణుల నుంచే తిరుగుబాటు ఎదురైనప్పటికీ ప్రతిపక్ష డెమొక్రాట్ల తీర్మానం ప్రతినిధులసభలో వీగిపోయింది. సభలోని నలుగురు రిపబ్లికన్ సభ్యులు బుధవారం పార్టీ నాయకత్వంతో విభేదించారు. 'ఒబామా కేర్'గా పిలవబడే హెల్త్‌కేర్ సబ్సిడీల పథకాన్ని కొనసాగించాలన్న డెమొక్రాట్ల డిమాండ్‌ను వారు సమర్థించారు. అయితే సబ్సిడీ పథకాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించాలన్న తమ ప్రతిపాదనపై వెంటనే ఓటింగ్ జరపాలని డెమొక్రాట్లు పట్టుపట్టగా ఆ ప్రయత్నాన్ని సభ 204-203 ఓట్లతో అడ్డుకుంది. దీంతో సబ్సిడీ పథకాన్ని అటకెక్కించడం ఖాయంగా కన్పిస్తోంది. కొందరు సభ్యులు ఓటు వేసేందుకు ప్రయత్నిస్తుండగానే రిపబ్లికన్ నాయకత్వం ఓటింగ్‌ను ముగించిందని డెమొక్రాట్లు ఆరోపించారు. ఇది దారుణమని మాసాచూసెట్స్‌కు చెందిన డెమొక్రటిక్ పార్టీ సభ్యుడు జిమ్ మెక్‌గవర్న్ బిగ్గరగా అరిచారు. సబ్సిడీ పథకం ద్వారా 2.4 కోట్ల మంది అమెరికన్లు ఆరోగ్య బీమా పాలసీలను కొనుగోలు చేశారు. ప్రతినిధిసభ తీసుకున్న తాజా నిర్ణయంతో వారు ఇకపై వైద్య సేవల కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రతినిధిసభకు చెందిన 26 మంది సభ్యులు ఓటు వేయాల్సి ఉండగానే, కొందరు ఆ ప్రయత్నంలో ఉండగానే రిపబ్లికన్ నాయకత్వం ఓటింగును ముగించింది.

'విబి-జిఆర్ఎంఎం జి' బిల్లుపై ప్రతిపక్షాల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం ఇచ్చారు. ఆయన బిల్లును సమర్థిస్తూ మాట్లాడిన అనంతరం ఆమోదానికి సభ ముందు పెట్టారు. దీంతో ప్రతిపక్షం ఒక్కసారిగా ఆందోళనకు దిగింది. ఈ బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లారు. మోడీ సర్కార్ ఏకపక్ష చర్యలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాల హోరెత్తించారు. ఇదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించి పైకి విసిరారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యులు ఆందోళనల మధ్యే బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సభను శుక్రవారానికి వాయిదా వేశారు.


నేరాలు పెరుగుతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

నమోదయ్యాయని చెప్పారు. ప్రధానంగా 16 జిల్లాల్లో నేరాలు చాలా తక్కువగా నమోదయ్యాయని చెప్పారు. గొడవలు, అల్లర్లు వంటి సంఘటనలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఎస్సి,ఎస్టిలపైన నేరాలు గతేడాదితో పోల్చితే 22.35శాతం తగ్గాయని పేర్కొన్నారు. మహిళల భద్రత కూడా పెరిగిందని, మహిళలపై నేరాలు 4శాతం తగ్గాయని వెల్లడించారు. అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగోనడంలో కూడా పోలీస్ శాఖ విశేష కృషి చేసి ఫలితాలు రాబడుతోందని చెప్పారు. నాలుగు నెలల కాలంలో మొత్తం 2,483 మంది అదృశ్యమైన మహిళల ఆచూకీ కొనుగొన్నామని, అందులో 1,777 మంది యువతులు ఉన్నారని వివరించారు.

పౌర అణుశక్తి ప్రైవేటీకరణ బిల్లుతో జాతీయ భద్రతకు నష్టం

- రాజ్యసభలో ప్రతిపక్షాలు ఆగ్రహం
- మూజువాణితో శాంతి బిల్లు ఆమోదం



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పౌర అణుశక్తి రంగాన్ని ప్రైవేటీకరించే 'సస్టైనబుల్ హార్నెస్సింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా' (శాంతి బిల్లు) బిల్లుతో జాతీయ భద్రతకు నష్టమని ప్రతిపక్ష సభ్యులు పేర్కొన్నారు. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలని డిమాండ్ చేశాయి. గురువారం రాజ్యసభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ' శాంతి ' బిల్లును చర్చకు పెట్టారు. కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మాట్లాడుతూ అభివృద్ధిని ప్రభుత్వ రంగం నడిపించాలని, దానిని ప్రైవేట్ రంగం స్వాధీనం చేసుకుంటే, అది మన అణు కార్యక్రమాలకు నాయకత్వం వహించిన డాక్టర్ హోమీ భాభా, విక్రమ్ సారాభాయ్ వంటి శాస్త్రవేత్తల నమ్మకాలను విస్మరించడమే అవుతుందని అన్నారు. బయటి నుండి వచ్చే ప్రైవేట్ కంపెనీలు చెప్పే దానిపై ఆధారపడకుండా, మన శాస్త్రవేత్తలు చెప్పేది మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఈ బిల్లుతో ప్రైవేట్ పెత్తనం పెరుగుతుందని, మన శాస్త్రవేత్తలకు తగిన ప్రాధన్యం లభించదని పేర్కొన్నారు.

డిఎంకె ఎంపి పి.విల్సన్ మాట్లాడుతూ ప్రైవేట్ నియంత్రణలో అణుశక్తిని విస్తరించడమంటే జాతీయ భద్రత, మానవ జీవితంతో జూదమని విమర్శించారు. ఈ బిల్లు చట్టబద్ధమైన భద్రతా సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. ఆప్ ఎంపి సందీప్ కుమార్ పాఠక్ మాట్లాడుతూ విదేశాల నుండి ప్రైవేట్ అణు నమూనాను దిగుమతి చేసుకుంటున్నామని చెప్పడం దారుణమన్నారు. వైసిపి ఎంపి అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లు రాష్ట్రాలకు ప్రయోజనాలు, అభివృద్ధి, స్థానికలకు పరిహారం, హామీ ఇవ్వదని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి కెఆర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లులో పర్యావరణ బాధ్యత లేకపోవడాన్ని ఎత్తి చూపారు. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని, అలాగే పర్యావరణ కమిటీ దానిని నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. సిపిఎం ఎంపి ఎఎ రహీం మాట్లాడుతూ ఈ బిల్లును తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. అణు సరఫరాదారుల ప్రయోజనం కోసమే ఈ బిల్లును తీసుకొచ్చారని విమర్శించారు. ఈ బిల్లులో ప్రజా ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాలు లేవని, కేవలం అణశక్తి రంగాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడమే లక్ష్యంగా ఉందని విమర్శించారు. ఈ బిల్లుతో అణుశక్తి రంగం ప్రైవేట్ నియంత్రణలోకి వెళ్తుందని పేర్కొన్నారు. బిఎస్‌పి ఎంపి రాంజీ కూడా ఈ బిల్లుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఐయుఎంఎల్ ఎంపి హరీస్ బీరాన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ బిల్లులో ఒక ప్రాథమిక లోపం ఉందని అన్నారు. "ఒక ప్రైవేట్ పెట్టుబడిదారుడు బాధ్యత లేకుండా భారత మార్కెట్లోకి ప్రవేశించడానికి ఎందుకు అనుమతిస్తారు. అది కూడా అణు రంగంలో" అని ఆయన ప్రశ్నించారు. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. చర్చ అనంతరం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చి బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు.

లోక్‌సభలో సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు

లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్ ఎంపిలు అరుణ్ నెహ్రూ, మనీష్ తివారీ వ్యతిరేకించారు. ఈ బిల్లు శాసన, కార్యనిర్వాహక, న్యాయ అధికారాలను ఒకే సెక్యూరిటీస్ బాడీతో కేంద్రీకరిస్తుందని పేర్కొన్నారు. అయితే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బిల్లును మరింత పరిశీలన కోసం స్టాండింగ్ కమిటీకి పంపాలని కోరారు. స్పీకర్ ఓం బిర్లా ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారు.

ఎస్ఐఆర్ గణన ఫారమ్‌ల సమర్పణ గడువు పొడిగించండి : ఇసిఐని ఆదేశించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఎస్ఐఆర్ గణన ఫారమ్‌ల సమర్పణ తేదీని పొడిగించాలని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)ని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. ఉత్తరప్రదేశ్, కేరళ సహా వివిధ రాష్ట్రాల్లోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఎస్ఐఆర్ 2026 ఓటర్ల జాబితా కింద గణన ఫారమ్‌ల సమర్పణ తేదీని పొడిగించాలన్న అభ్యర్థనలపై సానుభూతి దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని ఇసిఐని సుప్రీంకోర్టు కోరింది. ఎస్ఐఆర్ రాజ్యాంగ బద్ధతపై విచారణను 2026 జనవరి 6కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కేరళ షెడ్యూల్‌ను ముందుగా సవరించారు. గణన గడువును డిసెంబర్ 18కి వాయిదా వేశారు. అలాగే ముసాయిదా ఓటరు జాబితాను డిసెంబర్ 23న ఇసిఐ ప్రచురించనుంది. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వస్తే.. సవరించిన తుది గడువు డిసెంబర్ 26తో ముగియనుంది. ఈ అంశాలను సీనియర్ న్యాయవాదులు సుప్రీంకోర్టులో లేవనెత్తారు. 2027లో యుపి అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి వుండగా, ఇంత ముందుగా ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహించారని బారాబంకి ఎంపి తనుజ్ పూనియా సహా యుపి ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తున్న పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ప్రశ్నించారు. ముసాయిదా జాబితా నుండి 25 లక్షల మంది ఓటర్లు తొలగించబడనున్నారని కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గణన దశకు చివరి తేదీ డిసెంబర్ 18 అని అన్నారు. జాబితాలో భర్తను మినహాయించారని, భార్యను చేర్చారని, అధికారులకు ఈ విషయం తెలిస్తే.. వారు భార్యను కూడా తొలగిస్తారని అన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణను శీతాకాలపు సెలవుల తర్వాత, జనవరి 6న చేపడతామని తెలిపింది.

పేదల హక్కులు కాలరాయడమే

- 'విబిజి' బిల్లుపై కార్మిక, రైతు సంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంటులో ఆమోదించిన 'విబిజి' బిల్లుపై రాష్ట్రంలోని కార్మిక, రైతు, వ్యకాస, కౌలు రైతు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీని ద్వారా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. అణగారిన తరగతుల ప్రజలకు ఉపాధి హక్కును హరించేలా తీసుకొచ్చిన ఈ బిల్లుకు రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపీలూ అనుకూలంగా ఓటు వేయడం దుర్మార్గమని పేర్కొన్నాయి. ఈ మేరకు ఎపి రైతు, సంఘం, వ్యవసాయ కార్మిక, కౌలు రైతుల సంఘాల ప్రధాన కార్యదర్శులు కె.ప్రభాకర్ రెడ్డి, వి.వెంకటేశ్వర్లు, ఎం.హరిబాబులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2005 గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయడమే కాకుండా దాన్ని బలోపేతం చేయాలని ఈ నెల 20న గ్రామ, మండల కేంద్రాల్లో జరిగే నిరసనలో గ్రామీణ పేదలు, రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. విప్లవాత్మకమైన ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కి పథకంగా మార్చడానికి, రాష్ట్రాలకు, పంచాయతీలకు ఉన్న హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడిచిందన్నారు. రాష్ట్రంలో ఎంపిలు ఎక్కడకు వచ్చినా వ్యవసాయ కార్మికులు, పేదలు నిలదీయాలన్నారు.

విజయవాడలో పిల్లల విక్రేత ముఠా అరెస్టు

- ఐదుగురు పిల్లలను, రూ.3.30 లక్షలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న చిన్నారిని పరిశీలిస్తున్న సిపి రాజశేఖరబాబు తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ

అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న ముఠాను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఏకకాలంలో రెండు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, పది మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి అమ్మకానికి ఉన్న ఐదుగురు పిల్లలను, రూ.3.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. విజయవాడలోని సిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది మార్చి ఒకటిన అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న కేసులో విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బగళం సరోజిని, షేక్ షరీనా అరెస్టయి ఇటీవల బెయిల్‌పై జైలు నుండి విడుదలయ్యారు. ఈ ముఠా కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. వారు ప్రవర్తనలో మార్పులేకుండా మరి కొంతమందితో కలిసి మళ్లీ పిల్లల విక్రయానికి సిద్ధమయ్యారు. వీరిలో భవానీపురం, కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలో ఐదుగురిని, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉడా కాలనీ ప్రాంతంలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ప్రధాన నిందితురాలు బగళం సరోజిని ఇచ్చిన సమాచారంతో గురువారం గొల్లపూడికి చెందిన గరికముక్కు విజయలక్ష్మి, కుమ్మరిపాలెంకు చెందిన వాడపల్లి బ్లెస్సి, తెలంగాణాలోని నాంపల్లి, ఘట్కేసర్‌కు చెందిన ముక్తిపేట నందిని, గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన షేక్ బాబా వలి, విజయవాడ దుర్గాపురానికి చెందిన ఆమదాల మణి, అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన షేక్ ఫరీనా, కబేళా సెంటర్‌కు చెందిన ఐరి వంశి కిరణ్ కుమార్, గుణదలకు చెందిన శంక యోహాన్, అజిత్‌సింగ్ నగర్ వాంబే కాలనీకి చెందిన పతి శ్రీనివాసరావును అరెస్టు చేశారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎసిపి కె.లతాకుమారి, పశ్చిమ ఎసిపి ఎన్.వి.దుర్గారావు, నార్త్ ఎసిపి స్రవంతి రాయ్ ఆధ్వర్యాన టాస్క్‌ఫోర్స్, భవానీపురం, నున్న సిఐ పాల్గొన్నారు.

బచావత్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని తిరగదోడటమంటే సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘించినట్లే

- ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించిన ఎపి
- జనవరి 21 నుండి మరోసారి విచారణ



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బచావత్ ట్రిబ్యునల్ తీర్పును తిరగదోడటం అంటే సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘించడమేనని, చట్టాన్ని ధిక్కరించినట్లేనని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు ఎపి ప్రభుత్వం వాదనలు వినిపించింది. కృష్ణానదీ జలాల పంపిణీకి సంబంధించి ఎపిపై తెలంగాణా ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై గురువారం ఎపి ప్రభుత్వం తరుపున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపించారు. తెలంగాణా ప్రభుత్వం వాదిస్తున్నట్లు నదీజలాలు వేరే బేసిన్‌కు కేటాయించడం అనేది గతంలోనే ఉందని తెలిపారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు గతంలోనే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. విభజన చట్టం ప్రకారం షెడ్యూలు 11లోనూ ఈ విషయాన్ని పొందుపరిచారని, అంటే కృష్ణానదీజలాల వినియోగాన్ని కేంద్రం కూడా అంగీకరించినట్లేనని తెలిపారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కూడా వాస్తవ నికర జలాల ఆధారంగా కేటాయింపులు చేసిందని తెలిపారు. తెలంగాణా ప్రాంతంలో నీటిని మళ్లించాలంటే అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితి రీత్యా లిఫ్టులు అవసరం ఉందని, ఎపి ప్రాంతంలో గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించవచ్చని తెలిపారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకునే నిపుణులు నీటి కేటాయింపులు జరిపారని ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించారు. అయితే తెలంగాణా చెబుతున్నట్లు నదీజలాలు వేరే బేసిన్‌కు కేటాయిం చడం అనేది ఇప్పుడు కొత్తేమీ కాదని అన్నారు. కావేరీ నుండి బెంగుళూరుకు తరలి స్తున్నారని, నర్మదానదీ బేసిన్లో రాజస్థాన్ లేకపోయినా నీటిని తరలిస్తున్నారనే విషయా న్ని ట్రిబ్యునల్ ముందు వినిపించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు నీటి కేటాయింపు అంశాలనూ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో బేసిన్‌కాదనే అంశంపై ప్రత్యేకంగా ట్రిబ్యునల్ తీర్పులను తిరిగి విచారించాల్సిన, లేదా పునర్విభజన చేయాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం విచారణను జనవరి 21, 22, 23 తేదీలకు వాయిదా వేశారు.

మున్సిపల్ కార్మికులపై లాఠీఛార్జి

(మొదటిపేజీ తరువాయి)

కూడా చూడకుండా తాకరాని చోట తాకుతూ మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా వ్యవహరించారు. కార్మికులను, నాయకులను దాదాపు 63 మందిని ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బలవంతంగా పోలీస్ వాహనాల్లో ఎక్కించి ముత్తుకూరు స్టేషన్‌కు తరలించారు. పోలీసుల చర్యలతో మహిళా కార్మికులతోపాటు పలువురికి గాయాలయ్యాయి. దీంతో, తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కె.పెంచల నర్సయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, మనోజ్, సుజాతమ్మ, వజ్రమ్మ, ఎం.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. తమ నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో మిగిలిన కార్మికులు కార్పొరేషన్ కార్యాలయ సమీపంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో అరెస్టు చేసిన వారిని పోలీసులు సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు

నెల్లూరులో మున్సిపల్ కార్మికులపై లాఠీఛార్జిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. లాఠీఛార్జిలో కార్మికులు నాగేశ్వరరావు, ప్రతిమలు తీవ్రంగా గాయపడగా, మరో పది మంది గాయాలపాలయ్యాయని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగభూషణం, కె.ఉమామహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల చర్యను అనాగరిక చర్యగా అభివర్ణించారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మంత్రుల సబ్ కమిటీ పేరుతో కాలయాపన చేయడం కార్మికులను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యుటీ చెల్లింపు, పిల్లలకు ఉద్యోగాలు వంటి అంశాలపై పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. సమ్మె కాలపు జీతం చెల్లింపునకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అణు బిల్లును వ్యతిరేకిస్తూ 23న నిరసన ప్రదర్శనలు

- ఎన్‌సిసిఒఇఇఇ, సిటియు సంయుక్త వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు
- స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఆపాలని డిమాండ్
- రైతులు విద్యుత్ హక్కు కోసం ఆందోళనలు

న్యూఢిల్లీ : ఇప్పటివరకు దేశం అత్యంత జాగ్రత్తగా నిర్మించుకుంటూ వచ్చిన అణు భద్రతను, జవాబుదారీ యంత్రాంగాన్ని ధ్వంసం చేసేలా కొత్త అణు బిల్లును మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిందని, ఈ బిల్లుతో అత్యంత ప్రమాదకరమైన ఇంధన రంగంలోకి పెద్ద ఎత్తున ప్రైవేటు, విదేశీ ప్రాతినిధ్యానికి ద్వారాలు తెరుస్తున్నారని విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల జాతీయ సమన్వయ కమిటీ (ఎన్‌సిసిఒఇఇఇ), కేంద్ర కార్మిక సంఘాల వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)లు విమర్శించాయి. అత్యంత ప్రమాదకరమైన ఈ బిల్లును నిరసిస్తూ అన్ని పని ప్రదేశాల్లో, గ్రామాల్లో ఈ నెల 23న నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని ఈ మూడు సంఘాలు పిలుపిచ్చాయి. విద్యుత్ సవరణ బిల్లును నిరసిస్తూ సంయుక్త ప్రచారాన్ని చేపట్టాలని నిర్ణయించాయి. అలాగే జనవరి, ఫిబ్రవరి మాసాల్లో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు, ప్రజా సదస్సులు నిర్వహిస్తామని తెలిపాయి. సస్టైన్‌బుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (ఎస్‌హెచ్‌ఎఎన్‌టిఐ) బిల్లును, విద్యుత్ సవరణ ముసాయిదా బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యాచరణ చేపడుతున్నట్లు ఈ మూడు సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడాన్ని తక్షణమే ఆపాలని, రైతులు,ఇతర వినియోగదారుల విద్యుత్ హక్కును కాపాడాలని, క్రాస్ సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశాయి. దేశవ్యాప్తంగా విద్యుత్ టారిఫ్‌లను తగ్గించేందుకు తక్షణమే నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కోరాయి.

స్వతంత్ర అణు నియంత్రణా అథారిటీని ఏర్పాటు చేయాలని, పర్యావరణ,కార్మిక రక్షణలు బలోపేతం చేయాలని, విదేశీ జోక్యంపై, అణు కార్యకలాపాల వ్యూహాత్మక అంశాలపై పార్లమెంటరీ నియంత్రణ వుండాలని డిమాండ్ చేశాయి.

కొత్త ఉపాధి బిల్లు ప్రతులను దహనం చేయండి : ఎఐకెఎస్ పిలుపు

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తిలోదకాలిచ్చి ఆ స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబి-జి ఆర్ఎంఎం జి బిల్లును గురువారం లోక్‌సభ మూజువాణీ ఓటుతో ఆమోదించడాన్ని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ బిల్లు ప్రతులను దేశవ్యాప్తంగా శుక్రవారం దగ్ధం చేయాల్సిందిగా పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ ధావలె, విజూ కృష్ణన్‌లు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా నిరసన కార్యాచరణకు దిగాలంటూ వ్యవసాయ కార్మిక సంఘాల వేదిక అయిన ఎన్ఆర్ఇజిఎ సంఘర్ష్ మోర్చా (ఎన్ఎస్ఎం) పిలుపునివ్వగా సంయుక్త కిసాన్ మోర్చా మద్దతు తెలిపింది. ఆ పిలుపునకు సంఘీభావంగా 19వ తేదీ (శుక్రవారం) దేశవ్యాప్తంగా బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని ఎఐకెఎస్ కోరింది. డిసెంబరు 22న దేశవ్యాప్తంగా నిరసన దినం పాటించాల్సిందిగా ఐదు వామపక్షాలు ఇచ్చిన పిలుపునకు మద్దతు తెలిపారు. ఈ నిరసనల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిందిగా రైతులను కోరింది. ప్రతిపక్షాలు తీవ్రంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోకుండా, బిల్లుపై ఎలాంటి చర్చ, ఓటింగ్ లేకుండానే మూజువాణీ ఓటుతో ఆమోదించటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఎఐకెఎస్ నేతలు విమర్శించారు. ఇంత దారుణంగా, అప్రజాస్వామికంగా వ్యవహరించదన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం తీవ్రంగా దాడికి గురవుతోందని మరోసారి స్పష్టమైందన్నారు. సమైక్యంగా ఈ చర్యలను ప్రతిఘటించేందుకు కలిసి రావాల్సిందిగా అన్ని ప్రజాస్వామ్య శక్తులకు, కార్మిక సంఘాలకు, రైతులు, వ్యసాయ కార్మికులు, మహిళలు, యువతకు వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే విబి-జి ఆర్ఎంఎం జి బిల్లును ఉపసంహరించాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



తుపాకులతో బ్యాంకులోకి చొరబడిన దుండగులు

కెనరా బ్యాంకులో దోపిడీకి యత్నం

- అనకాపల్లిలో తుపాకులతో దుండగులు హల్‌చల్
- అలారం మోగగానే పరార్

ప్రజాశక్తి - అనకాపల్లి రూరల్ (విశాఖ జిల్లా)

పట్టపగలే తుపాకులతో హల్‌చల్ చేస్తూ కొందరు దుండగులు బ్యాకులో దోపిడీకి యత్నించిన ఘటన గురువారం విశాఖ జిల్లాలో చోటుచేసుకుంది. అనకాపల్లి పట్టణం రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న కెనరా బ్యాంకులో మూడు నిమిషాల పాటు దుండగులు హల్‌చల్ చేశారు. సినిమాటిక్ సన్నివేశాలను తలపించేలా గురువారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటన సంచలనంగా మారింది. రెండు బైకులపై వచ్చిన మొత్తం ఏడుగురు దుండగుల్లో ఐదుగురు బ్యాంకులోకి చొరబడి బెదిరించడంతో ఒక్కసారిగా భయపడ్డ ఖాతాదారులు హ్యాండ్స్ అప్ చేసి కూర్చుండిపోయారు. తర్వాత బ్యాంకు మేనేజర్ సౌజన్యను దుండగులు బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. ఆమె పరిస్థితిని వేగంగా అర్థం చేసుకొని, చాకచక్యంగా వ్యవహరించి అలారం మోగించారు. పోలీస్ సైరన్ అనుకొని దుండగులు పరారయ్యారు. దుండగులు ఎలాంటి మాస్కులూ లేకుండానే బ్యాంక్‌లోకి వచ్చినట్లు సిసి కెమెరా ఫుటేజీల్లో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో వారి గుర్తింపు కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అదనపు ఎస్‌పి మోహన్‌రావు బ్యాంక్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు. వివరాలు సేకరించిన తరువాత బ్యాంకులో ఉన్న ఖాతాదారులను బయటకు పంపించారు. ఈ ఘటనతో స్థానికుల్లో భద్రతపై భయాందోళన నెలకొంది.

ఇక స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ : సిఎం

- ముగిసిన కలెక్టర్ల సదస్సు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలనలో వేగంతో పాటు ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సు గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌గా పాలన ఉండాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో కేవలం గణాంకాలనే ప్రామాణికం తీసుకోనని, క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకునేందుకు జిల్లాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తానని చెప్పారు. ఏప్రిల్ నుంచి సంక్షేమ క్యాలెండర్‌ను అమలు చేయాలని అన్నారు. జనవరి 15 నుంచి అన్ని శాఖల ఫైల్స్, ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశించారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులన్నింటినీ పూర్తిగా వినియోగించాలని చెప్పారు. ఉగాది నుంచి కుటుంబ కార్డుల పంపిణీ ప్రారంభించాలని ఆదేశించారు. 22ఎ భూముల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్దేశించుకొని పనిచేయాలని చెప్పారు. ఎపిఐఐసికి చెందిన 82 వేల ఎకరాల భూములకు 22ఎ నుంచి విముక్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లను ఇకపై కొరియర్ ద్వారానే యాజమానులకు చేర్చాలని ఆదేశించారు. విద్యార్థులు, రైతులు, ఒత్తిడిలో ఉన్న కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడకుండా వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు.

కార్మికోద్యమంలో కమ్యూనిస్టులు

1926-29 సంవత్సరాల మధ్య కాలంలో దేశంలోని వివిధ పారిశ్రామిక కేంద్రాల్లో ఉధృతంగా సాగిన కార్మికవర్గ ఉద్యమాలు కమ్యూనిస్టులు, వామపక్ష దృక్పథం కలిగిన నాయకత్వం అభివృద్ధికి దోహదం చేశాయి. బొంబాయిలో ట్రేడ్ యూనియన్లలో సభ్యత్వం 1926లో 59,544 ఉండగా, 1929 నాటికి రెండు లక్షల 335కు పెరగడం కార్మికవర్గ చైతన్యానికి మచ్చుతునక. 7, 8, 9 మహాసభల్లో నూతనంగా ముందుకొస్తున్న మిలిటెంట్ నాయకత్వపు వాణి పెరగ్గా, పూర్వపు సంస్కరణవాద నాయకులు తమ ఆధిపత్యాన్ని కోల్పోయి, బలహీన స్థితిలో పడ్డారు. మొదటి సహాయ నిరాకరణోద్యమం సందర్భంలో జాతీయ పోరాటంలోకి కార్మికులను సమీకరించేందుకు ప్రయత్నించిన జాతీయ కాంగ్రెస్... రాజకీయ పోరాటంలో కార్మికవర్గం స్వతంత్ర పాత్రను నిర్వహించడాన్ని ఆమోదించలేకపోయింది. కార్మికవర్గ పోరాటాల పట్ల, వారి ఆర్థికపరమైన కోర్కెల పట్ల ఉదాశీనంగా వ్యవహరించింది.

ఏఐటియుసి నాయకత్వ స్థానాల్లో ఉన్న దివాన్ చమన్‌లాల్, లాలాలజపతిరాయ్ వంటి నాయకులు బ్రిటీష్ లేబర్ పార్టీ వలే ఇండియాలోనూ ఒక లేబర్ పార్టీ స్థాపించాలని భావించినా, సైమన్ కమిషన్‌లో బ్రిటీష్ లేబర్ పార్టీ ప్రతినిధుల్ని నియమించి, భారత ప్రతినిధుల్ని నియమించకపోవడంతో ద్రోహాన్ని అర్థం చేసుకుని, ఆ ప్రయత్నాలను విరమించారు.

అందుకు భిన్నంగా కమ్యూనిస్టులు, వామపక్ష భావాలు కలిగిన వారు వర్కర్స్ అండ్ పీజెంట్స్ పార్టీ ద్వారా సంఘటితమయ్యారు. రాజ్యాంగ పరిధిలో పరిష్కారాలను అన్వేషించే పంథాతోనూ రాజకీయ పోరాటంలో కార్మికవర్గం నాయకత్వం వహించే స్వతంత్ర విప్లవ వర్గ పోరాట పంథాగానూ దేశ కార్మికోద్యమం రూపు సంతరించుకుంది. మొదటి పంథాలోని సంస్కరణవాద నాయకులు అమెస్టర్‌డ్యామ్‌లోని అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్-ఐఎఫ్‌టియు)కు ఎఐటియుసిని అనుబంధం చేసేందుకు ప్రయత్నించగా, వీరితో విభేదించేవారు మాస్కోలోని రెడ్ ఇంటర్నేషనల్ లేబర్ యూనియన్‌కు అనుబంధంగా చేసేందుకు కృషి చేశారు.

యజమానుల, కార్మికులకు మధ్య సత్సంబంధాలను నెలకొల్పుతామనే పేరుతో కార్మికులను కొందరు నాయకులు మోసగిస్తున్నారని, కార్మికుల జీవన పరిస్థితుల మెరుగుదలకు యజమానులతో పోరాడడమే ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రధాన లక్ష్యమని కమ్యూనిస్టులు తదితర వామపక్ష భావాలు కలిగిన వారు తేల్చిచెప్పారు.

సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరుతూ తీర్మానం

1928 డిసెంబర్‌లో కలకత్తాలో జాతీయ కాంగ్రెస్ సమావేశం జరుగుతుండగా, కమ్యూనిస్టులు, వామపక్షాల నాయకత్వంలో 30 వేల మంది కార్మికులు కాంగ్రెస్ వలంటీర్ల ప్రతిఘటనను లెక్కచేయకుండా భారీ ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ సభకు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షత వహించారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఈ సభలో ఆమోదించారు. పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దోపిడీ అంతం చేసేవరకూ విశ్రమించబోమని, సంపూర్ణ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశంలో వివిధ శక్తులను సమీకరించాలని కాంగ్రెస్‌ను ఆ తీర్మానం కోరింది. జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వాతంత్ర్యమే తన లక్ష్యమని ప్రకటించడానికి మరో ఏడాది పట్టింది. మరోవైపు 1928 డిసెంబర్ 18 నుంచి 20 వరకూ ఝరియాలో జరిగిన ఎఐటియుసి 9వ మహాసభలో భారతదేశాన్ని కార్మికవర్గం నాయకత్వంలో సోషలిస్టు రిపబ్లిక్‌గా మార్చడమే ధ్యేయంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలోనే కమ్యూనిస్టులు ఒక సంఘటితమైన చిన్న గ్రూపుగా ఏర్పడ్డారు.


అణచివేత కోసం పారిశ్రామిక వివాదాల చట్టం

కార్మికవర్గ పోరాటాలను అణచివేసేందుకు సామ్రాజ్యవాదులు రూపొందించిన పారిశ్రామిక వివాదాల చట్టం 1929 నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టంలో ట్రేడ్ యూనియన్, రాజకీయ పోరాటాల్లో కార్మికవర్గం సమ్మె చేయడాన్ని నిషేధించడం సహా అనేక కార్మికవర్గ వ్యతిరేక నిబంధనలు న్నాయి. పారిశ్రామిక వివాదాల బిల్లును ఖండిస్తూ ఒకరోజు సార్వత్రిక సమ్మె చేయాలని ఎఐటియుసి 9వ మహాసభ తీర్మానం ఆమోదించింది.

మేడే సభలు

1927 నుంచి మేడే దేశంలో ఒక పద్ధతి ప్రకారం జరుపుకోవడం ప్రారంభమైంది. 1926లోనే బొంబాయిలో మేడే పాటించగా, 1923లోనే మద్రాసులో సింగారవేలు చెట్టియార్, ఎస్ కృష్ణస్వామి శర్మ ఆధ్వర్యాన రెండు మేడే సభలు, ప్రదర్శనలు నిర్వహించారు.

\- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్



మీరట్ కుట్ర కేసులో అరెస్టు అయిన నేతలు

మీరట్ కమ్యూనిస్టు కుట్ర కేసు (1929)

1929 మార్చిలో 32 మంది కమ్యూనిస్టు ఉద్యమ, కార్మిక నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది. మీరట్ అనే చిన్న పట్టణంలో సుమారు నాలుగున్నర సంవత్సరాలు ఈ కేసు విచారణ జరిగింది. శిక్ష నుంచి తప్పించుకునే ఉద్దేశంతో కాకుండా మార్క్సిస్టు సిద్ధాంత ప్రచార వేదికగా ఈ కేసును కమ్యూనిస్టులు ఉపయోగించుకున్నారు. ఇది బ్రిటీష్ ప్రభుత్వానికి రాజకీయంగా చావుదెబ్బ కొట్టింది. బ్రిటీష్ రాజుకు వ్యతిరేకంగా పోరాడారంటూ 30 మందిలో 27 మందికి కఠిన శిక్షలు విధించారు.

లేబర్‌కోడ్‌లు

అసత్య ప్రచారాలు ...వాస్తవాలు

ప్రచారం

లేబర్‌కోడ్‌లతో అందరికీ కనీసవేతనాలు

వాస్తవం

- అనేక రాష్ట్రాలు ప్రస్తుత కనీస వేతనాన్ని తగ్గించాల్సివస్తుంది.
- స్కీమ్ వర్కర్లతో సహా కోట్లాది మంది కార్మికులు కనీస వేతనానికి దూరంగా ఉండాల్సి వస్తుంది.
- పెరుగుతున్న ధరలకు , జీవన ప్రమాణాలకు అనుగుణంగా వేతనాలు (లివింగ్ వేజెస్) ఉండవు.

కార్మికోద్యమ యోధులు



జిఎస్ బాలాజీ దాస్ (1920-2003)

బాలాజీ దాస్ విద్యార్థి దశలోనే కార్మికోద్యమం పట్ల ఆకర్షితులైనారు. పీఠాపురం, కాకినాడల్లో ఆయన విద్యాభ్యాసం చేశారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో ఎన్నో సార్లు నిర్బంధాలకు గురయ్యారు.1948లో అరెస్టయ్యి, జైలు జీవితం గడిపారు. అదే సంవత్సరం డిసెంబర్లో మరోసారి అరెస్ట్ అయ్యి, మరో 8మందితో కలిసి జైలు గోడలు దూకి పారిపోయారు. పీఠాపురం, కొత్తపల్లి, మల్లాంలలో రహస్యంగా ఉంటూ ఉద్యమాన్ని నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, స్పిన్నింగ్ మిల్లు, మున్సిపల్ వర్కర్స్ రిక్షా వర్కర్స్,అల్యూమినియం వర్కర్స్ యూనియన్, ఆంధ్రా పేపర్ మిల్లు యూనియన్, మోటారు కార్మికుల యూనియన్లకు నాయకత్వ వహించారు. అనేక కార్మిక సంఘాలకు గౌరవాధ్యక్షులుగా బాధ్యతుల నిర్వహించారు.

చరిత్ర సృష్టించిన చిట్టివలస జూట్ కార్మికుల సమ్మె

తొలినాళ్లలో రాష్ట్రంలో కార్మికోద్యమం (1936-42)

ఆంధ్రప్రదేశ్‌లో చిట్టివలస, నెల్లిమర జూట్ మిల్లులు ముఖ్యమైనవి. చిట్టివలస జూట్ మిల్లు 'మిలియాడ్ అండ్ కో' అనే బ్రిటిషు వారి యాజమాన్యం కింద వుండేది. చిట్టివలస జూట్ కార్మిక సంఘంలో చేరి, కార్మిక హక్కుల గురించి శ్రద్ధ వహిస్తున్నారనే కోపంతో 260 మంది కార్మికులను యాజమాన్యం తొలగించింది. దీంతో 1938 ఏప్రిల్ 28న జూట్ మిల్లులో సమ్మె ప్రారంభమైంది. సమ్మెలో 3200 మంది పాల్గొన్నారు. యూనియన్ నాయకులు కరుణాకరం సుబ్బారావు, కార్యదర్శి డి. గణపతిరావు మంత్రివర్గం దగ్గరకు రాయబారం వెళ్ళారు. అప్పటికే చాలా కాలంగా సమ్మె సాగుతున్నందున కొన్ని రాజీ ప్రతిపాదనలు చేసినా యాజమాన్యం ఏమాత్రం తగ్గలేదు. కార్మికులు పట్టు వదలక ప్రచారం సాగించారు.

సమ్మె ఆపితే విచారణ కమిటీ వేస్తామని ప్రభుత్వం 1938 ఆగస్టు 8న ప్రకటించింది. 1938 అక్టోబరులో కార్మికులు సమ్మె విరమించి పనిలోకి వెళ్లడంతో...సమ్మె పరిస్థితులను విచారించడానికి ప్రభుత్వం మద్రాసు కలెక్టర్‌ను నియమించింది. ఆయన చేసిన చిన్న చిన్న సూచనలు సంతృప్తికరంగా లేకపోయినా కార్మికులు అంగీకరించారు. యజమాన్యం వాటిని సైతం ఆచరణలో పెట్టలేదు.

పైగా సమ్మె చేసిన కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు దిగింది. పని తక్కువగా చేస్తున్నారనే సాకుతో 1939 ఫిబ్రవరి 5న వంద మంది కార్మికులకు హెచ్చరికలు జారీచేసింది. అంతేగాక ఒక పర్మినెంట్ కార్మికుడి స్థాయి సైతం తగ్గించివేసి...'ట్రైనీ'గా చేయటానికి సిద్ధమైతేనే పనిలోకి తీసుకుంటామని యాజమాన్యం చెప్పింది. యాజమాన్యం అనుసరిస్తున్న ఈ చర్యలకు నిరసనగా ఫిబ్రవరి 14వ తేదీన కార్మికులు సమ్మె ప్రారంభించారు. తొలగించిన కార్మికుణ్ణి తిరిగి పనిలోకి తీసుకునేవరకు కదిలేది లేదని మిల్లులో బైఠాయించారు. ఇది మొదలైన రెండు గంటల్లోనే రిజర్వు పోలీసులు, తహశీల్దారు, ఆర్.డి.ఓ.లు హుటాహుటిన వచ్చారు. ఏ కారణం లేకుండానే, ఎటువంటి హెచ్చరిక చేయకుండానే రాత్రి 12.30 గంటలకు లైట్లు తీసేసి మరీ మిల్లులో వున్న కార్మికులపై లాఠీచార్జీ ప్రారంభించారు. కార్మికులు తప్పించుకోవటానికి వీలు లేకుండా ఒక్క గేటును మాత్రమే తెరిచి మిగిలిన గేట్లను మూసివేశారు. ఇదీ చాలదన్నట్లు చీకట్లో ఆ గేటులోంచి పారిపోతున్న కూలీలపై 10 రౌండ్లు కాల్పులు జరిపారు. కాల్పులలో వంద మందికి పైగా గాయాలు తగిలాయి. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఒకరు బుల్లెట్ గాయాలతో చనిపోయారు. చిట్టివలస కార్మికులపై జరిగిన కాల్పులు అమానుషమని, అన్యాయమైనవని రంగసాయి నివేదిక స్పష్టంగా తేల్చి చెప్పింది. వివిధ కార్మిక ప్రజాసంఘాలు కాల్పులను ఖండించాయి. వంద రోజుల తర్వాత ఈ సమ్మె ముగిసింది.


కార్మిక సంఘానికి, మిల్లు యజమాన్యానికి కుదిరిన ఒప్పందంలో ఈ షరతులున్నాయి. 1. ఫిబ్రవరి 14 నాటికి మిల్లులో పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని పనిలో చేర్చుకోవడం. 2. కార్మికునికి 10 రోజుల సెలవుతో జీతం ఇవ్వడం. 3. ఉద్యోగం నుండి విరమించటం గాని, తీసివేయటం గాని చేయాల్సివస్తే 15 రోజులు ముందుగా నోటీసివ్వాలి. 4. మిల్లులో ఉద్యోగాలకు ఖాళీ ఏర్పడినప్పుడు ఇదివరకు పనిచేసిన కార్మికులకే ఇవ్వాలి. ముఖ్యంగా 1938 మే లో తీసివేసిన కార్మికులకే ప్రాధాన్యం ఇవ్వాలి. 5. కొద్ది షరతులతో కార్మిక సంఘం గుర్తింపబడుతుంది. మే 23న జరిగిన కార్మిక సమావేశంలో ఈ షరతులు అంగీకరింపబడ్డాయి.

1938 ఏప్రిల్‌లో ప్రారంభమై, 1939 ఫిబ్రవరిలో కాల్పులకు దారితీసిన ఈ సమ్మె ఆ విధంగా సుదీర్ఘ కాలం సాగి, చరిత్ర సృష్టించింది.

\- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

రెక్కల కష్టం...!

నేలకు నిధులకు
గనులకు పనులకు
నేతలందరిని చూడండి
వారి యోగమూ వారల దర్పం
వారి భోగమూ వారల దర్జా
రెక్కల కష్టంబే కదా?
మన రెక్కల కష్టంబే కాదా?



కార్మిక ధీరులు

గనిలో పనిలో
ఖార్ఖానాలో
పరిశ్రమిస్తూ, పరిక్రమిస్తూ
ధనిక స్వామికి దాస్యం చేసే
యంత్ర భూతముల కోరలు తోమే
కార్మిక ధీరుల కాయం నిండా
కాలువ గట్టే చెమట చుక్కలకు
ఖరీదు కట్టే షరాబు లేడోయ్

నేడు 'అవతార్ 3: ఫైర్ అండ్ యాష్' విడుదల





హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన 'అవతార్'కు సీక్వెల్ 'అవతార్ 3: ఫైర్ అండ్ యాష్' శుక్రవారంనాడు థియేటర్లలో విడుదల కానుంది. నిడివి 3.15 గంటలు. అవతార్ తొలి రెండు భాగాలు రికార్డు స్థాయి వసూళు సాధించగా మూడో భాగంపై ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. 2009లో విడుదలైన 'అవతార్' ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయాన్ని నమోదు చేసింది. 2022లో వచ్చిన రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడోపార్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జేమ్స్ కామెరూన్ థియేటర్ టెక్నీషియన్లకు ప్రత్యేక లేఖ రాయటంతో మరింత ఆసక్తి పెరిగింది. 'లైట్ లెవెల్స్, ఆడియో కాసాగరేషన్, సరైన ఫ్రేమింగ్ తప్పనిసరిగా పాటించాలి. ఈ సినిమాను నేనే వ్యక్తిగతంగా మిక్స్ చేశా. పూర్తి అనుభూతి కోసం 7.0 రిఫరెన్స్ సౌండ్ లెవల్‌ను తగ్గించొద్దు. థియేటర్ల నిర్వహణ ప్రేక్షకుల అనుభూతిలో కీలకం. 'అవతార్: ఫైర్ అండ్ యాష్'ను ప్రేక్షకులకు అందించేందుకు నాతోపాటుగా మా బృందం కూడా ఎంతో ఉత్సాహంగా ఉంది.' అని థియేటర్ల యజమానులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

సందేశాత్మక చిత్రాలకు ఆదరణ : సుమన్




'ప్రజల జీవన సమస్యలపై వచ్చే సినిమాలకు ప్రేక్షకాదరణ ఎప్పుడూ ఉంటుంది. నేటి యువతరం గందరగోళ జీవనాన్ని గడుపుతోంది. పాశ్చాత్య విస్తృత పోకడను అవలంబిస్తోంది. మద్యం, మత్తు, విశృంఖలత, మానవీయ విలువలకు తిలోదకాలు ఇవ్వటమే జీవిత ధ్యేయంగా కొంతశాతం యువత ఉంటోంది. ఈ నేపథ్యంలో 'వెస్ట్రన్ లవ్' సినిమా ఇచ్చిన సందేశం ఖచ్చితంగా నిలుస్తుంది. ఈ సినిమా ప్రివ్యూ షోను వీక్షించా. కథ తీరు, కళాకారుల ప్రతిభ, నిర్మాణ విలువలు చాలా నాణ్యతగా ఉన్నాయి. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా నడిస్తే వచ్చే మంచితనం, చక్కటి భవిష్యత్తు, వ్యతిరేకిస్తే వచ్చే అనర్థాలు, అనారోగ్య జీవనంపై చక్కటి కథాశంతో తెరకెక్కించారు. ఈ సినిమా కోసం దర్శక, నిర్మాతలు ఎంఆర్ కాకర్ల, రావి సౌజన్య ఎంతో కష్టపడి పనిచేశారు. ఈ సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నా' అని సీనియర్ నటుడు సుమన్ అన్నారు. వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ బ్యానర్‌పై 'కాకర్ల ఎంఆర్' కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'వెస్ట్రన్ లవ్'. హైదరాబాద్‌లో వెస్ట్రన్‌లవ్ చిత్ర యూనిట్ బృందం, సుమన్‌ను కలువగా పై విధంగా స్పందించారు. సమర్పకులు వెంకట్ బొబ్బా, కథానాయకుడు రావి రామ్‌చరణ్, కథానాయికగా మాహి ఉన్నారు. వీరితోపాటుగా విష్ణుశ్రీ, సత్యఈషా, పవన్, సుమన్, అశోక్‌కుమార్, రవిప్రకాష్, పిఎల్‌కె రెడ్డి, కార్తీక్ కోరగండ్ల, ప్రమోద్ పులిగిల్ల, నందమూరి హరి పాల్గొన్నారు.

'డెకాయిట్' టీజర్ విడుదల



అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' చిత్రం నుండి తాజాగా టీజర్ విడుదలైంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షానీల్ డియో, ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చి 19న తెలుగు, హిందీలో రిలీజ్ చేయబోతున్నారు.



సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో ...

ప్రదీప్ రంగనాథన్‌తో అగ్ర నిర్మాణ సంస్థ ఏజీఎస్ సంస్థ మరో సినిమా చేస్తుందని, నిర్మాతల్లో ఒకరైన అర్చన కల్పాతి తాజాగా వెల్లడించారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, 'ప్రదీప్ రంగనాథన్ మా బ్యానర్‌లో మరో చిత్రంతో అలరించనున్నారు. ఈసారి ఆయన హీరోగా, దర్శకుడిగా చేస్తున్నారు. ఈ సినిమా 2026లో చిత్రీకరణ ప్రారంభించి, అదే యేడాది రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నాం' అని వెల్లడించారు. ఈ మూవీ సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో రూపొందించాలని ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

'సఃకుటుంబానాం' వాయిదా

ఉదయ్ శర్మ రచన, దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'సఃకుటుంబానాం'. డిసెంబర్ 19వ తేదీన విడుదల కావాల్సిన ఈ సినిమాను కొన్ని అనివార్య కారణాల వల్ల విడుదల చేయలేకపోతున్నామని, త్వరలో కొత్త విడుదల తేదీని తెలియచేస్తామని తాజాగా నిర్మాణ సంస్థ వెల్లడించింది. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, 'శుభలేఖ' సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు.



ఇషాన్ మెరుపు సెంచరీ

సయ్యద్ ముస్తాక్ అలీ టైటిల్ విజేత జార్ఖండ్

ఫైనల్లో హర్యానాపై 69 పరుగుల తేడాతో గెలుపు



తొలిసారి సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టైటిల్‌ను సాధించిన జార్ఖండ్ జట్టు

పూణే: సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టైటిల్‌ను జార్ఖండ్ జట్టు చేజిక్కించుకుంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో గురువార జరిగిన ఫైనల్లో జార్ఖండ్ జట్టు 69 పరుగుల తేడాతో హర్యానాపై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన జార్ఖండ్ నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 262పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. భారీ ఛేదనలో భాగంగా హర్యానా జట్టు 18.3ఓవర్లలో 193పరుగులకే ఆలౌటైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జార్ఖండ్‌ను కెప్టెన్ ఇషాన్ కిషన్(101; 49బంతుల్లో 6ఫోర్లు, 10సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు కుషగ్ర(81; 38బంతుల్లో 8ఫోర్లు, 5సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు.

మరో ఓపెనర్ విరాట్ సింగ్(2) నిరాశపరిచినా.. 2వ వికెట్‌కు వీరిద్దరూ 177పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత వీరిద్దరూ ఔటైనా.. చివర్లో అనుకుల్ రాయ్(40), రాబిన్(31) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 262పరుగులు చేసింది. హర్యానా బౌలర్లు కంబోజ్, సుమిత్ కుమార్, సమంత్ జఖర్ ఒక్కో వికెట్‌తో మెరిసారు. ఛేదనలో ఒక్క పరుగుకే రెండు వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ అంకిత్(0), ఆశీశ్(0) డకౌట్లయ్యారు. ఆ తర్వాత వికెట్ కీపర్ యశ్‌వర్ధన్(53; 22బంతుల్లో 2ఫోర్లు, 5సిక్సర్లు)కి తోడు నిషాంత్ సిద్ధు(31), సమంత్(38) బ్యాటింగ్ లో రాణించినా ప్రయోజనం లేకపోయింది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు పార్థ్(4), సుమిత్ కుమార్(5), కంబోజ్(11) నిరాశపరిచారు. దీంతో హర్యానా జట్టు 18.3 ఓవర్లలో 193 పరుగులకే కుప్పకూలింది. జార్ఖండ్ బౌలర్లు సుశాంత్ మిశ్రా, బాల్‌కృష్ణకు మూడేసి, వికాశ్ సింగ్, అనుకుల్ రాయ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇషాన్ కిషన్, సిరీస్ అనుకుల్ రాయ్‌కు లభించాయి . దీంతో జార్ఖండ్ జట్టు ఇషాన్ కిషన్ సారథ్యంలో తొలిసారి సయ్యద్ ముస్తాక్ అలీ టైటిల్‌ను ముద్దాడింది.

స్కోర్లు(సంక్షిప్తంగా)...

జార్ఖండ్ : 262/3 (20 ఓవర్లలో)
ఇషాన్ కిషన్(101) కుషగ్ర(81);
సుమిత్ కుమార్ (1/41)
హర్యానా : 193/10 (18.3ఓవర్లలో)
యశ్‌వర్ధన్ దలాల్ (54), సుమంత్ (38);
సుశాంత్ మిశ్రా(3/27), బాల్ కృష్ణ(3/38)

టి20 సిరీస్‌పై టీమిండియా గురి

- నేడు దక్షిణాఫ్రికాతో ఐదో, చివరి మ్యాచ్
- రాత్రి 7.00గం॥లకు



అహ్మదాబాద్: వన్డే సిరీస్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. టి20 సిరీస్‌ను కైవసం చేసుకోవాలంటే ఐదో టి20లో గెలుపు తప్పనిసరి. లక్నో టి20 పొగమంచుతో రద్దు కావడంతో ఈ మ్యాచ్ అయినా సజావుగా సాగుతుందా అనే అనుమానం అభిమానుల్లో నెలకొంది. దీనికి ప్రధాన కారణంగా నవంబర్ నెలలో ఉత్తర భారతంలో దట్టంగా పొగ మంచు ఉండడమే. సఫారీలతో నాలుగో టి20 రద్దయిన నేపథ్యంలో బిసిసిఐ శీతాకాలంలో ఉత్తర భారతంలో మ్యాచ్‌ను షెడ్యూలింగ్ చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వేదికల ఎంపిక విషయంలో వాతావరణ పరిస్థితు లను బిసిసిఐ పరిగణనలోకి తీసుకోలేదని అభిమా నులు ప్రశిస్తున్నారు. గాలి నాణ్యత సరిగా లేనప్పుడు ఉత్తర భారతంలోని నగరాల్లో మ్యాచ్‌లు నిర్వహించడానికి బదులు దక్షిణ భారత దేశంలోని తిరువనంతపురం, చెన్నై, ఆంధ్ర, హైదరాబాద్ వంటి వేదికల్లో మ్యాచ్‌లు షెడ్యూల్ చేస్తే బాగుండేదని అభిప్రాయ పడుతున్నారు. రాబోయే రోజుల్లో వేదికల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని బిసిసిఐ ఉపాధ్యక్షులు రాజీవ్ శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ఐదు టి20ల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యతలో ఉంది. దీంతో శుక్రవారం జరిగిన ఐదో, చివరి టి20లో భారత్ గెలిస్తే 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకోనుంది. మరోవైపు దక్షిణాఫ్రికా ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2-2తో సిరీస్ సమం కానుంది. టీమిం డియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కాలి వేలికి గాయమైనా.. అహ్మదాబాద్‌లో ఆటగాళ్లతోనే ఉన్నాడు. గిల్ స్థానంలో సంజు శాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఈ మ్యాచ్ సజావుగా సాగడం ఖాయమని ఇక్కడి వాతావరణ శాఖ తాజా ప్రకటనలో పేర్కొంది.



సాత్విక్-చిరాగ్ ఖాతాలో మరో గెలుపు

బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్

బీజింగ్: బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత డబుల్స్ జంట సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జంట మరో విజయాన్ని నమోదు చేసుకుంది. గ్రూప్-బి తొలిరౌండ్ లో ఆతిథ్య చైనా షట్లర్లకు ఝలక్ ఇచ్చిన భారత జంట గురువారం జరిగిన రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో ఇండోనేషియా జంటను చిత్తు చేసారు. మూడు సెట్ల హోరాహోరీ పోరులో భారత జంట 21-11 16-21, 21-11తో అల్ఫియన్-ముహమ్మద్‌లను ఓడించారు. శుక్రవారం జరిగే చివరి గ్రూప్ మ్యాచ్‌లో 2వ సీడ్, మలేషియాకు చెందిన ఆరోన్ చియ్-సో వుయ్‌లతో తలపడనున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68